జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | మంగళవారం 21 ఏప్రిల్ 2026 | సంపుటి: 19 | సంచిక: 44 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , వైశాఖ మాసము , తిథి: షష్టి - 19:05:09 వరకు నక్షత్రంమూల - నిండా రాత్రి వరకు కరణంవణిజ - 19:05:09 వరకు పక్షంకృష్ణ యోగంవారీయన - 17:09:13 వరకు వారం

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL   http://www.prajajyothinews.com   Mail: prajajyothidaily@gmail.com

## చమురు ధరలు దిగిరావచ్చు

**యూఎస్ ఇంధన శాఖ మంత్రి క్రిస్‌రైట్**

వాషింగ్టన్,ఏప్రిల్20(ప్రజాజ్యోతి): యూఎస్, ఇరాన్ మధ్య రాజీ కుదరకపోవచ్చన్న భయాలతో చమురు ధరల మళ్లీ పెరగడం మొదలెట్టాయి. ఈ నేపథ్యంలో అమెరికా ఇంధన శాఖ మంత్రి క్రిస్‌రైట్ కీలక వ్యాఖ్యలు చేశారు. యూఎస్‌లో ఇంధన ధరలు ఇప్పటికే గరిష్ఠ స్థాయికి చేరుకున్నాయని అన్నారు. అయితే, వచ్చే మిగతా1 2లో..

## ఇరాన్- అమెరికా శాంతి చర్చల్లో ప్రతిష్టంభన

**చర్చలకు రావడం లేదని తేల్చిన ఇరాన్**

టెహ్రాన్,ఏప్రిల్20(ప్రజాజ్యోతి): పాకిస్థాన్ వేదికగా అమెరికా-ఇరాన్ మధ్య సోమవారం జరగాల్సిన రెండో దఫా శాంతి చర్చలు ఆగిపోయాయి. చర్చలకు రావడం లేదని ఇరాన్ స్పష్టం చేసింది. యూఎస్ నౌకాదళం తమ కార్గో షిప్‌ను మిగతా 2లో..



"కేసీఆర్ నీ ప్రతిపక్ష హోదా ఊడగొట్టకపోతే నా పేరు మార్చుకుంటా. కార్యకర్తల సాక్షిగా ఇదే నా సవాల్. 2029లో నువ్వో నేనో తేల్చుకుందాం. కాళేశ్వరం పేరిట రూ.లక్ష కోట్లను గోదావరిలో పోసి వృథా చేశారు. కాళేశ్వరం పేరిట చేసిన దోపిడీకి కేసీఆర్‌కు ఉరి వేసినా తప్పులేదు. రూ.లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరం మూడేళ్లకే కూలేశ్వరం అయ్యింది" - రేవంత్ రెడ్డి, సీఎం

# వచ్చే ఎన్నికల్లో రా.. తేల్చుకుందాం

## కాళేశ్వరంలో లక్షకోట్లు మింగారు

- రైతు సంక్షేమం కాంగ్రెస్ విధానం
- 2034 వరకు మళ్లీ కాంగ్రెస్‌దే అధికారం
- 2029లో నువ్వో.. నేనో తేల్చుకుందాం
- కల్వకుంట్ల కుటుంబానికి కాలం చెల్లింది
- వచ్చే ఎన్నికల్లో ప్రతిపక్ష హోదా కూడా దక్కదు
- మహేశ్ గౌడ్, నా జోడీతో మళ్లీ అధికారం దక్కించుకుంటాం
- నస్తూర్‌పల్లిలో బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి
- రెండోవిడత రైతు భరోసా నిధులను విడుదల



జయశంకర్ భూపాలపల్లి, ఏప్రిల్20(ప్రజాజ్యోతి): తెలంగాణ రాజకీయాల్లో మాటల యుద్ధం ముదిరి పాకాన పడింది. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేసిన విమర్శలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యంత తీవ్రంగా స్పందించారు. కేసీఆర్ మళ్ళీ అధికారంలోకి వస్తానని భ్రమపడుతున్నారని, కానీ తెలంగాణలో ఆ కుటుంబం శకం శాశ్వతంగా ముగిసిపోయిందని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ చేసిన అవినీతి, అరాచక పాలనను ప్రజలు మర్చిపోలేదని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు ఆ పార్టీని ఎలాగైతే తిరస్కరించారో, 2029 ఎన్నికల్లోనూ అదే ఫలితం పునరావృతం అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. పెద్ద పెద్ద ప్రాజెక్టులు కట్టి రైతులకు నీరిచ్చింది కాంగ్రెస్ పార్టీ అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. పంటలకు గిట్టుబాటు ధర ఇచ్చే చట్టాన్ని తీసుకొచ్చిందని గుర్తు చేశారు. ప్రజాపాలనలో రైతు ఉత్సవాల పేరుతో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం నస్తూర్‌పల్లిలో ఏర్పాటు చేసిన బహిరంగ మిగతా 12లో..

# ఎవరు సక్కగున్నరు?

- కాంగ్రెస్ పాలనలో అన్నింటా దరిద్రం తాండవిస్తోంది
- మళ్లీ తెలంగాణ నాటి ఉద్యమ పరిస్థితులు
- పునర్నిర్మాణ మహాయజ్ఞంలో భాగస్వాములు అవుదాం
- ఆరు గ్యారెంటీలు, 420 హామీలతో కాంగ్రెస్ మోసం
- రైతులు, ఉద్యోగులు, నిరుద్యోగులు.. అందరికీ దగా
- యూరియా కోసం మళ్లీ క్యూలు కట్టాల్సిన దుస్థితి
- రెండేళ్లయినా ఒక్క నిర్మాణాత్మక పనిలేదు
- ప్రాజెక్టులను పడావు పెట్టారు.. కరెంట్‌కు ఎగనామం
- జగిత్యాల సభలో మాజీ సీఎం కేసీఆర్ విమర్శలు
- కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లోకి జీవన్ రెడ్డి
- కండువాకప్పి ఆహ్వానించిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్





"కేసీఆర్ చావాలని కొందరు శాపనార్థాలు పెడుతున్నారు. కానీ, మీరు వెయ్యి జన్మలెత్తినా నేను చావను. పిల్లి శాపాలకు నేను చస్తానా? నా చివరి శ్వాస ఉన్నంత వరకు ఈ నేల కోసమే పనిచేస్తాను" అంటూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పించారు. జగిత్యాల ప్రజా ఆశీర్వాద సభలో జీవన్ రెడ్డికి కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఆ తర్వాత మాట్లాడిన కేసీఆర్ కాంగ్రెస్‌పై విమర్శలతో పాటు తెలంగాణ ఉద్యమ స్మృతులను గుర్తు చేసుకున్నారు. "జీవన్‌రెడ్డితో నాకు 45 ఏళ్ల స్నేహం ఉంది. ఆయన కేవలం జగిత్యాల కోసం కాదు, రాష్ట్ర ప్రయోజనాల కోసం పార్టీలోకి వచ్చారు. ఆయనను బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శిగా నియమిస్తున్నాను. వచ్చే ఎన్నికల్లో గెలిచాక, ఆయనకు రాష్ట్ర స్థాయిలో కీలక బాధ్యతలు అప్పగిస్తాను. ఇది నా మాట.. కేసీఆర్ మాట ఇస్తే తప్పడు. జగిత్యాలను కార్యకర్తలు చూసుకోవాలని, తెలంగాణను నేను, జీవన్‌రెడ్డి చూసుకుంటాం" అని కేసీఆర్ అన్నారు.

జగిత్యాల,ఏప్రిల్20(ప్రజాజ్యోతి): తెలంగాణ ఉద్యమం నాటి పరిస్థితులు మళ్లీ దాపురించాయని, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే సమస్యలన్నీ చుట్టుముట్టాయని మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు వ్యాఖ్యానించారు. తెలంగాణ పునర్నిర్మాణ మహాయజ్ఞంలో అందరూ కలసి రావాలని పిలుపుపిచ్చారు. ఏ వర్గం కూడా ఇప్పుడు సంతోషంగా లేరని అన్నారు. ఆరు గ్యారెంటీలు, 420 హామీలతో ప్రజలను కాంగ్రెస్ మోసం చేసిందన్నారు. రైతులు, ఉద్యోగులు, నిరుద్యోగులు మొదలుకుని అన్ని వర్గాలను మోసం చేసిందన్నారు. ప్రాజెక్టులను పడావు పెట్టారని అన్నారు. తెలంగాణ ప్రయోజనాల కోసమే బీఆర్ఎస్‌లో మాజీ మంత్రి జీవన్‌రెడ్డి చేరారని తెలిపారు. 45 ఏళ్ల నుంచి మిగతా 2లో..

## కాళేశ్వర ముక్తేశ్వరస్వామిని దర్శించుకున్న సిఎం

- కాళేశ్వరం విస్తరణకు రేవంత్ శంకుస్థాపన
- రూ.198 కోట్లతో ఆలయ అభివృద్ధి పనులకు శ్రీకారం



జయశంకర్ భూపాలపల్లి,ఏప్రిల్20(ప్రజాజ్యోతి): జయశంకర్ భూపాలపల్లి జిల్లా పర్యటనకు వెళ్లిన సీఎం రేవంత్‌రెడ్డి కాళేశ్వరంలోని కాళేశ్వర ముక్తేశ్వరస్వామిని దర్శించుకున్నారు. అనంతరం రూ.198 కోట్లతో చేపట్టబోయే ఆలయ అభివృద్ధి పనులకు సీఎం భూమిపూజ చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మిగతా 12లో..

## అధికారంలోకి రాగానే హైడ్రాను ఎత్తేస్తాం

- తొలి సంతకం దానిపైనే పెడతాం
- పంచాయతీలను నాశనం పట్టించారరు
- మున్సిపాలిటీలను మురికి కూపం చేశారు
- రిటైడర్డ్ ఉద్యోగులకు సొమ్ములు రావడం లేదు
- జగిత్యాల సభలో కెసిఆర్ ఘాటు విమర్శలు
- పార్టీ ప్రధాన కార్యదర్శిగా జీవన్ రెడ్డి
- జగిత్యాల సభ వేదికగా కేసీఆర్ ప్రకటన
- అన్నదమ్ముల్లా కలసి పనిచేస్తామని వెల్లడి
- 20 మాసాలుగా కాంగ్రెస్‌లో మానసిక క్షోభ
- కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తే ఇదా శిక్ష
- భావోద్వేగానికి గురయ్యానన్న జీవన్ రెడ్డి

జగిత్యాల,ఏప్రిల్20(ప్రజాజ్యోతి): గ్రామ పంచాయతీలను నాశనం పట్టించారని.. మున్సిపాలిటీలను మురికి కూపం పట్టించారని కాంగ్రెస్ పాలనపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మిగతా 2లో..



## దక్షిణ కొరియా ద్వైపాక్షిక సంబంధాలు బలోపేతం

**అధ్యక్షుడు లీ జె మ్యూంగ్‌తో ప్రధాని మోడీ**

న్యూఢిల్లీ,ఏప్రిల్20(ప్రజాజ్యోతి): భారత్, దక్షిణ కొరియా మధ్య ద్వైపాక్షిక సంబంధాలు మరింత బలపడుతున్నాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. దక్షిణ కొరియా అధ్యక్షుడు లీ జే మ్యూంగ్ మూడు రోజుల పర్యటన కోసం భారత్ వచ్చారు. ఇరు దేశాల మధ్య సోమవారం పలు ఒప్పందాలు కుదిరాయి. అనంతరం నిర్వహించిన సంయుక్త మీడియా సమావేశంలో ప్రధాని మోదీ మాట్లాడారు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాల్లో ఇది కీలక ముందడుగు అని అన్నారు. భారత్, దక్షిణ కొరియా మధ్య సంబంధాలు కేవలం వాణిజ్యానికి మాత్రమే పరిమితం కాకుండా టెక్నాలజీ, రక్షణ, షిప్ బిల్డింగ్, ఎనర్జీ మిగతా 2లో..

## జపాన్‌లో భారీ భూకంపం

**రిక్టర్ స్కేల్‌పై 7.4గా నమోదు**
**సునామీ హెచ్చరిక జారీ**

టోక్యో,ఏప్రిల్20(ప్రజాజ్యోతి): జపాన్‌లో భారీ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేల్‌పై 7.4గా నమోదైంది. దీంతో సునామీ హెచ్చరిక జారీ చేశారు. భూ ప్రకంపనల తీవ్రత కారణంగా వందల కిలోమీటర్ల దూరంలో ఉన్న టోక్యో వరకు పెద్ద భవనాలు కంపించాయి. మూడు మీటర్ల అంటే సుమారు 10 అడుగుల ఎత్తు వరకు అలలు ఎగసిపడే మిగతా 12లో..

## జమ్ముకాశ్మీర్‌లో ఘోర ప్రమాదం

### బస్సు బోల్తాపడి 15మంది మృతి

శ్రీనగర్,ఏప్రిల్20(ప్రజాజ్యోతి): జమ్మూ కాశ్మీర్ కాగోర్ట్ సమీపంలోని రామ్‌నగర్- ఉదంపూర్ జాతీయ రహదారిపై బస్సు బోల్తా పడింది. ఈ ప్రమాదంలో 15 మంది ప్రయాణికులు మరణించారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు వెంటనే స్పందించి క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్య చికిత్స కోసం వారిని ఉదంపూర్ మెడికల్ కాలేజీ ఆసుపత్రికి తరలించారు. వారిలో పలువురి పరిస్థితి విషమంగా మిగతా 2లో..



# సంపాదకీయం

## కవిత పార్టీతో బిఆర్ఎస్‌కే దెబ్బ!

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత కొత్తపార్టీ ప్రకటన మరో నాలుగు రోజుల్లో రానుంది. ఆమె దూకుడు గా రాజకీయాలు నెరపుతున్నారు. టిఆర్ఎస్ పార్టీ పేరు ఖాళీగా ఉంది కనుక దానిని ఎవరైనా వాడుకోవచ్చని అన్నారు. అయితే ఈ నెల 25న ఆమె పార్టీ ప్రకటించనున్నారు. అప్పుడే పార్టీ పేరు ఏంటన్నది తెలుస్తుంది. ఈలోగా చేరికలను ప్రోత్సహిస్తున్నారు. దళితులు, ఆదివాసీలు, బిసిలు లక్ష్యంగా ఆమె చేరికలను ప్రోత్సహిస్తున్నారు. ఇకపోతే టిఆర్ఎస్ పార్టీని పునరుద్ధరించే ఆలోచన ఉన్నట్లు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ ఇటీవల ప్రకటించారు. దీంతో ఇప్పుడు టిఆర్ఎస్ కవితకు దక్కిందా లేదా అన్న అనుమానాలు కలుగుతున్నాయి. అయితే ఇక్కడ గమనించాల్సిన విషయమేమంటే తెలంగాణ ఏర్పడ్డ తర్వాత రెండు పర్యాయాలు అధికారం దక్కడంతో అహంకారంతో విర్రవీగడం, ప్రజలను కావాలనే దూరం పెటట్డం, సిఎం ప్రజలను కలవాల్సిన పనిలేదని చెప్పడం లాంటివన్నీ ప్రజలు గమనించారు. బుద్ధి చెప్పాలన్న నిర్ణయానికి వచ్చిన ప్రజలు కెసిఆర్‌ను ఓడించారు. ఎపిలో కూడా జగన్ ఇలాగే నిరంకుశంగా పాలించారు. సొంత డబ్బా కొట్టుకోవడం, సొంత ప్రయోజాలే పాలనగా చూడడం, మద్యం, ఇసుక, మట్టి మాఫియాలు పెరగడం వంటి కారణాలన్నీ తోడయ్యాయి. ప్రజాధనంతో విశాఖలో ఇంద్రభవనాలు కట్టుకోవడం వంటివన్నీ ఎదురుదెబ్బతీసాయి. అందుకే 11 సీట్లకే పరిమితం చేశారు. పాలకులు ఒళ్లు దగ్గరపెట్టుకుని పాలించాలి. తెలంగాణలో ఇప్పుడు రేవంత్ రెడ్డి, ఆయన మంత్రివర్గ సహచరులు కూడా ఇదేవిధంగా పనిచేస్తున్నారు. పైకి ప్రజాపాలన అని చెప్పి ప్రకటనలు చేయడం తప్ప, ఒక్క అభివృద్ధి పని జరగడం లేదు. ఇది రేవంత్ కూడా గుర్తించాలి. లేకుంటే కాంగ్రెస్ పార్టీకి కూడా ఇదే గతి పడుతుంది. ఇకపోతే అపర చాణక్యుడిగా పేరొందిన కేసీఆర్ 2023 ఎన్నికల్లో ఓడిపోయాక కనసీం అసెంబ్లీకి రావడం లేదు. ప్రజల్లోకి రావడం లేదు. ఠంచన్‌గా జీతాలు మాత్రం పొందుతున్నారు. ఈ క్రమంలో పార్టీ పేరును మళ్లీ తెలంగాణ రాష్ట్ర సమితిగా మార్చే విషయం పరిశీలిస్తున్నామని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చెప్పుకొచ్చారు. టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్‌గా మార్చాలనుకున్నప్పుడు అది సరైన నిర్ణయం కాదని వచ్చిన విమర్శలను పట్టించుకోలేదు. సరికదా జాతీయ పార్టీగా ప్రకటించి పలు రాష్ట్రాల్లో ఊరేగారు. తెలంగాణ రాష్ట్ర సమితిని భారత రాష్ట్ర సమితిగా మార్చాలనుకోవడం ఆత్మహత్యాసదృశం అవుతుందని వచ్చిన హెచ్చరికలను పెడచెవిన పెట్టారు. తెలంగాణ అన్న పేరుకు దూరమవడం తెలివి తక్కువ నిర్ణయమని గుర్తించలేకపోయారు. పార్టీలోని మెజారిటీ నాయకులు కూడా ఇదే అభిప్రాయంతో ఉండేవారు. అయితే ఎవరూ నోరు విప్పడానికి సాహసించలేకపోయారు. భిన్నాభిప్రాయాలను కేసీఆర్ ప్రోత్సహించేవారు కాదు. ఎవరు కూడా ఆయన నిర్ణయాలను నిలదీసే ధైర్యం చేసేవారు కాదు. ఇది పార్టీలో ప్రజాస్వామ్యం లేదనడానికి నిదర్శనం. కెసిఆర్ చెప్పిందే వేదం అన్నట్లుగా పార్టీ నడిచింది. ప్రాంతీయ పార్టీల్లో ఇది సహజమే అయినా ఆలోచనలను పంచుకోవాలి. కేసీఆర్‌లో అపర చాణుక్యుడని, అనేక తెలివితేటలు ఉన్నాయని, ఆయన వేసే రాజకీయ ఎత్తుగడలకు తిరుగుండదని, ఆయన ఎలా చెబితే అలాగే జరుగు తుందని నమ్మే స్థితికి పార్టీ నేతలు వచ్చారు. ఈ కారణంగానే తెలంగాణ రాష్ట్ర సమితిని జాతీయ పార్టీగా విస్తరించి భారత రాష్ట్ర సమితి పేరిట ఇతర రాష్ట్రాలలో కూడా పోటీ చేసి తగినన్ని సీట్లు గెలుచుకొని కేంద్రంలో చక్రం తిప్పుతానని కేసీఆర్ పెద్ద ఎత్తున ప్రచారం చేసుకున్నారు. ఇతర ప్రాంతీయ పార్టీల నాయకులను కలిసి తనకుతాను అతిపెద్ద నాయకుడిగా ఊహించుకున్నారు. జాతీయ రాజకీయాల పేరుతో నేల విడిచి సాము చేసిన కెసిఆర్ బొక్కబోర్లా పడ్డారు. తెలంగాణను బాగుచేయకుండా, అవినీతికి గేట్లు తెరిచి, జాతీయ రాజకీయాలు అంటూ కేసీఆర్ ఊరేగడాన్ని తెలంగాణ సమాజం కూడా హర్షించలేదు. ఫలితంగానే 2023లో కెసిఆర్ ఓడించారు. పార్టీలో సమష్టి నిర్ణయాలు, ఆలోచనలకు తావులేకుండా చేయడం వల్లనే కేసీఆర్ రాజకీయంగా దెబ్బతిన్నారు. దీనికితోడు తెలంగాణ ఉద్యమంతో సంబంధం ఉన్న వారిని బయటకు తరిమేశారు. తమకు తిరుగు లేకుండా చూసుకున్నారు. పార్టీలో పోరాటం చేసిన వారెవరూ లేకుండా చేయడం వల్లనే బీఆర్ఎస్‌కు ప్రస్తుత దుస్థితి ఏర్పడింది. తండ్రీ, తనయులదే పెత్తనంగా సాగింది. ఇద్దరు నేతల్లో నియంతృత్వ పోకడలు పెరగడంతో సమష్టి నిర్ణయాలకు ఆస్కారం లేకుండా పోయింది. అధికారంలో ఉన్నప్పుడు తప్పులు చేశామని ఇంత కాలానికి కేటీఆర్ అంగీకరించారు. ఇదొక శుభ పరిణామం. అధికారంలో ఉన్నప్పుడు అహంకారంతో, అతిశయంతో వ్యవహరించిన వారికి గుణపాఠాలు తప్పవు. ఎన్టీఆర్ అంతటి నాయకుడు కూడా ఎన్నికల్లో ఓడిపోయారు. ఈ ఉదంతాలు తెలిసి కూడా కేసీఆర్ అదే బాటలో అహంభావంతో వ్యవహరించారు. నేల విడిచి సాము చేశారు. పరాజయం మూటగట్టుకున్నారు. ఏ పార్టీకైనా బలమైన నాయకుడు ఎంత ముఖ్యమో స్వతంత్రంగా ఆలోచించి ప్రజాభిప్రాయాన్ని అధినాయకుడికి నిక్కచ్చిగా చెప్పగలిగిన నాయకులు కూడా అంతే అవసరం. కేవలం కొడుకు, అల్లుళ్లను పట్టుకుని వేలాడడం వల్లనే ఈ దుస్థితి ఏర్పడింది. కూతురు కవిత బయటకు పోయింది. ఆమె పార్టీ పెడితే మొదట దెబ్బతినేది కూడా బిఆర్ఎస్ అని గుర్తించాలి.

# ఎవరు సక్కగున్నరు?

మొదటిపేజీ తరువాయి..

జీవన్‌రెడ్డితో తమకు స్నేహం ఉందని ప్రస్తావించారు. సోమవారం జగిత్యాలలో కేసీఆర్ పర్యటించారు. ఇక్కడ ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో కేసీఆర్ సమక్ష్యంలో జీవన్‌రెడ్డి బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా కేసీఆర్ ప్రసంగించారు. రెండేళ్లలో ఒక్క నిర్మాణాత్మక పని కూడా కాంగ్రెస్ చేపట్టలేదన్నారు. ఉద్యమనాటి పరిస్థితులు మళ్లీ దాపరించాయని, ఎరువుల బస్తాలకు మళ్లీ క్యూలో చెప్పులు పెట్టాల్సిన దుస్థితి వచ్చిందన్నారు. కరెంట్ ఆగం అయ్యిందని, మిషన్ బగీరథ మూలన పడిందన్నారు. పెట్టిన ఇల్లులాగా ఉన్న తెలంగాణను అప్పగి÷-తే సర్వనాశనం చేశారని అన్నారు. సిఎం రేవంత్ రెడ్డి పేరు ఎక్కడా ఎత్తకుండా కాంగ్రెస్ పాలనపై ధ్వజమెత్తారు. తెలంగాణ రాకముందు ఈ ప్రాంతంలో భయంకర పరిస్థితులు ఉండేవని కెసిఆర్ వ్యాఖ్యానించారు. గతంలో తెలంగాణ పదం పలకడానికే భయపడే రోజులు ఉండేవని పేర్కొన్నారు. భిన్న రాజకీయ పార్టీల వల్లే జీవన్‌రెడ్డి, తాము వేర్వేరుగా పనిచేశామని అన్నారు. జీవన్‌రెడ్డి గుండెధైర్యంతో నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. జీవన్‌రెడ్డిని ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజలు గుండెల్లో పెట్టుకున్నారని వెల్లడించారు. ఆయన ప్రజాజీవితం ఎంతోమందికి ఆదర్శమని ప్రశంసించారు. జీవన్‌రెడ్డి చేరికతో బీఆర్ఎస్‌కు ఊపు



వస్తోందన్నారు. జీవన్‌రెడ్డితో కలిసి అన్నదమ్ముల్లా పనిచేస్తామని వివరించారు. బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శిగా జీవన్‌రెడ్డికి తక్షణ బాధ్యతలు ఇస్తామని స్పష్టం చేశారు. కరీంనగరే కాదని.. చుట్టుపక్కల జిల్లాల్లోనూ జీవన్‌రెడ్డి పనిచేయాలని సూచించారు. మళ్లీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని చెప్పుకొచ్చారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జీవన్‌రెడ్డి కీలక బాధ్యతల్లో ఉంటారని పేర్కొన్నారు. తెలంగాణ పదాన్నే నిషేధించే పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. మన నీళ్లు, వనరులను దోపిడీ చేశారని ధ్వజమెత్తారు. కొన్ని పార్టీల తీరుతో ఆవేశం, దు:ఖం వచ్చేదని చెప్పుకొచ్చారు. పాలమూరు లాంటి జిల్లాల్లో 90 శాతం వలసలే ఉన్నాయని ప్రస్తావించారు. గంజి కేంద్రాలు పెట్టిన అధ్వాన స్థితికి తెలంగాణను చేర్చారని తెలిపారు. కరెంట్ లేదు.. నీళ్లు లేవు.. దారుణ పరిస్థితులు ఉండేవని అన్నారు. మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్లు చంద్రబాబు కరెంట్ ఛార్జీలు పెంచారని చెప్పారు. కరెంట్ ఛార్జీలపై నిరసన తెలిపితే బషీర్‌బాగ్‌లో కాల్చి చంపారని విమర్శించారు. బషీర్‌బాగ్ ఘటనతోనే తెలంగాణ జెండా పట్టుకుని ఉద్యమం చేశానని ప్రస్తావించారు. బక్కపలచనోడు, ఇతనితో ఏమవుతుందని హేళన చేశారని గుర్తుచేశారు. మొక్కవోని దీక్షతో తెలంగాణ మొత్తం తిరిగి ఉద్యమించానని ఉద్ఘాటించారు. మాజీ సీఎం రోశయ్య 14ఈ జీవో తెస్తే ఉద్యోగ గర్జన చేపట్టామని ప్రస్తావించారు. తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో అంటూ దీక్ష చేపట్టానని తెలిపారు. తన దీక్షతో పార్లమెంట్ అల్లకల్లోలమైందని అన్నారు. మాజీ కేంద్రమంత్రి చిదంబరం వచ్చి తెలంగాణ ఇస్తామని ప్రకటన చేశారని తెలిపారు. ఆంధ్రోళ్ల ఒత్తిడితో మళ్లీ అడ్డంపడితే పోరాడామని చెప్పుకొచ్చారు. తెలంగాణ వచ్చాక అందరినీ కలుపుకుని ప్రణాళికతో ముందుకెళ్లామని అన్నారు. కాకతీయ రాజుల పేరుతో చెరువులు బాగుచేసుకున్నామని తెలిపారు. పదేళ్లలో ఎన్ని చేశామో మీరే చూశారని ప్రస్తావించారు. మిషన్ భగీరథ పూర్తికాకపోతే ఓట్లు వేయొద్దని అసెంబ్లీలోనే చెప్పానని అన్నారు. ఐదేళ్లలోనే మిషన్ భగీరథ పూర్తిచేసి మంచినీళ్లు ఇచ్చామని వ్యాఖ్యానించారు. ఇప్పుడు మిషన్ భగీరథకు ఏం రోగం పుట్టింది? అని ప్రశ్నించారు. ఇప్పుడు మిషన్ భగీరథ ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. కేసీఆర్ చావాలి అంటూ ఇప్పుడు మాట్లాడుతున్నారని అన్నారు. తాను విమర్శించే వారు వెయ్యి జన్మలెత్తినా తాను చావనని తెలిపారు. పిల్లి శాపాలకు ఉట్లు తెగుతాయా అని ఎద్దేవా చేశారు. చావాలంటూ మీరు శాపాలు పెడితే తాను చస్తానా? అని ప్రశ్నించారు. చివరి శ్వాస ఉన్నంతవరకు పనిచేస్తానని స్పష్టం చేశారు. ఇప్పుడు తెలంగాణలో కరెంట్ వస్తోందా? అని ప్రశ్నించారు. పంటపొలాలు ఎండిపోయి ప్రజలు ఏడుస్తున్నారని అన్నారు. ఎన్నికల సమయంలో ఓట్లు వేసేటప్పుడు ఉల్టాపల్టా కావొద్దని అప్పుడే చెప్పానని ప్రస్తావించారు. వీళ్లు రైతుబంధుకు రాంరాం.. దళితబంధుకు జైభీమ్ అంటారని చెప్పానని అన్నారు. ఒక్కసారే వెయ్యాల్సిన రైతుబంధును ఒక్కో ఎకరానికి ఒకసారి ఇస్తున్నారని ధ్వజమెత్తారు. గతంలో మేం ఒకేసారి రైతుబంధు వేసేవాళ్లమని చెప్పుకొచ్చారు. వీళ్లు నోటికొచ్చిన మాటలు.. ఇష్టమొచ్చిన కథలు చెప్పారని అన్నారు. వీళ్ల మాటలు నమ్మి ప్రజలు మోసపోయారని.. ఇప్పుడు గోస పడుతున్నారని చెప్పారు. 1.7 శాతం ఓట్ల తేడాతోనే మనం ఓడిపోయామని ప్రస్తావించారు. మనవాళ్లు అటూ ఇటూ దూకినా తాను ఎక్కడా మాట్లాడలేదని అన్నారు.

తాము రూ.73 వేల కోట్ల రైతుబంధు ఇచ్చామని పేర్కొన్నారు. తమ హయాంలో ఎకరం రూ.2 కోట్ల నుంచి 3 కోట్లు ఉండేదని ప్రస్తావించారు. ఇప్పుడు అమ్మేవాళ్లు ఉన్నారు కానీ.. కొనేవాళ్లే లేరని చెప్పారు. యూరియా బస్తాలు కూడా ఇవ్వడం చేతకావడం లేదని మండిపడ్డారు. యాప్‌ల పేరుతో కాళ్లకు వాపులు తప్ప ఏమీ లేదని విమర్శించారు. జగిత్యాలలో కేసీఆర్ సభ పెడితేనే.. రెండోవిడత రైతుబంధు ఇస్తున్నారని తెలిపారు. మళ్లీ తాను సభ పెడితేనే మూడోవిడత రైతుబంధు ఇస్తారా..? అని ప్రశ్నించారు. హైదరాబాద్‌లో హైడ్రాను తీసుకొచ్చారని.. నిజామాబాద్‌లోనూ తెస్తామని అంటున్నారని ప్రస్తావించారు. పేదల ఇళ్లను కూల్చివేయడమేనా? ఈ ప్రభుత్వ పని నిలదీశారు. బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే హైడ్రాను ఎత్తిపారేస్తామని అన్నారు. హైడ్రా ఎత్తివేతపైనే తన తొలి సంతకం ఉంటుందని స్పష్టం చేశారు. మూసీ కోసం వేల ఇళ్లు కూల్చేస్తారా? అని ప్రశ్నల వర్షం కురిపించారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేసేది రియల్ ఎస్టేట్ వ్యాపారమేనని ఆరోపించారు. మూసీ సుందరీకరణ వద్దంటలేం.. కానీ.. పేదల ఇళ్లు కూల్చివేత దేనికి? అని నిలదీశారు. రైతులకు నష్టమనే మీటర్లు పెట్టేందుకు తాము ఒప్పుకోలేదని అన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఢిల్లీకి మోకరిల్లి మీటర్లు పెడుతున్నారని.. మీటర్ల ఏర్పాటుపై యుద్ధం చేస్తామని కేసీఆర్ హెచ్చరించారు. బిఆర్ఎస్ నాయకులు పలువురు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఉమ్మడి కరీంనగర్ జిల్లా రాజకీయాల్లో అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. జగిత్యాల సీనియర్ నాయకుడు జీవన్ రెడ్డి తన అనుచరులతో కలిసి భారత రాష్ట్ర సమితి లో చేరారు. ఎర్రవెల్లి నివాసంలో బీఆర్ఎస్ అధినేత కే. చంద్రశేఖర్ రావు సమక్షంలో ఆయన గులాబీ కండువా కప్పుకున్నారు. జీవన్ రెడ్డికి కేసీఆర్ స్వయంగా పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా జగిత్యాల నియోజకవర్గం నుంచి భారీ సంఖ్యలో తరలివచ్చిన జీవన్ రెడ్డి ప్రధాన అనుచరులు, స్థానిక నాయకులు కూడా బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. జీవన్ రెడ్డి వంటి అనుభవజ్ఞులైన నేత రాకతో జిల్లాలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని కేసీఆర్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## చమురు ధరలు దిగిరావచ్చు

మొదటిపేజీ తరువాయి..

ఏడాది వరకూ గ్యాలన్ పెట్రోల్ ధరలు 3 డాలర్లకు పైబడే ఉండవచ్చని అన్నారు. 'ధరలు ఇప్పటికే పతాకస్థాయికి చేరుకున్నాయి. కాబట్టి ఇక తగ్గడం మొదలు కావచ్చు. ఈ ఏడాది చివర్లో లేదా వచ్చే ఏడాదికి కానీ ధరలు దిగిరాకపోవచ్చు' అని తాజాగా ఒక మీడియా సంస్థ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పేర్కొన్నారు. యుద్దానికి ముగింపు పడితే ధరలు సహజంగానే తగ్గుముఖం పడతాయని అన్నారు. ప్రభుత్వ వర్గాలు మాత్రం ఇందుకు భిన్నమైన వాదనను వినిపిస్తున్నాయి. ఈ ఎండాకాలంలోనే ధరలు దిగొచ్చే అవకాశం ఉందని యూఎస్ ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్ చెబుతున్నారు. గ్యాలన్ పెట్రోల్ ధర 3 డాలర్ల కంటే దిగువకు చేరుకుంటుందని అన్నారు. ప్రస్తుతం యూఎస్‌లో సగటు పెట్రోల్ ధర గ్యాలన్‌కు 4 డాలర్లుగా ఉంది. అమెరికాలో ఇంధన ధరలు పెరగడంతో ట్రంప్ ప్రభుత్వానికి రాజకీయంగా ఎదురుగాలులు వీస్తున్నాయి. ప్రస్తుతం చట్టసభల్లో అధికార రిపబ్లికన్ పార్టీకి స్వల్ప స్థాయి మెజారిటీ ఉంది. నవంబర్‌లో మిడ్‌టర్మ్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ప్రజల మద్దతును నిలుపుకోవడం ట్రంప్ ప్రభుత్వానికి సవాలుగా మారే అవకాశం ఉందని విశ్లేషకులు అంటున్నారు. ఇక హోర్ముజ్ దిగ్బంధనం కొనసాగుతున్న వేళ అంతర్జాతీయ మార్కెట్‌లో బ్యారెల్ బ్రెంట్ క్రూడ్ ఆయిల్ ధర ఆరు శాతం మేర పెరిగి 95.86 డాలర్లు చేరుకుంది. మరోవైపు, ఆ జలసంధిలో ఇరాన్ నౌకను అమెరికా తాజాగా స్వాధీనం చేసుకోవడం పరిస్థితిని మరింత ఉద్రిక్తంగా మార్చింది. యూఎస్ చర్యలపై ఇరాన్ అగ్గిమీద గుగ్గిలమవుతోంది.

## ఇరాన్- అమెరికా శాంతి చర్చల్లో ప్రతిష్టంభన

మొదటిపేజీ తరువాయి..

స్వాధీనం చేసుకోవడంతో తీవ్ర ఆగ్రహానికి గురైన ఇరాన్ శాంతి చర్చల్లో పాల్గొనేది లేదని తేల్చి చెప్పింది. 22వ తేదీతో అమెరికా-ఇరాన్ మధ్య రెండు వారాల కాల్పుల విరమణ ఒప్పందం ముగియనుంది. కాల్పుల విరమణ ఒప్పందం గడువు ముగిసే లోపు అమెరికా-ఇరాన్ మధ్య ఇస్లామాబాద్ వేదికగా శాంతి నెలకొంటుందని చాలా దేశాలు భావించాయి. అయితే ప్రపంచ దేశాల ఆశలు ఫలించలేదు. అమెరికా వైఖరి కారణంగానే శాంతి చర్చలకు వెళ్లడం లేదని టెహ్రాన్ పేర్కొంది. ఇరాన్ జెండాతో ఉన్న వాణిజ్య నౌక తౌస్కాను అమెరికా దళాలు స్వాధీనం చేసుకున్నాయి. నౌకపై తొలుత కాల్పులు జరిపి ఆపై అదుపులోకి తీసుకున్నాయి . అమెరికా తమ నౌకను స్వాధీనం చేసుకోవడంపై ఇరాన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది . ఈ చర్యను ఇరాన్‌పై దాడిగా భావిస్తూ త్వరలోనే ప్రతీకారం తీసుకుంటామని హెచ్చరించింది.

# అధికారంలోకి రాగానే హైడ్రాను ఎత్తేస్తాం

మొదటిపేజీ తరువాయి..

మండిపడ్డారు. మరి ఏం సక్కగుందని ప్రశ్నించారు. అందుకే కాంగ్రెస్ పోవాలి.. బీఆర్ఎస్ రావాలి అని జీవన్ రెడ్డి వంటి సీనియర్ నాయకులు అంటున్నారని తెలిపారు. వాళ్ల నోటి నుంచి వట్టిగానే ఆ మాట వస్తదా.. బాధ్యత లేకుండానే వస్తదా అని ప్రశ్నించారు. ఏం చూసినా సక్కగా లేకపోతే.. పొద్దున లేస్తే దోపిడి తప్ప ఇంకోటి లేకపోతే ఎందుకు ఈ పరిస్థితి వస్తుందని అడిగారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి నాశనం.. ఉద్యోగస్తులు ఆగం.. రిటైర్డ్ ఉద్యోగస్తులు ఆగం.. విద్యార్థుల జీవితం ఆగం.. ఆటో కార్మికుల జీవితాలు ఆగం.. ఎవరు సక్కగున్నరు అని కేసీఆర్ అడిగారు. సంతృప్తిగా ఎవరున్నారని అన్నారు. ఈ అందానికి బోడి ముండ హైడ్రాను తీసుకొచ్చారని ఎద్దేవా చేశారు. హైదరాబాద్‌లో హైడ్రా ఉందని.. నిజామాబాద్‌కు నిడ్రా తీసుకొస్తామని పీసీసీ ప్రెసిడెంట్ ఒకరు చెబుతున్నారని మండిపడ్డారు. రేపు జగిత్యాలకు జిడ్రా అంటాడని సెటైర్ వేశారు. మీకేం కావాలి.. పేదోళ్ల కొంపలు కూల్చడమేనా అని ప్రశ్నించారు. తమ ప్రభుత్వంలో మూడున్నర లక్షల మందికి ఎక్కడ ఉంటే అక్కడే పట్టాలిచ్చామని కేసీఆర్ గుర్తుచేశారు. కానీ ఇవాళ ఏం కూలగొడుతున్నారని మండిపడ్డారు. పిల్లలను పుస్తకాలు కూడా తీసుకోనివ్వరా.. అంత ఎగిర్తమా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చేది ఖాయమని తెలిపారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన మొట్టమొదటి రోజుల్లోనే హైడ్రాను ఎత్తి అవతల పడేస్తామని హామీ ఇచ్చారు. మొదటి సంతకంతోనే హైడ్రాను తీసి చెరువులో పడేస్తామని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో 46వేల చెరువులు మంచిగా చేశామని.. కానీ ఒక్క గుడిసె కూడా కూలగొట్టలేదని స్పష్టం చేశారు. మూసీ అని గరీబోళ్లను ఏడిపిస్తున్నారని కేసీఆర్ మండిపడ్డారు. పొద్దున లేస్తే నిద్రపోకుండా, వారి కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 15 వేల ఇళ్లు కూలగొడతామని అంటున్నారని.. అది ధర్మమేనా అని ప్రశ్నించారు. మూసీని మంచిగ చేయాల్సిందేనని.. కానీ ఇళ్లు కూలగొట్టుడు ఎందుకని నిలదీశారు. భూములు కబ్జా పెట్టే రియల్ ఎస్టేట్ దందా తప్ప అందులో ఏమీ లేదని అన్నారు. ఈజీగా చేయగలిగిన దాన్ని నాశనం పట్టిస్తున్నారని మండిపడ్డారు. ఏది చూసినా కూడా ఒకరకమైన దోపిడీ, ఒకరకమైన గుండాగిరి, అరాచకంతో ముందుకెళ్తున్నారే తప్ప.. ప్రజా సంక్షేమాన్ని కాంక్షించి ఒక్క స్కీమ్ కూడా తీసుకురాలేదని మండిపడ్డారు. ఇరిగేషన్ ప్రాజెక్టులను పండబెట్టింద్రని.. ఏం రోగమని కేసీఆర్ ప్రశ్నించారు. జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరారంటేనే ఊపు వస్తుందని పార్టీ అధినేత కేసీఆర్ అన్నారు. జీవన్ రెడ్డి జగిత్యాల జిల్లా మాత్రమే కాదు.. పాత కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్ పరిసర జిల్లాల బాధ్యతలు చూడాలని కోరారు. జగిత్యాల జిల్లాలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభ వేదికపై జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరారు. ఆయనకు కేసీఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కమ్ జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్, తొర్రూరు
ఓ.ఎస్. నం. 136 ఆఫ్ 2025
బిట్వీన్:
1) సుంకరి శ్రీను
2) పోతరాజు నాగలక్ష్మి
3) సింగారపు శైలజ ......... వాదులు 1, 2 & 3
మరియు
1) ది తహశీల్దార్, మరిపెడ
2) టు హూమ్ ఇట్ మే సో ఎవర్ కన్‌సర్న్
....... ప్రతివాదులు
పై తెలిపిన దావాలోని వాది నెం. 1, 2 & 3 అయిన సుకరి శ్రీను, పోతరాజు నాగలక్ష్మి మరియు సింగారపు శైలజ గారల తండ్రి అయిన సుంకరి సోమనర్సయ్య గారు తేది: 14.09.2020న అనారోగ్యంతో యం.జి.ఎం. ఆసుపత్రి, వరంగల్ నందు చికిత్స పొందుతూ మరణించినారు మరియు వారి వారసులుగా డిక్లేర్ చేయమని, పై తెలిపిన దావా మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జి, తొర్రూర్ కోర్టు యందు దావా వేసినారు. పై తెలిపిన దావా వేసిన దానిపైన కోర్టువారు పత్రికా ప్రకటన చేయమని ఆర్డరు వేసినారు.
ఒకవేళ ఎవరికైన అభ్యంతరములు ఉన్నచో దివి: 18-06-2026వ తారీఖున ఉదయం 10:30 గంటలకు వారు స్వయంగాగాని లేదా న్యాయవాది గారి ద్వారాగాని, కోర్టు వారి ముందు తమ అభ్యంతరములు తెలుపవలయును. లేనియెడల కోర్టు వారు ఆర్డరు జారీ చేయగలరు.
"కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము"
తేది: 18-04-2026
ఎ. ప్రేమ్‌చందర్
బి.కాం., బి.ఎల్.,
మహబూబాబాద్ 506102
మహబూబాబాద్ జిల్లా
సెల్ నెం. 9440586192

# దక్షిణ కొరియా ద్వైపాక్షిక సంబంధాలు బలోపేతం

మొదటిపేజీ తరువాయి..

వంటి విభిన్న రంగాల్లో విస్తరిస్తున్నాయని ప్రధాని పేర్కొన్నారు. చిప్స్ నుంచి షిప్స్ వరకు, ట్యాలెంట్ నుంచి టెక్నాలజీ వరకు, ఎంటర్‌టైన్‌మెంట్ నుంచి



ఎనర్జీ వరకు.. ఇలా వివిధ రంగాల్లోని అవకాశాలను అందిపుచ్చుకునే విధంగా దక్షిణ కొరియాతో భాగస్వామ్యం చేసుకుంటున్నట్టు తెలిపారు. ప్రస్తుతం ఇరు దేశాల మధ్య సుమారు 27 బిలియన్ డాలర్లుగా ఉన్న వాణిజ్యాన్ని 2030 నాటికి 50 బిలియన్ డాలర్లకు పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు ప్రధాని తెలిపారు. ఈ సమావేశంలో పలు కీలక ఒప్పందాలు కూడా కుదిరాయి. ముఖ్యంగా పారిశ్రామిక రంగం, టెక్నాలజీ, ఎనర్జీ, క్రిటికల్ మినరల్స్ వంటి రంగాల్లో పరస్పరం సహకరించుకునేందుకు ఇరు దేశాలు అంగీకరించాయి. అలాగే ఇండో-పసిఫిక్ ప్రాంతంలో శాంతి, స్థిరత్వం కోసం రెండు దేశాలు కలిసి పనిచేస్తాయని మోదీ తెలిపారు.

# జమ్ముకాశ్మీర్‌లో ఘోర ప్రమాదం

మొదటిపేజీ తరువాయి..

ఉందని వైద్యులు వెల్లడించారు. ఈ ప్రమాద ఘటనపై సమాచారం అందుకోగానే జిల్లా ఉన్నతాధికారులు సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. అతివేగం కారణంగా బస్సు డ్రైవర్ నియంత్రణ కోల్పోవడమే ఈ ప్రమాదానికి ప్రధాన కారణమని ప్రత్యక్ష సాక్ష్యులు వెల్లడించారు.



సోమవారం రామ్‌నగర్ నుంచి ఉదంపూర్ వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాద ఘటనపై ఉదంపూర్ జిల్లా ఉన్నతాధికారులతో స్థానిక ఎంపీ, కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ స్వయంగా ఫోన్ చేసి మాట్లాడారు. ఈ ప్రమాదంపై ఆయన ఆరా తీశారు. క్షతగాత్రులను మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. తీవ్రంగా గాయపడిన వారికి అత్యవసర వైద్య సహాయం కోసం ఎయిర్ అంబులెన్స్ ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. మరోవైపు జమ్మూ కాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ఈ ప్రమాద ఘటనపై తీవ్ర దిగ్భ్రాం÷-రతి వ్యక్తం చేశారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. బాధితులకు సాధ్యమైన మేరకు అన్ని సహాయ సహకారాలు అందించాలని జిల్లా ఉన్నతాధికారులను ఆదేశించినట్లు వెల్లడించారు.

ప్రకటన
ఇందుమూలముగా సాధారణ ప్రజలకు, బ్యాంకులకు మరియు అన్ని ఆర్థిక సంస్థలకు తెలియజేయు విషయం ఏమనగా! నా క్లయింటు శ్రీ కొత్తకొండ రాజు, తండ్రి: కొత్తకొండ సమ్మయ్య, వయసు: 33 సం॥లు, వృత్తి: ప్రైవేట్ ఉద్యోగి, నివాసం: ఇ.నెం. 10-9-72, చార్‌బౌలి, గిర్మాజీపేట్, వరంగల్, వరంగల్ జిల్లా వాస్తవ్యులు గారు స్థిర ఇంటిని INDUSIND BANK LTD, వరంగల్ బ్రాంచ్‌ని హోమ్ లోన్ సదుపాయాన్ని పొంది కొనుగోలు చేయుటకు నిర్ణయించుకొనియుండగా ఈ దిగువ షెడ్యూలు దాఖల గల ఇల్లు యొక్క ఇ.నెం.16-10-1279, విస్తీర్ణం:70-00 చదరపు గజాలు గల భూమి శివనగర్, వరంగల్, వరంగల్ జిల్లా యందు గల ఇంటిని శ్రీ అలువాల కరుణాకర్, తండ్రి: అలువాల కిషన్, వయస్సు: 33 సంవత్సరాలు, వృత్తి: ఆటో డ్రైవర్, నివాసం: ఇంటి నెంబర్: 16-10-1279, శివనగర్, వరంగల్, వరంగల్ జిల్లా.. వాస్తవ్యులు గారి పేరు మీద నమోదు కాబడి ఉన్న సదరు ఆస్తిని విక్రయించుటకు తమకు అధికారములు కలవని నా క్లయింటును విశ్వసింపజేయగా నా క్లయింటు విశ్వసించి సదరు షెడ్యూలు దాఖల గల ఆస్తిని కొనుగోలు చేయుటకు విక్రయ ఒప్పందము కుదుర్చుకొనియున్నారు. కావున నా క్లయింటు సదరు విషయంను విశ్వసించి, సదరు ఆస్తికి పూర్తి క్రయధనము చెల్లించి సదరు షెడ్యూలు గల ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొని స్వాధీన పరుచుకొనుటకు సంసిద్ధులై ఉన్నారు. కావున ఇట్టి ప్రకటనలో చూపబడిన షెడ్యూలు దాఖల ఆస్తిపై ఎవరికైనను ఎటువంటి లావాదేవీలున్నను, హక్కు అధికారములు, ఋణ తాకట్టులుగాని, అభ్యంతరములుగాని ఉన్నచో ఈ ప్రకటన తేది నుండి (7) దినములలోగా ఆధారపూరిత సాక్ష్యములతో వ్రాతపూర్వకంగా ఈ దిగువ చిరునామాకు తెలియజేయగలరు. గడువు ముగిసిన పిదప వచ్చునటువంటి అభ్యంతరములు చెల్లనేరనివిగా పరిగణించబడును, మరియు షెడ్యూలు గల ఆస్తిపై ఎటువంటి అభ్యంతరములు, ఆటంకములు లేవని నా క్లయింటు భావించి సదరు ఆస్తి యొక్క రిజిస్ట్రేషన్ వ్యవహారములు పూర్తిచేసుకొనగలరు. లోగడ వ్యవహారములకు మరియు నష్టపరిహారములకు నా క్లయింటు ఏ మాత్రము బాధ్యులు కారు.
షెడ్యూలు దాఖల ఆస్తి హద్దులు : ఇల్లు యొక్క ఇంటి నెంబర్: 16-10-1279, విస్తీర్ణం: 70-00 చదరపు గజాలు గల భూమి శివనగర్, వరంగల్, వరంగల్ జిల్లా యందు గల దాని హద్దులు: తూర్పు : ఇతరుల ఇల్లు, పడమర : 30-0", ఉత్తరం : N. హరినాథ్ గారి ఇంటి నెంబర్:16-10-1281/A, దక్షిణం : R. సుగుణమ్మ గారి ఇ.నెం.: 16-10-1278/1.
Dt: 17-04-2026
ఇట్లు సి.హెచ్. ఆగా రెడ్డి
అడ్వకేట్-నోటరీ
NPDCL ఎదురుగా, నక్కలగుట్ట, హన్మకొండ, హనుమకొండ జిల్లా.
ఫోన్ నెంబర్: 9490380382

## ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే




**నేరడిగొండ, ఏప్రిల్ 20: (ప్రజాజ్యోతి) :** అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు అందేలా కృషి చేస్తానని బోథ్ నియోజకవర్గ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పేర్కొన్నారు. సోమవారం నేరడిగొండ మండలంలోని బుద్ధికొండ గ్రామంలో గొల్ల నారాయణ నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, రిబ్బన్ కట్ చేసి ఇంటిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గంలో గృహనిర్మాణాలను వేగవంతం చేయాలని, లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. రెండవ విడత హామీ:మొదటి విడతలో మిగిలిపోయిన అర్హులందరికీ రెండవ విడతలో ఇళ్లు మంజూరయ్యేలా ప్రత్యేక చొరవ తీసుకుంటామన్నారు. అధికారులకు సూచన:మండలంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ప్రజా సంక్షేమమే ధ్యేయం: పేదల సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలో చాప కింది నీరులా జాగృతి పార్టీ కల్వకుంట్లకవిత పాగా

- బోథ్ మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు చేరికతో షురూ
- అధికార, ప్రతిపక్ష పార్టీలో దడ దడ



**ఖానాపూర్ ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి) :** ఉమ్మడి అదిలాబాద్ జిల్లా గిరిజన జిల్లాలో పార్టీ ఆవిర్భాగం కాకముందే బిఆర్ఎస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కూతురు కల్వకుంట్ల కవిత చాప కింద నీరుల ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పాగా వేస్తున్నట్లు కనిపిస్తోంది ఈ మేరకు ఆదివారం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని బోత్ గిరిజన నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి ఈనెల 25న ఆవిర్భావం కానున్న కల్వకుంట్ల కవిత జన జాగృతి పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించడం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో అధికార కాంగ్రెస్ ప్రతిపక్ష బి ఆర్ఎస్ బిజెపి పార్టీ శ్రేణులు ధడ లేపుతోంది ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని సింగరేణి ప్రాంతంలోని మంచిర్యాల జిల్లాలో పట్టున్న కవిత మొత్తం ఉమ్మడి జిల్లా లోని ఆసిఫాబాద్ నిర్మల్ ఆదిలాబాద్ జిల్లాల్లో కవిత పార్టీలో చేరేందుకు మాజీ ఎమ్మెల్యేలు సీనియర్ వివిధ పార్టీలకు చెందిన నాయకులు తయారు అవుతున్నట్లు తెలుస్తోంది ఈ మేరకు మాజీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అప్పటి టిఆర్ఎస్ ఇప్పటి బి ఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు లోక భూమారెడ్డి సైతం కవిత పార్టీ తీర్థం పుచ్చుకునేటట్లు తెలుస్తోంది ఇటీవల కేంద్రంలో 33% మహిళా బిల్లు వీగిపోవడం కల్వకుంట్ల కవిత స్వతంత్రంగా పార్టీ పెట్టడంతో తెలంగాణ రాష్ట్రంలోని మహిళా మణులు సైతం పార్టీలో చేరేందుకు పూనుకున్నట్లు తెలిసింది ఈ మేరకు ఉమ్మడి జిల్లాలోని పలు జిల్లాల్లో గల మాజీ జిల్లా పరిషత్ చైర్మన్లు మాజీ మహిళా ఎమ్మెల్యేలు సైతం క్యూ కట్టనట్లు తెలిసింది 2014, 2019 లోను రెండుసార్లు వరుసగా టిఆర్ఎస్ పార్టీ నుంచి ఎమ్మెల్యేగా ఇటీవల చేరిన రాథోడ్ బాపురావు గెలిచారు మహిళల్లో ఇప్పటికే ఖానాపూర్ నియోజకవర్గానికి చెందిన మాజీ జెడ్పిటిసి భుక్యా జానకి, రెండుసార్లు వరుసగా గెలిచిన మాజీ ఎమ్మెల్యే అజ్మీర రేఖ నాయక్ సైతం చేరుతున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి ఈ ప్రాంతంలోని వివిధ రంగాల్లో హైదరాబాద్ ప్రాంతంలో పనిచేస్తున్న యువతీ యువకులు సైతం కవిత పెట్టనున్న పార్టీలో చేరేందుకు సుముకత చూపుతున్నట్లు పరిశీలకులు భావిస్తున్నారు ఏది ఏమైనా పార్టీ పెట్టకముందే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుండి చేరికలు జరగడం పట్ల కల్వకుంట్ల కవిత సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు తెలిసింది రానున్న రోజుల్లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో చేరికలపై చెక్ పెట్టనున్నారా? లేక తమ తమ పార్టీని ఎలా బలోపేతం చేయనున్నారో నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడమ బొజ్జు పటేల్, బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు రతీష్ రాథోడ్,టిఆర్ఎస్ నాయకులు రామ్ కిషన్ రెడ్డిలు ఎలాంటి చర్యలు తీసుకోనున్నారు వేచి చూడాల్సిందే

## నేలమ్మ తల్లికి తొలి పూజ




**బాసర ఏప్రిల్ 20 (ప్రజాజ్యోతి) :** బాసర మండల కేంద్రంలో సోమవారం నేలమ్మ తల్లికి తొలి పూజ నిర్వహించారు రైతన్నలు భూతల్లిని తమ తల్లిగా భావించి ప్రతి సంవత్సరం ఉగాది అనంతరం అక్షయ తృతీయ రోజున నేల్లమ్మ తల్లికి తొలి పూజలు నిర్వహిస్తారు ఈ పూజను రై తులు పిల్లాపాపలతో ఘనంగా నిర్వహించుకుంటారు తమ పంట పొలాలకు వెళ్లి భూతల్లికి పూజలు నిర్వహించి తమ పంట పొలాలలో భోజనాలు చేసి ఆనందంగా గడుపుతారు తమ పంటలు సమృద్ధిగా పండాలని భూతల్లికి పూజలు చేసి తమ మొక్కులను తీర్చుకుంటారు.

## ఎగ్ బాల్ పూర్‌లో చలివేంద్రం ప్రారంభం



**ఖానాపూర్ ఏప్రిల్ 20(ప్రజాజ్యోతి) :** వేసవి కాలంలో ప్రజలకు చల్లటి త్రాగునీరు అందించేందుకు జిల్లా కలెక్టర్ ఆదేశం తోఖానాపూర్‌లోని ఇక్బాల్ పూర్ గ్రామపంచాయతీలో సోమవారం మండల ప్రత్యేక అధికారి సిపిఓ జీవరత్నం సార్ ఎంపీడీవో, రాథోడ్ రాధా ఎంపీఓ చిట్యాల రత్నాకర్ రావు పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్, ఉప సర్పంచ్, సమక్షంలో చలివేంద్రాన్ని ప్రారంభించారు వేసవి తాపాన్ని తీర్చేందుకు చలివేంద్రాన్ని ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు.

### సింగరేణి కార్మికుల ప్రధాన సమస్యలను

# తెలంగాణ ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాము

ఐఎన్ టి యూ సి కేంద్ర సీనియర్ ఉపాధ్యక్షులు జెట్టి శంకర్రావు





**మంచిర్యాల, 20, ఏప్రిల్ (ప్రజా జ్యోతి) :** సింగరేణి కార్మికులు అలాగే కాంట్రాక్ట్ కార్మికులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మంత్రులు, ప్రధాన కార్యదర్శులు మరియు సింగరేణి సంస్థ యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లినట్లు ఐఎన్టియుసి కేంద్ర సీనియర్ ఉపాధ్యక్షులు జెట్టి శంకర్రావు తెలిపారు. ఐఎన్ టి యూ సి సెక్రటరీ జనరల్, తెలంగాణ రాష్ట్ర మినిమమ్ వేజెస్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ డా. బి. జనక్ ప్రసాద్ నాయకత్వంలో, కేంద్ర సీనియర్ ఉపాధ్యక్షులు, కోర్ కమిటీ సభ్యులతో కూడిన బృందం ఈ నెల 16, 17, 18 తేదీలలో తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో పలు మంత్రులు, ఉన్నతాధికా రులతో సమావేశమై కార్మిక సమస్యలపై విస్తృతంగా చర్చలు జరిపామని తెలిపారు. ఈ సందర్భంగా జెట్టి శంకర్రావు మాట్లాడుతూ, సింగరేణి యాజమాన్యం ఇటీవల తీసుకున్న కొన్ని నిర్ణయాల వల్ల ఐఎన్ టి యూ సి యూనియన్ అలాగే కాంగ్రెస్ పార్టీపై విమర్శలు వచ్చాయని తెలిపారు. గత ఎన్నికల్లో సింగరేణి కార్మిక వర్గం, ప్రజలు కాంగ్రెస్ పార్టీపై విశ్వాసంతో, ఐఎన్ టి యూ సి యూనియన్‌పై భరసాతో 12 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలను, 3 పార్లమెంట్ అభ్యర్థులను, మున్సిపల్ మరియు సర్పంచ్ అభ్యర్థు లను భారీ మెజారిటీ తో గెలిపించారని, ఆ విశ్వాసాన్ని ప్రభుత్వం నిలబెట్టుకోవాలని మంత్రులకు విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కార్మికుల ప్రధాన డిమాండ్లను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. కార్పొరేట్ మెడికల్ బోర్డు తక్షణమే నిర్వహించి 95 శాతం కార్మికులకు మెడికల్ మూల్యాంకనం పూర్తి చేయాలని, ఇంటర్వ్యూలు, మెడికల్ పూర్తి చేసుకున్న సుమారు 400 మంది డిపెండెంట్స్‌కు వెంటనే ఉద్యోగ నియామకాలు ఇవ్వాలని కోరారు. మారు పేర్లకు సంబంధించిన విజిలెన్స్, కోర్టు కేసులను త్వరితగతిన పరిష్కరించి వారికి ఉద్యోగాలు కల్పించాలని, నూతన గనులను ప్రారంభించి ఉద్యోగావకాశాలు పెంచాలని, సంస్థ భవిష్యత్‌కు తోడ్పడాలని పేర్కొన్నారు. అలవెన్సులపై కార్మికులు చెల్లిస్తున్న ఆదాయ పన్నును కార్మికులకు తిరిగి చెల్లించా లని, కార్మికుల సొంత ఇంటి పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా మెరుగైన కేడర్ పథకం, ప్రోత్సాహకాలు వంటి ఆర్థిక అంశాలను పరిష్కరిం చాలని, కాంట్రాక్ట్ కార్మికుల కోసం ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేసి వేతన పెంపు, విద్య, వైద్యం, నివాస సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ అన్ని అంశాలపై మంత్రులు మరియు సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌కు వినతిపత్రాలు సమర్పించినట్లు తెలిపారు. సమస్యలు తక్షణమే పరిష్కరించకపోతే, ఐఎన్ టి యూ సి ఆధ్వర్యంలో అన్ని వర్గాల కార్మికులను కలుపుకొని తీవ్ర ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఐఎన్ టి యూ సి జాతీయ అధ్యక్షుడు డా. జి. సంజీవరెడ్డి మార్గదర్శకత్వంలో, డా. బి. జనక్ ప్రసాద్ నాయకత్వంలో అన్ని యూనియన్లను సమన్వయం చేస్తూ సమిష్టి పోరాటాలకు సిద్ధమవు తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎన్ టి యూ సి కేంద్ర సీనియర్ ఉపాధ్యక్షులు ఎస్. నరసింహారెడ్డి, పి. ధర్మపురి, సి. త్యాగరాజన్, కాంపల్లి సమ్మయ్య పాల్గొన్నారు.




# ప్రగతి స్టేడియం పిలుస్తోంది రా

- శ్రీరాంపూర్ ప్రగతి స్టేడియంలో కన్నుల పండుగగా ఆత్మీయ సమ్మేళనం
- ఘనంగా క్రీడాకారులు, అధికారులు, కళాకారుల మహా ఆత్మీయ సమ్మేళనం
- 300 మంది కార్మిక క్రీడాకారులు, కళాకారుల క్రీడా సంబుర ర్యాలీ
- 34 సంవత్సరాల అనుబంధాలను నెమరువేసుకున్న క్రీడాకారులు, కళాకారులు
- మనసంతా సంతోషం, మదినిండా ఆనందంలో ఆత్మీయ సమ్మేళనం
- మధుర స్మృతులు గుర్తు చేసుకోవడం మరుపురానిది
- శ్రీరాంపూర్ ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్





**మంచిర్యాల, ఏప్రిల్ 20 (ప్రజాజ్యోతి) :** శ్రీరాంపూర్ ప్రగతి స్టేడియంలో ఆదివారం రాత్రి నిర్వహించిన కార్మికులు, క్రీడాకారులు, అధికారులు, కళాకారుల మహా ఆత్మీయ సమ్మేళనం కన్నుల పండుగగా జరిగింది. "ప్రగతి స్టేడియం పిలుస్తోంది రా" అనే శీర్షికతో, "శ్రమయేవ జయతే" నినాదంతో 34 సంవత్సరాల అనుబంధం కలిగిన వారు ఒకేచోట చేరి మధుర స్మృతులను నెమరువేసుకున్నారు. మూడు దశాబ్దాల క్రితం కలిసిన స్నేహితులు ఒకరినొకరు పలకరించుకుంటూ పులకరించిపోయారు. కార్యక్రమాన్ని శ్రీరాంపూర్ జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు కార్మిక విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి ప్రారంభించారు. అనంతరం సుమారు 300 మంది కార్మిక క్రీడాకారులు, అధికారులు, కళాకారులు పాల్గొన్న క్రీడా ర్యాలీ ఘనంగా నిర్వహించారు. శోభాయాత్రగా ప్రగతి మైదానానికి చేరుకున్న వారంతా ఉత్సాహభరిత వాతావరణాన్ని సృష్టించారు. స్టేడియంలో క్రీడా లోగో ఆవిష్కరణ, జ్యోతి ప్రజ్వలనం, సావెనీర్ విడుదల కార్యక్రమాలు నిర్వహించారు. మునిగంటి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమ్మేళనంలో కోఆర్డినేటర్ గూడూరి యాదిరెడ్డి, ఉపాధ్యక్షులు కేతిరెడ్డి సురేందర్‌రెడ్డి, కో-కన్వీనర్ ఇసంపెల్లి రామచందర్, గోవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏఐటీయూసీ నాయకులు, అధికారులు, రిటైర్డ్ జీఎంలు, క్రీడా ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జీఎం శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రగతి స్టేడియంతో అనుబంధం ఉన్న క్రీడాకారులు, కళాకారులు, అధికారులు 34 సంవత్సరాల తర్వాత ఒకేచోట కలుసుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. సింగరేణిలో ఇలాంటి ఆత్మీయ సమ్మేళనం జరగడం ఇదే మొదటిసారి అని, అది కూడా ప్రగతి



స్టేడియం వేదికగా జరగడం గర్వకారణమని తెలిపారు. 7 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ప్రగతి స్టేడియం గత మూడు దశాబ్దాలుగా జిల్లా, రాష్ట్ర, జాతీయ, కోల్ ఇండియా స్థాయి క్రీడా పోటీలకు వేదికగా నిలిచి వేలాది మంది క్రీడాకారులను తీర్చిదిద్దిందని చెప్పారు. అనేక మంది ఉన్నత స్థానాలకు చేరుకొని మంచి ఉద్యోగాలు సాధించారని పేర్కొన్నారు. సింగరేణి సంస్థ తెలంగాణ అభివృద్ధికి కీలక పాత్ర పోషిస్తోందన్నారు. ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య మాట్లాడుతూ, సింగరేణి వ్యాప్తంగా ఉన్న క్రీడా ప్రాంగణాలను సంరక్షించాలని, పూర్వ తరం కార్మికులు కష్టపడి ఎన్నో మెడల్స్ సాధించారని గుర్తు చేశారు. నేటి తరం యువ కార్మికులు కూడా తమకు ఇష్టమైన క్రీడల్లో రాణించి సింగరేణికి పేరు తీసుకురావాలని కోరారు. జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, క్రీడాకారుల శిక్షణ కోసం సింగరేణి నిధులతో స్పోర్ట్స్ కళాశాలలు ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం కార్మిక క్రీడాకారులు, కళాకారులు, అధికారులను శాలువాలతో సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. విద్యార్థులు, సింగరేణి కళాకారులు అందించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. చివరగా 'అలాయ్-బలాయ్' కార్యక్రమంలో భాగంగా అందరూ పరస్పరం జ్ఞాపకాలు పంచుకుంటూ సహపంక్తి భోజనంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రగోత్తమ రెడ్డి, బాజీ సైదా, సిక్కం శ్యాంసుందర్, భానుప్రకాశ్, అరుణ్, భూపతి రవికుమార్, రాళ్లబండి రాజన్న, దమ్మాల శ్రీనివాస్, కార్తీక్, బాబూరావు, తోట సురేష్, మల్లెత్తుల శ్రీనివాస్, కాసం సతీష్, రాజేశ్వరరావు, ఎద్దు సదయ్య, సకినాల నర్సయ్య, గజ్జెల్లి రాజలింగు, కృష్ణారెడ్డి, శేషగిరిరావు, రేగల్ల ఉపేందర్, ఎం. రవి, మైసూర్, పాదం రవీందర్, మార్కండేయ, గద్దెల బానయ్య పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి ప్రభుత్వం మహిళా బిల్లును వ్యతిరేకించడం వల్ల తెలంగాణలో ఎంతోమంది మహిళలు ఎమ్మెల్యేలుగా, ఎంపీగా అయ్యే అవకాశం కోల్పోయారు




బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు వెరబెల్లి రఘునాథ్

**మంచిర్యాల, 20, ఏప్రిల్ (ప్రజా జ్యోతి) :** రేవంత్ రెడ్డి ప్రభుత్వం మహిళా బిల్లును వ్యతిరేకించడం వల్ల తెలంగాణలో మహిళలకు పెద్ద నష్టం జరిగిందని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు వెరబెల్లి రఘునాథ్ ఆరోపించారు. ఈ బిల్లు అమలైతే అనేక మంది మహిళలు ఎమ్మెల్యేలుగా, ఎంపీలుగా అయ్యే అవకాశం ఉండేదని తెలిపారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం చట్టసభలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే ఉద్దేశంతో "నారీ శక్తి వందన్" పేరిట తీసుకువచ్చిన మహిళా రిజర్వేషన్ బిల్లును కాంగ్రెస్ పార్టీ మరియు దాని మిత్రపక్షాలు అడ్డుకోవడాన్ని ఖండిస్తూ ఆయన సోమవారం మీడియా సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ, ఎన్నికలకు ముందు మహిళలకు అనేక హామీలు ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి వాటిని నెరవేర్చలేదని విమర్శించారు. ఇప్పుడు కేంద్రం మహిళలకు రిజర్వేషన్లు కల్పించేందుకు ప్రయత్నిస్తే అడ్డుకోవడం తగదన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు 1996 నుంచి పలుమార్లు పార్లమెంటులో ప్రవేశపెట్టినా ప్రతిసారి కాంగ్రెస్ పార్టీ మరియు మిత్రపక్షాలు అడ్డుకున్నాయన్నారు. మహిళలకు రాజకీయాల్లో ప్రాధాన్యం పెరుగుతుందనే భయంతోనే ఈ బిల్లును వ్యతిరేకిస్తున్నారని విమర్శించారు. డీలిమిటేషన్ అంశంపై మాట్లాడుతూ, గతంలో ఉత్తర భారతదేశానికి ఎక్కువ సీట్లు పెరిగాయని, దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరిగిందని తెలిపారు. అన్ని రాష్ట్రాలకు సమన్యాయం జరగాలనే ఉద్దేశంతో కేంద్రం తీసుకొచ్చిన విధానాన్ని కాంగ్రెస్ వ్యతిరే కించడం సరైంది కాదన్నారు. ఈ బిల్లును అడ్డుకున్న కాంగ్రెస్ పార్టీకి రాబోయే ఎన్నికల్లో మహిళలు తగిన గుణపాఠం చెబుతారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ బీజేపీ ఫ్లోర్ లీడర్ ముకేష్ గౌడ్, కార్పొరేటర్ అనిత, బీజేపీ నాయకులు వెంకటేశ్వరరావు, కృష్ణమూర్తి, వెంకటకృష్ణ, ఆంజనేయులు, స్వాతి, సుజాత, స్వప్న, రజిత, సరుతారెడ్డి, జయరాం రావు, రాజు కుమార్, స్వామి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ టీచర్లకు సెల్ ఫోన్లు పంపిణీ



**జన్నారం, ఏప్రిల్ 20 (ప్రజాజ్యోతి) :** జన్నారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం రోజున ప్రభుత్వం పంపిణీ చేసిన సెల్ ఫోన్లను ఐసిడిఎస్ సిడిపిఓ రేష్మ మరియు కాంగ్రెస్ నాయకులు అంగన్వాడీ టీచర్లకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడి టీచర్లు రోజువారి విధులను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ టీచర్లకు ఈ సెల్ఫోన్లను అందజేసిందని తెలిపారు. పిల్లల హాజరు, పోషణ కార్యక్రమాలు, గర్భిణీ స్త్రీల వివరాలు వంటి సమాచారాన్ని సకాలంలో నమోదు చేసి ప్రభుత్వానికి చేరవేయడానికి ఈ సెల్ ఫోన్లు ఉపయోగపడతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ బక్కయ్య, ఎంపీడీవో ఉమర్ షరీఫ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముజాఫర్ అలీఖాన్, ప్రధాన కార్యదర్శి మాణిక్యం, మార్కెట్ చైర్మన్ వైస్ చైర్మన్లు దుర్గం లక్ష్మీనారాయణ, సయ్యద్ ఫసివుల్లా, నాయకులు సయ్యద్ ఇసాక్, గుర్రం మోహన్ రెడ్డి, జక్కు భూమేష్, ముత్యం సతీష్, నందు నాయక్, శంకరయ్య, ఇందయ్య, షాకీర్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల సొంతింటి కల సాకారం వైభవంగా ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు



**సోనాల మండలం. ఏప్రిల్, 20 (ప్రజాజ్యోతి) :** బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ సోనాల మండలంలోని సాకేరా గ్రామాన్ని నేడు సందర్శించారు గ్రామస్తుల ఆహ్వానం మేరకు గ్రామానికి వచ్చిన ఆయన, మహిళలతో కలిసి వారి పలు సమస్యలను తెలుసుకున్నారు. ముఖ్యంగా తాగునీరు, గృహ నిర్మాణానికి సంబంధించిన ఇబ్బందులను మహిళలు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ, గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకోవడానికే వచ్చానని. ముఖ్యంగా సమస్యలు త్వరితగతిన పరిష్కారం కావాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని, ప్రతి కుటుంబానికి న్యాయం జరిగేలా కృషి చేస్తామని తెలిపారు. అనంతరం గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఇళ్ల నిర్మాణం ద్వారా పేదలకు గౌరవప్రదమైన జీవనం కల్పించడం ముఖ్యమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రికెట్ టౌర్నమెంటును ప్రారంభించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



**సోనాల మండలం. ఏప్రిల్, 20 (ప్రజాజ్యోతి) :** సోనాల మండల కేంద్రంలో తుల శ్రీనివాస్ వెల్ఫర్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టౌర్నమెంటు ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయి ప్రారంభించారు. ఈ సందర్భంగా బ్యాట్ పట్టి - సిక్స్ కొట్టి ఎమ్మెల్యే టౌర్నమెంటును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ... ఎండలను దృష్టిలో పెట్టుకొని క్రీడలు ఆడాలని సూచించారు. ఎండ తీవ్రత జాగ్రత్తలు ప్రతీ ఒక్కరు పాటించాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్ గార్లతో పాటు మండల సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బొరిగాంలో ఉపాధి హామీ పనుల పరిశీలన

- కూలీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్



**నేరడిగొండ, ఏప్రిల్ 20 (ప్రజాజ్యోతి) :** మండలంలోని బొరిగాం గ్రామంలో సోమవారం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామ పరిధిలో కొనసాగుతున్న పనులను పర్యవేక్షించిన అధికారులు, మస్టర్ రోల్స్‌ను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. పనుల నాణ్యత, కూలీల హాజరు శాతం మరియు పని పురోగతిని పరిశీలించి, క్షేత్రస్థాయి సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. పనులన్నీ ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఉండాలని, అర్హులైన ప్రతి కూలీకి ఉపాధి కల్పించాలని ఆదేశించారు. పనుల అమలులో పూర్తి పారదర్శకత పాటించాలని, కూలీలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

**అనంతరం కూలీలు తమ గోడును అధికారుల ముందు వెళ్లబోసుకున్నారు. ప్రధానంగా :** నీడ, నీటి వసతి:ఎండలు తీవ్రంగా ఉన్నందున పని ప్రదేశాల్లో చలువ పందిళ్లు, తాగునీటి సౌకర్యం కల్పించాలి. గత కొన్ని వారాలుగా ఆగిపోయిన వేతనాలను వెంటనే విడుదల చేయాలి. నిత్యావసర ధరలకు అనుగుణంగా రోజువారీ కూలీ రేటును పెంచాలి. కూలీల విన్నపాలపై అధికారులు సానుకూలంగా స్పందించారు. పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాల ఏర్పాటుకు తక్షణ చర్యలు తీసుకుంటామని, పెండింగ్ వేతనాల అంశాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ వసంతరావు, ఫీల్డ్ అసిస్టెంట్ విజయ్ కుమార్, ఈసీ కరీం, టీఏ లక్ష్మణ్, గ్రామస్తులు రాథోడ్ లాలాసింగ్, గులాబ్ సింగ్, జాదవ్ నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## మూఢనమ్మకాల నిర్మూలనకు బసవేశ్వర బోధనలు మార్గదర్శకం: కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 20 (ప్రజాజ్యోతి): సమాజంలో మూఢనమ్మకాలు బలంగా ఉన్న పూర్వపు కాలంలో తన బోధనల ద్వారా ప్రజలను మూఢాచారాల నుంచి దూరం చేసిన మహనీయుడు మహాత్మా బసవేశ్వర అని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పేర్కొన్నారు. సోమవారం మహాత్మా బసవేశ్వర 893వ జయంతి వేడుకలను జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో ఘనంగా నిర్వహించారు.



ఈ సందర్భంగా బసవేశ్వర చిత్రపటానికి కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో కుల, వర్ణ, లింగ వివక్షలకు వ్యతిరేకంగా బసవేశ్వరుడు పోరాడారని గుర్తు చేశారు. లింగవివక్షను సమూలంగా వ్యతిరేకించిన అభ్యుదయవాది అని కొనియాడారు. లింగాయత ధర్మాన్ని స్థాపించి, చిన్న వయసులోనే శివపురాణ గాథలను అవగతం చేసుకున్న మహనీయుడని తెలిపారు. సమానత్వాన్ని బోధించిన మహాత్ముడి జయంతిని ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ యాదయ్య, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, బీసీ సంక్షేమ శాఖ అధికారి ముజాహిద్, డీవైఎస్‌వో సుధీర్ రెడ్డి, లింగాయతుల సంఘం నాయకులు, వీరశైవ మహాసభ ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## వృద్ధులకు అండగా నిలవడం మన కర్తవ్యం: నందిమల్ల అశోక్

వనపర్తి, ఏప్రిల్ 20 (ప్రజాజ్యోతి): వృద్ధులకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని భారాస జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ అన్నారు. సామాజిక సేవ ద్వారా ఆత్మసంతృప్తి లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో చౌడేశ్వరి మాత వృద్ధాశ్రమానికి రెండు క్వింటాళ్ల బియ్యం వితరణ చేశారు. నిరంజన్ రెడ్డి తరపున ఈ బియ్యాన్ని నందిమల్ల అశోక్ ఆశ్రమ నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ... మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి గతంలో కూడా ఐదేళ్ల పాటు వృద్ధాశ్రమానికి అల్పాహారం, భోజన సదుపాయాలను



కల్పించారని గుర్తు చేశారు. ఇటీవల ఆశ్రమ నిర్వాహకుడు ఎస్ రాము సహాయం కోరగా స్పందించిన నిరంజన్ రెడ్డి మరోసారి రెండు క్వింటాళ్ల బియ్యం అందించడంతో పాటు భవిష్యత్తులో కూడా అవసరమైన సహాయం అందిస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గంధం పరంజ్యోతి, సూర్యవంశం గిరి, స్టార్ రహీమ్, సునీల్ వాల్మీకి, గౌడ్ నాయక్, కృష్ణయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో మెరిసిన స్కాలర్స్

- విద్యార్థులను అభినందించిన మంత్రి జూపల్లి

వనపర్తి, ఏప్రిల్ 20 (ప్రజాజ్యోతి): ఇటీవల విడుదలైన ఐపీఈ –2026 ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాల్లో రాష్ట్ర స్థాయి మార్కులు సాధించిన వనపర్తి పట్టణంలోని స్కాలర్స్ జూనియర్ కళాశాల విద్యార్థులను తెలంగాణ రాష్ట్ర టూరిజం, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావ్ సోమవారం శాలువాలు కప్పి అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. విద్యార్థులు రాబోయే మెడికల్, ఇంజనీరింగ్, అగ్రికల్చర్ తదితర ప్రవేశ పరీక్షల్లో కూడా శ్రద్ధగా చదివి మంచి ర్యాంకులు సాధించాలని సూచించారు. తల్లిదండ్రులు, గురువులు, స్వగ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ద్వితీయ సంవత్సరం బైపీసీ విభాగంలో బి. మహాలక్ష్మి (993), అలీషా సాజీ (992), సుస్మిత (991), బాంధవి (990) మార్కులు సాధించగా, ఎంపీసీ విభాగంలో కె. నర్మద (992), కె. శిరిష (991) ప్రతిభ కనబర్చారు. ప్రథమ




సంవత్సరం బైపీసీ విభాగంలో డి. పల్లవి, నిమ్రా అఫ్రిన్ (437), బి. అక్షయలక్ష్మి (436), భవ్య శ్రీ, కె. యామిని, సాత్విక, కె. రాజేష్ (434) మార్కులు సాధించారు. ఎంపీసీ విభాగంలో ఎ. బన్ని (463), జి. హర్షిత, శ్రీవర్షిని (462), దివ్యశ్రీ (460) ప్రతిభ చూపగా, సిఈసీ విభాగంలో ముస్కాన్ (406) మార్కులు సాధించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు డా. పి. జగదీశ్వర్, డా. జి. వరప్రసాద రావు, డా. బి. నాగేశ్వరరెడ్డి, డా. ఎల్. సత్యనారాయణరెడ్డి, ప్రిన్సిపాళ్లు ఎ. శ్రీధర్, బి. మధుసూదన్ గుప్త, జిల్లా గ్రంథాలయ చైర్మన్ గోవర్ధన్ సాగర్, కొల్లాపూర్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ రహీం పాషా తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి గ్రామంలో ఘనంగా బసవ జయంతి వేడుకలు

మల్దకల్ ఏప్రిల్ 20(ప్రజా జ్యోతి):జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం పెద్దపల్లి గ్రామంలో బసవ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బసవేశ్వరుడి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి శుభాకాంక్షలు తెలిపారు. "పనే దైవం"అనే సందేశాన్ని బసవేశ్వరుడు ఇచ్చారని,ఆయన సేవలు మరపురానివని వక్తలు పేర్కొన్నారు.అలాగే"శివుడు ఒక్కడే,అన్ని కులమతాలు ఒక్కటే"అనే సమానత్వ భావనను ప్రచారం చేసిన మహనీయుడు బసవేశ్వరుడేనని గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వేణుగోపాల్‌తో పాటు వీరశై లింగాయితులు రమేశ్వరయ్య, పంపయ్య,రాజశేఖర్,రమేష్, నాగశివుడు,జగదీశ్,చంద్రన్న,నగేష్, విశ్వనాధ్,మునీంద్ర,వీరేష్,వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.గ్రామస్తులు శివన్న,నర్సింహ,అంజి, ప్రభాకర్ తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## గ్రీవెన్స్ డేలో వచ్చిన ఫిర్యాదులకు తక్షణ పరిష్కారం:జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు

గద్వాల ఏప్రిల్ 20(ప్రజా జ్యోతి ప్రతినిధి): బాధితుల సమస్యల పట్ల బాధ్యతగా వ్యవహరించి,వాటిని సత్వరమే పరిష్కరించాలని జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు అధికారులను ఆదేశించారు.సోమవారం పోలీసు ముఖ్య కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు తమ ఫిర్యాదులను నేరుగా ఎస్పీకి సమర్పించారు.వారి సమస్యలను శ్రద్ధగా విన్న ఎస్పీ,సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ ద్వారా వెంటనే ఆదేశాలు జారీ చేసి,సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.సోమవారం అందిన ఫిర్యాదుల్లో పొలాలకు సంబంధించినవి 7,గొడవలకు సంబంధించినది1,ప్లాట్ సమస్యలకు సంబంధించినవి 3, ఇతర విషయాలకు సంబంధించినవి 3 ఉండగా,మొత్తం 14 ఫిర్యాదులు నమోదయ్యాయి.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ,ప్రజలకు పోలీస్ సేవలను మరింత చేరువ చేయడమే లక్ష్యమని తెలిపారు.పోలీస్ స్టేషన్లకు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి,వారి వినతులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట



ప్రకారం న్యాయం చేయాలని అధికారులకు సూచించారు.దీనివల్ల ప్రజల్లో పోలీస్ శాఖపై నమ్మకం పెరుగుతుందని పేర్కొన్నారు. గ్రీవెన్స్ డేలో వచ్చిన ఫిర్యాదులను ఆన్‌లైన్‌లో నమోదు చేసి,వాటి పరిష్కార స్థితిని నిరంతరం సమీక్షిస్తూ ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గద్వాల,శాంతినగర్,అలంపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్లు టి.శ్రీను, శంకర్,ప్రదీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మక్తల్ మున్సిపాలిటీ ఆరో వార్డులో బిజెపి గెలుపు

మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి): మక్తల్ మున్సిపాలిటీలోని ఆరవ వార్డు ఉప ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి ఎరుకలి సత్యమ్మ కాంగ్రెస్ అభ్యర్థి ఎరుకలి మారెప్ప పై 37 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. ఇటీవల ఏప్రిల్ 18న తిరిగి నిర్వహించేందుకు తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయగా శనివారం పోలింగ్ నిర్వహించగా సోమవారం జరిగిన కౌంటింగ్‌లో బిజెపి అభ్యర్థి సత్యమ్మ 37 ఓట్లతో కాంగ్రెస్ అభ్యర్థి పై విజయం సాధించారు. మెజార్టీతో గెలుపొందిన సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు బి.కొండయ్య బిజెపి కౌన్సిలర్లు నాయకులు కార్యకర్తలతో కలిసి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ కు పూలమాల వేసి భారీ బాణసంచా కాల్చి స్వీట్లు పంచుకుంటూ సంబరాలు జరుపుకున్నారు.






జరిగిన మున్సిపల్ ఎన్నికలకు ఒకరోజు ముందు బీజేపీ అభ్యర్థి ఎరుకలి మహాదేవప్ప ఆత్మహత్య చేసుకోవడంతో మక్తల్ మున్సిపాలిటీలో 16 వార్డులు ఉండగా 6వ వార్డు పోలింగ్ వాయిదా వేసి15 వార్డులకు ఎన్నికలు నిర్వహించారు. వాయిదా పడినటువంటి 6వ వార్డు ఎన్నికను మక్తల్ మున్సిపాలిటీలోని 6 వార్డులో మొత్తం 1453 ఓట్లు ఉండగా 1294 ఓట్లు పోలయ్యాయి. ఇందులో బిజెపికి 628 ఓట్లు రాగా కాంగ్రెస్ కు 591,టిఆర్ఎస్ కు 46 ఓట్లు పోలయ్యాయి. కాంగ్రెస్ అభ్యర్థి ఎరుకలి మారెప్ప పై బిజెపి అభ్యర్థి ఎరుకలి సత్యమ్మ 37 ఓట్ల అనంతరం శ్రీ పడమటి ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రాజశేఖర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి బలరాం రెడ్డి, చందాపూర్ బిజెపి నాయకులు రాములు, బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజావాణి పెండింగ్ ఫైళ్లపై కఠిన వైఖరి

- గైర్హాజరైన అధికారులకు షోకాజ్ నోటీసులు
- 126 వినతుల స్వీకరణ

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి బ్యూరో): ప్రజావాణిలో అర్జిదారుల నుండి స్వీకరించిన దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా సి.యం ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను ఎట్టి పరిస్థితుల్లో పెండింగ్‌లో ఉంచకూడదని, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ హరిప్రియతో కలిసి అర్జిదారుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా అర్జిదారుల సమస్యలను సావధానంగా విన్న కలెక్టర్, వాటి పరిష్కారానికి జిల్లా యంత్రాంగం తప్పకుండా చర్యలు తీసుకుంటుందని భరోసా ఇచ్చారు.

అనంతరం జిల్లా అధికారుల సమావేశంలో మాట్లాడుతూ, జడ్చర్ల మున్సిపాలిటీ, భూ సర్వే & ల్యాండ్ రికార్డ్స్ శాఖ, బీసీ సంక్షేమ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ తదితర శాఖల వద్ద పెండింగ్‌లో ఉన్న సి.యం ప్రజావాణి ఫైళ్లను ప్రస్తావించారు. వాటిని ఎందుకు పెండింగ్‌లో ఉంచారో సంబంధిత అధికారులను ప్రశ్నించారు. సమస్యలు ఏవైనా ఉన్నా వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హెచ్చరించారు. ప్రతి శాఖ అధికారి తప్పనిసరిగా హాజరుకావాలని, ఎవరికీ మినహాయింపు లేదని స్పష్టం చేశారు. ముందస్తు సమాచారం లేకుండా గైర్హాజరైతే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. సోమ వారం



అలాగే జిల్లాలో జరుగుతున్న జనాభా గణన ప్రక్రియను వేగవంతం చేయాలని సూచిస్తూ, అధికారులు సెన్సస్ పోర్టల్‌లో లాగిన్ అయి తమ వివరాలను నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమానికి గైర్హాజరైన అధికారుల వ్యవహారాన్ని కలెక్టర్ తీవ్రంగా పరిగణించారు. ముందస్తు సమాచారం లేకుండా హాజరు కాని అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజావాణిని నిర్లక్ష్యం చేయరాదని నిర్వహించిన ప్రజావాణిలో మున్సిపల్, జిల్లా సంక్షేమం, భూ సర్వే రికార్డులు, గృహ నిర్మాణం, రోడ్డు రవాణా, బ్యాంకింగ్, పోలీస్, విద్య, గనులు, కాలుష్య నియంత్రణ తదితర శాఖలకు సంబంధించిన మొత్తం 126 వినతులను అధికారులు నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి రామ్ రెడ్డి, జెడ్‌పి సీఈఓ, ఇన్‌చార్జ్ డీపీఓ వెంకట్ రెడ్డి, డీఆర్‌డీఓ నరసింహులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, అర్జిదారులు పాల్గొన్నారు.

## వసతి గృహాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి:జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు

గద్వాల ఏప్రిల్ 20(ప్రజా జ్యోతి ప్రతినిధి): సంక్షేమ వసతి గృహాలను సంబంధిత సిబ్బంది శుభ్రంగా ఉంచుకుంటేనే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉంటారని అదనపు కలెక్టర్ నర్సింగ్ రావు అన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఈనెల 20





నుంచి 26 వరకు సంక్షేమ వారోత్సవాల నేపథ్యంలో అదనపు కలెక్టర్ సోమవారం గద్వాలలోని బీసీ బాలికల సంక్షేమ వసతిగృహాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా వసతిగృహంలోని వంటశాలను,స్నానపు గదులు, మరుగుదొడ్లను ఆయన పరిశీలించారు.వండిన ఆహార పదార్థాలను పరిశీలించి విద్యార్థులకు ఎప్పటికప్పుడు రుచికరమైన వంటలను వండించి పెట్టాలన్నారు.వసతి గృహ వాష్రూమ్స్ ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకుంటేనే ఆరోగ్యం బాగుంటుందని పేర్కొన్నారు.అనంతరం అదనపు కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడుతూ,వారికి కల్పించిన సౌకర్యాలపై ఆరా తీశారు.ప్రస్తుతం అక్కడ కల్పించిన సౌకర్యాల పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేస్తూ అధికారులను అభినందించారు.వసతిగృహ విద్యార్థులకు ఎలాంటి సమస్యలు రాకుండా ఇలాగే ఎల్లప్పుడూ సజావుగా నిర్వహించాలని ఈ సందర్భంగా అదనపు కలెక్టరు వార్డెన్ కు,అక్కడి సిబ్బందికి సూచించారు.ఈ పర్యటనలో జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి నుషిత,వసతి గృహ వార్డెన్ ప్రమీల,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## బసవేశ్వరుడి ఆదర్శాలు సమాజానికి మార్గదర్శకం

- జయంతి వేడుకల్లో జిల్లా కలెక్టర్ సందేశం

మహబూబ్ నగర్, ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి బ్యూరో): బసవేశ్వర జయంతి సందర్భంగా మహబూబ్ నగర్ పట్టణంలోని పద్మావతి కాలనీ గ్రీన్ బెల్ట్‌లో ఉన్న బసవేశ్వరుని విగ్రహానికి సోమవారం జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా, ప్రభుత్వ విప్ స్థానిక శాసన సభ్యుడు యెన్నం శ్రీనివాస్ రెడ్డి తో కలిసి పూలమాలలు వేసి



నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు బసవేశ్వర జయంతి శుభాకాంక్షలు తెలిపారు. బసవేశ్వరుడు 12వ శతాబ్దంలో జీవించిన మహానుభావుడని, సమానత్వం, మానవత్వం, నీతి, ధర్మాలకు ప్రతీకగా నిలిచారని పేర్కొన్నారు. కుల, మత భేదాలు లేకుండా సమాజాన్ని ఒక కుటుంబంలా చూడాలనే ఆయన ఆలోచనలు నేటికీ ఎంతో అనుసరనీయమని అన్నారు. బసవేశ్వరుడు చూపిన మార్గంలో మనం అందరం కలిసి నడవాల్సిన అవసరం ఎంతైనా ఉందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుమ్మాల మమత, డిప్యూటీ మేయర్ సురేందర్ రెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం పర్సన్ ఇంచార్జీ గోనెల శ్రీనివాసులు, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ రామాంజనేయులు రెడ్డి, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.
, వీరశైవ సంఘం నేతలు,తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు దేశం పార్టీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

- 76వ జన్మదిన వేడుకలు
- తెలుగుదేశం పార్టీ నగరికల్ జిల్లా యువ నాయకులు చందన గౌడ్

కొల్లాపూర్ ఏప్రిల్ 20 ప్రజా జ్యోతి తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించిన తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు. కొల్లాపూర్ పట్టణ పరిధిలో ఉన్న ఎన్టీఆర్ చివరస్త దగ్గర ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి జన్మదిన వేడుకలను కేకుతో తెలిపిన తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, తెలుగుదేశం పార్టీ నుండి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 13వ ముఖ్యమంత్రిగా కొనసాగారు.ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 1950 సంవత్సరం ఏప్రిల్ 20వ తేదీన జన్మించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా ఉన్నప్పుడు రెండుసార్లు ముఖ్యమంత్రిగా పరిపాలన చేశారు, రెండు రాష్ట్రాలు విభజన జరిగిన తర్వాత ఏపీ నవ్యాంధ్ర రాష్ట్రంలో రెండుసార్లు ముఖ్యమంత్రిగా కొనసాగుతున్నారు.రెండు రాష్ట్రాలలో కలిపి ముఖ్యమంత్రిగా కొనసాగిన తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడికి జన్మదిన వేడుకలు తెలిపిన కొల్లాపూర్ టిడిపి నాయకులు. అనంతరం ఎన్ డి ఏ పక్షాల్లో అధిక స్థానాలు గెలుచుకున్న పార్టీ టిడిపి కావడంతో మరోసారి ఢిల్లీలో చంద్రబాబు ప్రభావం మొదలైంది. ఎన్టీఆర్ ఆయం నుంచి చంద్రబాబుకు వివిధ పార్టీలకు చెందిన జాతీయ నాయకులతో సంబంధాలు ఉండేవి, 1996 లోక్సభ ఎన్నికల్లో ఏ పార్టీకి పూర్తి మెజార్టీ రాని పరిస్థితులలో ఆయన యునైటెడ్ ఫ్రంట్ ఏర్పాటుకు అనుకూలం చూపి దానికి కన్వీనర్ గా ఎన్నికయ్యారు. దేవేగౌడ్. ఐకె. గుజ్రాల్ లను ప్రధాన మంత్రులుగా రాష్ట్రపతిగా ఈ ఎంపిక చేయడంలో ఆయన క్రియాశీలక పాత్ర నిర్వహించారు. అప్పట్లో యునైటెడ్ ఫ్రంట్ సమావేశాలకు చంద్రబాబు బస్సెస్ ఏపీ భవన్ కేంద్ర స్థానంగా ఉండి 1988లో కేంద్రంలో భారతీయ జనతా పార్టీకి టిడిపి మద్దతిచ్చింది. చంద్రబాబు కన్వీనర్ గా ఎన్డీఏ ఏర్పాటు అయింది వాజపేయి ప్రభుత్వం ఏర్పాటులో చంద్రబాబు కీలక పాత్ర పోషించారు.
ఆ ప్రభుత్వానికి బయటి నుంచే మొదటి ఇచ్చారు రాష్ట్రపతిగా అబ్దుల్ కలాం ఎంపిక లోను ఆయనదే ముఖ్య పాత్ర ఉన్నది. ఎస్సీ వర్గానికి చెందిన జీఎంసీ బాలయోగిని లోకసభకు స్పీకర్ గా చేశారు అంటే చంద్రబాబు నాయుడు అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పని చేసినప్పుడు 1998లో అమెరికా లోని ఈలినాయి గవర్నర్ గా అప్పట్లోనే చంద్రబాబును అభినందించారు. మాజీ అమెరికా అధ్యక్షుడు బిల్ క్లింటన్. బ్రిటన్ ప్రధాని టోనీ బ్లెయిర్. సింగపూర్ ప్రధాని మైక్రో స్టాప్ అధినేత బిల్ గేట్స్ వంటి వారు ఆంధ్ర ప్రదేశ్ ను ఆ రోజుల్లో సందర్శించే విధంగా చేసిన మహనీయుడు చంద్రబాబు నాయుడు, హైదరాబాదులో ఐటీ రంగాన్ని భారతదేశం లోనే నెంబర్ వన్ గా పేరు ప్రతిష్టలు తెచ్చిన నాయకుడు చంద్రబాబు. అనంతరం ప్రజలకు కొత్త తరహా పాలనను పరిచయం చేశారు. శ్రమదానం, ప్రజల వద్దకు పాలన,జన్మభూమి,



పచ్చదనం–పరిశుభ్రత, గ్రామీణ మహిళల ఆర్థిక అభ్యున్నతికి డ్వాక్రాసంఘాల ఏర్పాటు, రైతుబజార్ల ఏర్పాటు వంటి అనేక కార్యక్రమాలు చేపట్టారు. ఆయన స్థాపించిన స్వయం సహాయక సంఘాలు గ్రామీణ పేద మహిళల జీవితాల్లో విప్లవాత్మక మార్పులు తెచ్చాయి. డ్వాక్రా సంఘాల విజయ గాథలు తెలుసుకోవడానికి దేశ, విదేశీ ప్రముఖులు రాష్ట్రాన్ని సందర్శించారు. ఆంధ్రప్రదేశ్‌లో సాధించిన మహిళా ఆర్థిక స్వావలంబన గురించి బ్రిటన్ పార్లమెంటులో ప్రత్యేకంగా ప్రస్తావించారు.పనిచేసే ముఖ్యమంత్రి అన్న పేరు చాలా త్వరగా వచ్చింది భారీ వర్షాలు తుపానుల వంటి ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు 24 గంటల్లోపే అక్కడికి చేరుకుని పరిస్థితులు సాధారణ స్థితికి వచ్చేంతవరకు దగ్గరుండి పర్యవేక్షించిన ముఖ్యమంత్రిని ఆయనకు ముందు ఎవరినీ చూడలేదు.1996లో కోనసీమను భారీ తుపాను అతలాకుతలం చేసినప్పుడు ఆయన నవ్యాంధ్ర పగ్గాలు చేపట్టాక హుద్‌హుద్, తిత్లీ వంటి తుపానులు ఉత్తరాంధ్రలో బీభత్సం సృష్టించినప్పుడు ఆయన వారం పది రోజులపాటు అక్కడే మకాం వేసి పరిస్థితి చక్కదిద్దాకే. ఇది ఒక చంద్రబాబు నాయుడు కు మాత్రమే సాధ్యం అని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు వ్యక్తం చేశారు.



కార్యక్రమంలో. తెలుగుదేశం పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా యువ నాయకులు చందన గౌడ్. సత్యనారాయణ యాదవ్. లక్ష్మణ్ గౌడ్.ఓనమోని కురుమూర్తి. నాని.పాల వెంకటస్వామి.ఎండి హస్నాదిన్. హోటల్ సుధాకర్. కాటమోని రామకృష్ణ గౌడ్. జటప్రోల్ వార్డు సభ్యులు కొల్లి మోహన్ రెడ్డి. తిరుపాలు. ఆకుమౌని చంద్రయ్య యాదవ్. తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు



**ఆత్మకూరు, ఏప్రిల్ 20 (ప్రజాజ్యోతి) :** చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆత్మకూరు మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించి, పండ్లు పంపిణీ చేసి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమాన్ని మండలాధ్యక్షుడు మరుగిద్దె రాజేశ్వర్ రావు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ సీఎం టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు 76 వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించగా, ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా టీడీపీ పరకాల నియోజకవర్గం బాధ్యులు కందుకూరి నరేశ్ ప్రత్యేకంగా పాల్గొని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ.. నారా చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి చేసిన సేవలు అపారమైనవి. ఐటీ రంగ అభివృద్ధి ద్వారా ప్రపంచ స్థాయిలో రాష్ట్రానికి గుర్తింపు, పెట్టుబడులను ఆకర్షించడం ద్వారా ఆర్థిక వృద్ధి, మౌలిక వసతుల అభివృద్ధి, రైతు సంక్షేమానికి అనేక పథకాలు చేపట్టారని గుర్తు చేసుకున్నారు. యువతకు ఉపాధి అవకాశాలు ఆయన దూరదృష్టి, పరిపాలనా నైపుణ్యం రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దామెర మండలాధ్యక్షుడు నల్ల రవి, మండల ఉపాధ్యక్షుడు, సిద్దోజు రాజమౌళి, తెలుగుయువత, యువ నాయకులు కొక్కరకొండ కుమారస్వామి, దండుగుల అశోక్, దేవా, యాకూబ్, అనంతరావు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా శ్రీ బసవేశ్వర జయంతి వేడుకలు

– బసవేశ్వరుడి ఆశయాలను అనుసరించి సమాజంలో సౌభ్రాతృత్వం పెంపొందించేందుకు కృషి చేయాలి
– జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**జనగామ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 20 (ప్రజాజ్యోతి) :** మహాత్మా బసవేశ్వరుడు 12వ శతాబ్దంలో సమాజంలో ఉన్న కుల వ్యవస్థ, అసమానతలకు వ్యతిరేకంగా పోరాడి సమానత్వం, న్యాయం, ధర్మం వంటి విలువలను ప్రచారం చేసిన మహనీయుడు అని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు. సోమవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మహాత్మా శ్రీ బసవేశ్వర జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ రెవెన్యూ బెన్షాలోమ్ తో కలిసి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరై, జ్యోతి ప్రజ్వలన గావించి, బసవేశ్వరుడి చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బసవేశ్వరుడి ఆలోచనలు నేటి సమాజానికి మార్గదర్శకమని తెలిపారు. బసవేశ్వరుడి ఆశయాలను అనుసరించి సమాజంలో సౌభ్రాతృత్వం పెంపొందించేందుకు కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. అనంతరం అధికారులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు, కార్యదర్శులు, అధ్యక్షులు, తదితరులు ఆయన చిత్రపటానికి అంజలి ఘటించి, నివాళులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి ఎన్. ఎల్. నరసింహ రావు, ఏబీసీడీఓ రవీందర్, వీర శైవ లింగాయత్ సంఘం జిల్లా అధ్యక్షులు బి. సిద్దయ్య, వీర శైవ సంఘం మండల అధ్యక్షులు జిలకర కుమార స్వామి, అగ్రగామి పత్రిక ఎడిటర్ కన్నా పరశురాములు, కురుమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జాయ మల్లేశ్, దిశ మెంబెర్ బి. శ్రీనివాస్, కేజీకేఎస్ జిల్లా ఉపాధ్యక్షులు, బల్నే వెంకట మల్లయ్య, స్వర్ణకారుల సంఘం జిల్లా అధ్యక్షులు వలబోజు చక్రపాణి, పద్మశాలి సంఘం టౌన్ ప్రెసిడెంట్ వేముల బాలరాజు, టికేవిస్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ అభినాష్ నంద, ఎన్బిఎస్ జిల్లా కార్యదర్శి రఘుపతి నంద, చేనేత ఐక్య వేదిక జిల్లా కార్యదర్శి బిర్రు నర్సింహులు, వీర శైవ లింగాయత్ సంఘం సభ్యులు, గౌడ కమ్యూనిటీ సభ్యులు, ఇతర కుల సంఘాల నాయకులు, ఐడిఓసి సిబ్బంది, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో పారిశుద్ధ్యం, నాణ్యమైన భోజనంపై ప్రత్యేక దృష్టి

– మధ్యాహ్న భోజనం నుంచి పరీక్షల వరకు సమగ్ర తనిఖీ
– జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**జనగామ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 20 (ప్రజాజ్యోతి) :** పాఠశాలలో పారిశుద్ధ్యం, నాణ్యమైన భోజనంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు. 99 రోజుల ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నేటి నుంచి సంక్షేమ వారోత్సవాల నేపథ్యంలో మొదటి రోజున సంక్షేమ పాఠశాలలు, వసతి గృహాల వంట గదులు, పరిసరాలు, పరిశుభ్రత, పారిశుద్ధ్య నిర్వహణ, ఆహార నాణ్యతపై అవగాహన కింద సోమవారం జిల్లా కేంద్రంలో గల మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల బాలుర పాఠశాలను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సందర్శించి, ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు విధానాన్ని కలెక్టర్ సమగ్రంగా తనిఖీ చేశారు. వంట విధానం, వంట తయారీ ప్రక్రియను పరిశీలించి, విద్యార్థులకు అందిస్తున్న భోజనం శుభ్రంగా, రుచికరంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. వంటకు ఉపయోగిస్తున్న పదార్థాల నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, సరుకులు నాణ్యతతో సరైన ప్రమాణాలతో ఉండాలని ఆదేశించారు. పాఠశాల పరిసరాల్లో పారిశుద్ధ్యం పరిస్థితిని పర్యవేక్షించి, ఎప్పటికప్పుడు పరిశుభ్రత పాటించాలని తెలిపారు. తరగతి గదులను సందర్శించి, ప్రస్తుతం నిర్వహిస్తున్న ఎస్ఏ–2 పరీక్షల నిర్వహణను పర్యవేక్షించి, పరీక్షలు పారదర్శకంగా, నిబంధనల ప్రకారం నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలలో చేపట్టిన మూత్రశాలల నిర్మాణ పనులను పరిశీలించి, పనులు త్వరగా పూర్తి చేయాలని, నాణ్యతా ప్రమాణాలు పాటించాలన్నారు. విద్యార్థులకు మెరుగైన వాతావరణం కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. అధికారులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పని చేసి విద్యా ప్రమాణాలను పెంపొందించాలని సూచించారు. ఈ తనిఖీలో డీసీఓ ప్రిన్సిపల్ శ్రీనివాస్, సహాయ వార్డెన్ సైదయ్య, హెడ్ సూపర్వైజర్ రాజ్ కుమార్, ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రెండు అధికారిక వైన్ షాపులు..
# గ్రామపంచాయతీ అనుమతి లేదు..?

• పర్వతగిరిలో వైన్ సిండికేట్ బహిరంగం..
• గ్రామపంచాయతీ మౌనం వెనుక రహస్యమేంటి..?

మూడోది అక్రమ దందా కేంద్రం..!







**పర్వతగిరి, మార్చి 20 (ప్రజాజ్యోతి) :** మండల కేంద్రం పర్వతగిరిలో మద్యం వ్యాపారం చుట్టూ సంచలన అంశాలు వెలుగులోకి వస్తున్నాయి. ఇప్పటికే "మూడో వైన్ షాప్" అక్రమంగా నడుస్తోందన్న ఆరోపణలు తీవ్ర చర్చనీయాంశంగా ఉన్న వేళ, తాజాగా మరింత కీలక సమాచారం బయటకు రావడం పరిస్థితిని మరింత ఉద్రిక్తంగా మార్చింది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం, పర్వతగిరిలో ప్రస్తుతం నడుస్తున్న రెండు అధికారిక వైన్ షాపులకే ఇప్పటివరకు గ్రామపంచాయతీ నుంచి అవసరమైన అనుమతులు పొందలేదని తెలుస్తోంది. ఇదే నిజమైతే, చట్టపరంగా ఈ రెండు షాపుల కార్యకలాపాలపై కూడా ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

ఇలాంటి పరిస్థితుల్లో, మూడో వైన్ షాప్ పేరుతో అక్రమంగా నడుస్తున్న విక్రయ కేంద్రం మరింత వివాదాస్పదంగా మారింది. ఎటువంటి లైసెన్స్ లేకుండానే నెలల తరబడి కార్యకలాపాలు సాగిస్తున్న ఈ కేంద్రంపై ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం అనుమానాలకు తావిస్తోంది. స్థానికుల ఆరోపణల ప్రకారం, ఈ రెండు షాపుల వెనుక ఒక సిండికేట్ పని చేస్తోందని, అధికారిక షాపుల యజమానులే అక్రమంగా వ్యాపారం విస్తరిస్తున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కొందరు ప్రభావశీల వ్యక్తుల అండదండలతోనే ఈ దందా కొనసాగుతోందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇక గ్రామపంచాయతీ పాత్రపై కూడా ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. సర్పంచ్, వార్డు సభ్యులు, పాలకవర్గం ఈ అంశంపై ఇప్పటివరకు ఎలాంటి స్పష్టత ఇవ్వకపోవడం ప్రజల్లో అనుమానాలను మరింత పెంచుతోంది. తెలుసుకుని మౌనం పాటిస్తున్నారా? లేక ఒత్తిళ్లకు లోనవుతున్నారా? అన్న ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. చట్టపరంగా గ్రామపంచాయతీ అనుమతి లేకుండా వ్యాపారాలు నడవడం సబబేనా? సంబంధిత ఎక్సైజ్ శాఖ, స్థానిక పరిపాలన ఎందుకు స్పందించడం లేదు? అన్న విషయాలపై ప్రజలు సమాధానాలు కోరుతున్నారు. మరోవైపు, బెల్ట్ షాపుల ద్వారా గ్రామాల వరకు మద్యం సరఫరా పెరగడంతో యువతపై ప్రతికూల ప్రభావం పడుతోందని, కుటుంబాల ఆర్థిక పరిస్థితి దెబ్బతింటోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామపంచాయతీ అనుమతులపై పూర్తి వివరాలు బహిర్గతం చేయాలి, అక్రమంగా నడుస్తున్న మూడో షాప్‌ను తక్షణమే మూసివేయాలి,సిండికేట్ దందాపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి నిజానిజాలు వెలికి తీస్తారా? లేక పర్వతగిరిలో మద్యం దందా ఇలాగే కొనసాగుతుందా? అన్నది ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది.

## పాలకుర్తి రిజర్వాయర్ పనులను వెంటనే పూర్తి చేయాలి

• చెరువు కుంటలను శాటిలైట్స్ సర్వే చేసి హద్దులు నిర్ణయించాలి
• మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి, కవి రచయిత మామిండ్ల రమేష్ రాజా




**పాలకుర్తి ఏప్రిల్ 20 ప్రజా జ్యోతి :** రిజర్వాయ ర్ పనులను వెంటనే పూర్తి చేసి మత్స్య కార్మి కుల జీవన ఉపాధికి సహకరించాలని మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి, కవి రచయిత మామిండ్ల రమేష్ రాజా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో ఆ సంఘం నిర్వహించిన సమావేశంలో మామిండ్ల కుటుంబ మహా సమ్మేళ నాన్ని విజయవంతం చేసి నందుకు సంఘం నాయ కులు కృతజ్ఞతలు తెలిపిన అనంతరం రమేష్ రాజా, సొసైటీ అధ్యక్షులు మామిండ్ల శ్రీనివాస్, యాకయ్య (ఫోనెక్స్) మాట్లాడు తూ పాలకుర్తి రిజర్వా యర్ పనులు పూర్తికాక పోవడంతో మత్స్య కార్మికులు (ముదిరాజ్ కుటుంబా లు) జీవన ఉపాధి కోల్పోయి ఆర్థికం గా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రిజర్వా యర్ పనుల పేరుతో చెరువు కట్టను తొలగించి దాదాపు 20 సంవత్సరా లు అవుతుందని దీంతో చేప పిల్లలు పెంచుకునే పరిస్థితి లేక మత్స్య కార్మి కులు తీవ్ర ఇబ్బంది పడు తున్నారని తెలిపారు. మండల కేంద్రంలో 300 సంవత్సరాల క్రితం నిర్మించిన కుంటకట్టలను తెంపి మత్తడిలను సైతం తొలగించిన భూ కబ్జా దారులపై చట్టపరమైన చర్యలు తీసుకొని తెంపిన కట్టను పునః నిర్మించాలనితెలిపారు. శంకర దేవి కుంట, మైదాకు కుంట, కోనమ్మకుంట, ఎర్ర మల్లయ్య కుంట భూములను రక్షించేం దుకు శాటిలైట్ సర్వే ద్వారా కుంటల హద్దు లను నిర్ణయించాలని విలువైన భూములను కాపాడాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలో అత్య ధిక జనాభా గలిగిన ముదిరాజులను బిసి(డి) నుంచి బీసీ (ఏ)లకు మార్చాలని ప్రభుత్వాన్ని కోరారు. ముదిరాజ్ సమస్యల పరిష్కారం కోసం అందరూ ఐక్యంగా ఉండి సాధించుకోవాలని తెలిపారు. ఈ సమా వేశంలో సీనియర్ పాత్రికేయులు మామిండ్ల సోమయ్య (ఎంఎస్), ముదిరాజ్ మహాసభ మండల నాయకులు మామిండ్ల లక్ష్మణ్, మామిండ్ల తప్ప యాకయ్య, వార్డు సభ్యులు కవిత శోభన్, మామిండ్ల సోమచందర్, మామిండ్ల సోమ నర్స య్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

– జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**జనగామ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 20 (ప్రజాజ్యోతి) :** ప్రజావాణిలో వివిధ సమస్యలతో వచ్చే ప్రజల అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. సోమవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ రెవెన్యూ బెన్షాలోమ్ తో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఫిర్యాదులను స్వీకరించి, పరిశీలించారు. ఈ సందర్భంగా 224 అర్జీలను కలెక్టర్ స్వీకరించారు. వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు కేటాయిస్తూ, ప్రజా సమస్యలపై తగిన చర్యలు తీసుకొని, త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేయాలని అధికారులకు సూచించారు. ఈ క్రమంలో ప్రజావాణికి వచ్చిన కొన్ని దరఖాస్తుల వివరాలిలా ఉన్నాయి. ఘనపూర్ స్టేషన్ మండలం, విశ్వనాథపురం గ్రామంలో నివాసం ఉంటున్న వసంత తమకు ఇల్లు వచ్చేలా చూడాలని కోరుతూ దరఖాస్తు చేసుకున్నారు. సీతారాంపురం గ్రామం, దేవరుప్పుల మండలానికి చెందిన జీడ్డి నాగమ్మ, 2010 లో 346 గజాల జాగా కొనుగోలు చేయగా, ఆ భూమిని నాలాగా మార్చుకోవాలని విక్రయదారుడు ప్రయత్నిస్తుండగా, ఆ నాలాను రద్దు చేసి, ఆ వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, తనకు తగిన న్యాయం చేయుట గురించి దరఖాస్తు చేసియున్నారు. ఘనపూర్ స్టేషన్ మండలం, నమిలిగొండ గ్రామ పంచాయతీ పరిధిలో నివాసం ఉంటున్న గుంటి గట్టయ్య, తనకు 21 గుంటల వారసత్వ భూమి ఉందని, తన పేరు మీదకు భూమిని రిజిస్ట్రేషన్ చేయించగలరని అర్జీ ద్వారా కోరారు. కోమళ్ల గ్రామం, రఘునాథపల్లి మండలానికి చెందిన మేకల జయలక్ష్మి, తనకు ఇల్లు లేదని, కటిక పేదరాలు అని, కావున నివాస స్థలం, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయగలరని విజ్ఞప్తి చేస్తూ వినతిపత్రం సమర్పించారు. జిల్లా కేంద్రంలోని వార్డు నంబర్ 24లో నివాసం ఉంటున్న ఎం. కళ్యాణి, తనకు సొంత స్థలం ఉందని, ఇందిరమ్మ ఇల్లు ఇప్పించగలరని కోరుతూ దరఖాస్తును సమర్పించారు. ఈ ప్రజావాణిలో ఆర్డీఓలు గోపీరాం, వెంకన్న, ఆర్టీఓ శ్రీనివాస్ గౌడ్, డీఎంహెచ్ఓ మల్లికార్జున రావు, బీసీ సంక్షేమ శాఖ అధికారి ఎన్.ఎల్. నరసింహ రావు, ఎక్సైజ్ ఎస్పీ అనిత, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించాలి





• పాఠశాలలు, వసతి గృహాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి
• గిరివాణి, ప్రజావాణి అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి
• జిల్లా కలెక్టర్,ఐటీడీఏ ఇన్‌చార్జ్ ప్రాజెక్ట్ ఆఫీసర్ దివాకర టి.ఎస్

**ఏటూరు నాగారం ఏప్రిల్ 20 ప్రజా జ్యోతి :** విద్యార్థులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించాలని, పాఠశాలలు, వసతి గృహాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, గిరివాణి, ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులకు అధిక ప్రాధాన్యతనిస్తూ సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్, ఐటీడీఏ ఇన్‌చార్జ్ ప్రాజెక్ట్ ఆఫీసర్ దివాకర టి.ఎస్. సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఐటీడీఏ ఏటూరునాగారం సమావేశ మందిరంలో ప్రజావాణి – గిరివాణి గిరిజన దర్బార్ కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను విన్నవిస్తూ అర్జీలను స్వయంగా కలెక్టర్‌కు అందించారు. జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించి సంబంధిత శాఖ అధికారులకు పంపిస్తూ త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. గిరివాణి గిరిజన దర్బార్ కార్యక్రమానికి 96, ప్రజావాణి కార్యక్రమానికి 26, మొత్తం 122 ఫిర్యాదులు అందాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు పాఠశాలలు, వసతి గృహాలపై ప్రత్యేక దృష్టి సారించి నిరంతరం వాటిని పర్యవేక్షించి, క్షేత్రస్థాయి పరిస్థితులపై సమగ్ర నివేదికను రూపొందించాలని సూచించారు. వంటశాల, స్టోర్ రూమ్, క్యాంపస్ పరిసరాలు, మరుగుదొడ్లు, తాగునీటి వసతి లాంటి అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి నివేదికలను వెంటనే అందించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సి.హెచ్. మహేందర్ జి, ఏపీవో వసంతరావు, ఆర్డీఓ వెంకటేష్, డీడీ జనార్దన్, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ, ఐటీడీఏ ఏఓ, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, ఎంపీఓలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాలలో ప్రీస్కూల్, గ్రాడ్యుయేషన్ డే

– అంగన్‌వాడీ కేంద్రాలలో పోషణ పక్వాడ



**ఆత్మకూరు, ఏప్రిల్ 20 (ప్రజాజ్యోతి) :** ఆత్మకూరు మండల కేంద్రంలో పోషణ పక్వాడ కార్యాచరణ, గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం సోమవారం నిర్వహించారు. అంగన్‌వాడీలో పిల్లలు నేర్చుకున్న అంశాలను తల్లిదండ్రుల ముందుంచి ప్రదర్శించారు. అక్షరాలు (తెలుగు,ఇంగ్లీష్) గుర్తింపు, అంకెలు మరియు లెక్కింపు నైపుణ్యాలు పెంపొందించారు. రైమ్స్, పాటలు, కథలు చెప్పడం ప్రాథమిక జీవన నైపు ణ్యాలు పెంపొందించారు. దీని ద్వారా పిల్లలు ప్రాథమిక పాఠశాలకు వెళ్లడానికి సిద్ధంగా ఉన్నారని చూపించారు. అంగన్వాడి పాఠశాలకు వెళ్లే పిల్లలకు సర్టిఫికెట్లు అందించారు. చిన్నారులను ప్రోత్సహించేలా కార్యక్రమం నిర్వహించారు. కాప్స్, బ్యాడ్జెస్, స్మాల్ టోకెన్స్ అందించి వేడుక చేశారు. పిల్లల్లో ఉత్సాహాన్ని పెంచేలా, తల్లిదండ్రుల్లో నమ్మకాన్ని కలిగించేందుకు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ సర్పంచ్ పర్వతగిరి మహేశ్వరి రాజు, ఆత్మకూరు పంచాయతీ కార్యదర్శి శ్వేత, పరకాల ప్రాజెక్టు సిడిపిఓ ఉమాదేవి, తల్లిదండ్రులు, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

## విద్యార్థినీల ప్రతిభకు తహసిల్దార్ ప్రశంసలు



**పర్వతగిరి, ఏప్రిల్ 20 (ప్రజాజ్యోతి) :** పర్వతగిరి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాల యంలో ఇంటర్మీడియట్ ఎంఎల్టీ (మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్) గ్రూప్‌లో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థినీలను మండల తహసిల్దార్ టి.వెంకటస్వామి అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల/కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పరీక్షల్లో చెన్నూరి వైష్ణవి 481/500 మార్కులతో ప్రథమ స్థానం సాధించగా, కల్పన 481/500 మార్కులతో సమానంగా నిలిచింది. చిర్ర లాస్య 462/500 మార్కులు సాధించి మెరుగైన ప్రతిభ కనబరిచింది. ఈ సందర్భంగా విద్యార్థినీలను శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ, ఇంటర్మీడియట్ ప్రారంభమైన తొలి సంవత్సరంలోనే 88 శాతం ఉత్తీర్ణత సాధించడం విశేషమని పేర్కొన్నారు. ఈ విజయానికి కస్తూర్బా గాంధీ స్పెషల్ ఆఫీసర్ నాజియా సల్మా, బోధన సిబ్బంది గుగులోత్ పద్మ, బత్తుల పద్మావతి కృషి కారణమని ప్రశంసించారు. కస్తూర్బా గాంధీ స్పెషల్ ఆఫీసర్ నాజియా సల్మా మాట్లాడుతూ, తమ కళాశాలలో అన్ని వసతులతో కూడిన నాణ్యమైన విద్య అందిస్తున్నామని తెలిపారు. వచ్చే విద్యాసంవత్సరంలో ఎంఎల్టీ గ్రూప్‌లో ఎక్కువ మంది విద్యార్థినులు చేరాలని తల్లిదండ్రులను కోరారు. అలాగే, రాబోయే ఏడాదిలో 100 శాతం ఉత్తీర్ణత సాధించేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు.

## పిఎసిఎస్ వరి ధాన్యం కొనుగోలు సెంటర్ ప్రారంభం



**ఏటూరు నాగారం ఏప్రిల్ 20 ప్రజాజ్యోతి :** ఏటూరు నాగారం మండలం శివపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని గోగుపెల్లి గ్రామంలో పిఎసిఎస్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆత్మ చైర్మన్ కర్ల అరుణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు మధ్యవర్తులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం రైతులకు మద్దతుగా కనీస మద్దతు ధర (మీస్రా)తో ధాన్యం కొనుగోలు చేస్తోందని, రైతులు నేరుగా కేంద్రాలకు ధాన్యం తీసుకువస్తే సరైన ధర లభిస్తుందని తెలిపారు. రైతుల శ్రేయస్సే ప్రభుత్వ లక్ష్యమని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జబ్బ సరోజ, ఉప సర్పంచ్ వంగపండ్ల సరిత రవి యాదవ్, వార్డు సభ్యులు, గోగుపల్లి కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు సుంకరి సుధాకర్ రెడ్డి, ఆత్మ డైరెక్టర్ దుబ్బాక రాకేష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు జెబ్బ రాము, ఈసం లక్ష్మణ్, కత్తుల రాజు, కల్తీ యాదగిరి, గోగుపల్లి హమాలీ సంఘం సభ్యులు రైతులు పాల్గొన్నారు.

## ప్రజల దాహార్తి తీర్చడం కోసమే చలివేంద్రాల ఏర్పాటు

– సర్పంచ్ గారే సహేంద్ర బిక్షపతి



**రాయపర్తి ఏప్రిల్ 20 ప్రజా జ్యోతి :** వేసవిలో ప్రజల ప్రయాణికుల దాహార్తి తీర్చడం కోసమే బస్టాండ్ సెంటర్లో చలివేంద్రం ఏర్పాటు చేయడం జరుగుతుందని గ్రామ సర్పంచ్ గారే సయేంద్ర బిక్షపతి అన్నారు. సోమవారం రాయపర్తి మండల కేంద్రంలోని వరంగల్ ఖమ్మం జాతీయ రహదారి పక్కన ఉన్న బస్టాండ్ ప్రాంగణంలో ప్రజల దాహార్తి తీర్చడం కోసం స్థానిక ఎంపీడీవో జి కిషన్ తో కలిసి చలివేంద్రాన్ని వారు ప్రారంభించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ ఎండల తీవ్రత రోజురోజుకు ప్రజలు ప్రయాణికులు నీటి కోసం ఇబ్బందులు పడవద్దని ఆలోచనతో స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం ఆధ్వర్యంలో ఈ కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందని అన్నారు. చలివేంద్రాన్ని ప్రజలు ప్రయాణి కులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ చలివేంద్రం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మచ్చ రమేష్, కారోబార్ రామచంద్రయ్య, సంపత్, రాజు, వెంకన్న, పద్మ గ్రామస్తులు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## స్మశాన వాటిక లో కబ్జాలను తొలగించి పారిశుధ్య పనులు నిర్వహించాలని అదనపు కలెక్టర్ కు వినతి

భువనగిరి,ఏప్రిల్ 21(ప్రజాజ్యోతి):
భువనగిరి పట్టణం లోని,27వ,వార్డు లొ,ఉన్న స్మశాన వాటికలో,కంప చెట్లను, తొలగించి పారిశుధ్య పనులు నిర్వహించి అందులో,ఉన్న అక్రమ కట్టడాలను తొలగిం చాలని,యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు కలెక్టర్ వెంకరెడ్డి కి సోమవారం గ్రీవెన్స్ లో వినతి పత్రం అందజేసిన,బి



ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఎండీ నాజీమ్ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,గత నెలరోజుల క్రితం,భువనగిరి పట్టణం లోని 27,వ వార్డు లో ని స్మశాన వాటికలో అభివృద్ధి కబ్జాలు తొలగించి,పారిశుధ్య పనులు నిర్వహించాలని తెలుపగ నేటి వరకు పట్టించుకోలేదని కేవలం స్మశానవాటికను సానిటరీ ఇన్స్పెక్టర్ సందర్శించి వెళ్లారని అన్నారు.ఇప్పుడు అదనపు కలెక్టర్ ను కలిసి విన్నవించా మని అన్నారు.ప్రభుత్వం వద్ద మున్సిపాలిటీ వద్ద నిధులు లేవా,కనీసం ముస్లింల స్మశాన వాటిక అభివృద్ధి చేయలేరా?? అని మండి పడ్డారు. స్మశానవాటికలో దహన సంస్కారాలు చేయడానికి తీవ్ర ఇబ్బందులు ఎదురుకుం టున్నామని, దహనం సంస్కారాలకు వచ్చే వారికి పెద్ద పెద్ద కంప ముళ్ళులు గుచ్చుకొని తీవ్ర రక్త స్రావం అయిందని అన్నారు. ఇప్పటికైనా మున్సిపాలిటీ అధికారులు వెంటనే పనులు ప్రారంభం చేయాలనీ లేకపోతే బి,ఆర్,ఎస్,పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తామని అన్నారు.ఈ కార్యక్రమం లోమైనారిటీ నాయకులు సల్మాన్,శోయేబ్ తదితరులు పాల్గొన్నారు.

## కోదాడలో ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు

కోదాడ టౌన్, ఏప్రిల్ 20( ప్రజా జ్యోతి):
తెలుగుదేశం పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినాన్ని పురస్కరించుకుని సోమవారం కోదాడ పట్టణంలో పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ముందుగా పట్టణంలోని ఖమ్మం క్రాస్ రోడ్ లో గల ఎన్టీఆర్ విగ్రహానికి





పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ నాయకులు భారీ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు సీనియర్ నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి, ఐటీ రంగానికి చంద్రబాబు చేసిన సేవలను కొనియాడారు. ఆయన నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షిస్తూ పేదలకు అల్పాహారాన్ని పంపిణీ చేశారు. చంద్రబాబు నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కొల్లు నర్సయ్య, గుళ్ళపల్లి సురేష్, కొత్త బ్రహ్మయ్య, కోదాటి గురవయ్య, పిట్టల శోభన్ బాబు,ఏటుకూరు సురేష్, కోదాడ రేవంత్ రెడ్డి, కొత్త నరేష్ రెడ్డి, వనపర్తి నాగేశ్వరరావు, మైకు నాగులు, హరినాథ్, బండారు అనిల్,అమర్నాథ్, కనగాలవీరబాబు, కనగాల రవి, బత్తిన రవీందర్, థామస్, శివ, జవ్వజి, నరేష్, ప్రవీణ్, మురళి,సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ డిసిజిబి చైర్మన్ మహేందర్ రెడ్డిని కలిసిన అశోక్

ఆలేరు ఏప్రిల్ 20 ప్రజా జ్యోతి :
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం గొలనుకొండ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ ఆలేరు నియోజకవర్గం నాయకులు బలవంతుల అశోక్ కుమార్ సోమవారం మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆలేరు మండల బిఆర్ఎస్ పార్టీ బలోపి తానికి కొరకు కృషి చేస్తామన్నారు.



# మహిళా, డీలిమిటేషన్ బిల్లులు బిజెపి డ్రామా

### కార్పొరేట్ శక్తుల కోసం పనిచేస్తున్న పీఎం, సీఎంలు
### స్థాయి మరచి మాట్లాడుతున్న రేవంత్ రెడ్డి
### సిఐటియు విస్తృత సమావేశంలో జూలకంటి

మిర్యాలగూడ, ఏప్రిల్ 20,( ప్రజాజ్యోతి ):
కేంద్రంలోని బిజెపి సర్కార్ ఇటీవల పార్లమెంట్లో ప్రవేశపెట్టిన మహిళా రిజర్వేషన్, డీలిమిటేషన్ బిల్లులు అంతా ఒక నాటకం అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. సోమవారం సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బీకార్ మల్లేష్ అధ్యక్షతన సిఐటియు భవనంలో జరిగిన నియోజకవర్గ స్థాయి జనరల్ బాడీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో ని బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు వత్తాసు పలుకుతూ వారి ప్రయోజనాల కొరకే పని చేస్తుందనివిమర్శించారు. ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశమైన అమెరికా,ఇరాన్ యుద్ధం గురించి ప్రధాని మోడీ మాట వరసకైనా ఖండించలేదని దీన్నిబట్టి ఆయన సామ్రాజ్యవా దాన్నిబలపరుస్తున్నట్టుగా ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన స్థాయిని మరిచి




విమర్శలు చేస్తున్నారని కేరళ ప్రభుత్వంపై చేసిన విమర్శలు సమర్థనీయ మైనవి కావని, ఆయన అవగాహన రహిత్యానికి నిదర్శనమన్నారు. కేరళ తరహాలో రాష్ట్రాన్ని నడిపించే శక్తి లేని రేవంత్ రెడ్డి అక్కడి పాలనపై విమర్శలు చేయడానికి అర్హుడు కాదన్నారు. రాష్ట్రంలో పోలీస్ పాలన జరుగు తుందని కార్మిక వర్గ పోరాటాలు పోలీసులతో అణచివేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తుందని దీన్ని కార్మికులు వ్యతిరేకించాలని కోరారు. కార్మిక వర్గ శక్తి ఏమిటో సీఎంకు చూపిస్తారని, ఆయన చౌకబారు విమర్శలుమానుకోవాలని సూచించారు. రానున్న కాలంలో కార్మిక వర్గ ఉద్యమాలు ఉధృతం చేస్తామని కార్మిక శక్తిని నిరూపిస్తామన్నారు. మే 1న జరిగే కార్మిక వర్గ పండుగ అయిన మేడేను విజయవంతం చేయాలని ప్రతి కార్మికుడు మేడే ప్రదర్శనలో పాల్గొనాలన్నారు. సిఐటియు జిల్లా అధ్యక్షుడు తుమ్మల వీరారెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న లక్షలాది కార్మికుల కు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని,అలా చేయడం వల్లకార్మికులను మోసగించడమే అవు తుందని విమర్శించారు. ఐకెపి వడ్ల కొనుగోలు కేంద్రాలలో పనిచేస్తున్న కార్మికులకు ప్రమాద బీమా సౌకర్యం,మౌలిక వసతులు కల్పించాలని కోరారు.పని కేంద్రాలలో కార్మికులకు మంచినీరు, టెంట్లను ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. దీంతోపాటు అసంఘటిత రంగ కార్మికులకు న్యాయం చేయాలని కోరారు.సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కార్మిక, కర్షక పండుగ అయిన మేడేను గతంలో మాదిరిగా పట్టణంలో జరపాలని అందుకు కార్మికులు ఎక్కువ సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం సిఐటియు నాయకులు మల్లు గౌతమ్ రెడ్డి,మంగారెడ్డి, రవి నాయక్, భావండ్లపాడు, పరశురాములు, సీతారాములు,మసూద్, మహిళా సంఘం నాయకురాళ్లు వరలక్ష్మి , అరుణ పాల్గొన్నారు.

## అగ్నిమాపక సిబ్బంది సేవలు అభినందనీయం

### ఫైర్ స్టేషన్‌కు నూతన వాహనం అందిస్తాం: ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి

కోదాడ టౌన్, ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి):
విపత్తుల సమయంలో అగ్నిమాపక సిబ్బంది చేస్తున్న సేవలు



అభినందనీయమని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని బాలాజీ నగర్ అగ్నిమాపక కార్యాలయంలో గత వారం రోజులుగా నిర్వహిస్తున్న వారోత్స వాలు ముగింపు సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.ప్రాణ, ఆస్తి నష్టాలను నివారించడంలో అగ్నిమాపక సిబ్బంది సేవలు అభినందనీయమ న్నారు.కోదాడ ఫైర్ స్టేషన్‌కు త్వరలోనే సరికొత్త ఫైర్ ఇంజిన్ వాహనాన్ని మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే సిబ్బంది, బాలాజీ నగర్ ప్రజల కోసం కార్యాలయ ఆవరణలో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, క్విజ్ పోటీలలో విజేతలకు బహుమతులను అందజేశారు. అనంతరం కార్యాలయ ఆవరణలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ, వైస్ చైర్మన్ మల్లీశ్వరి, జిల్లా గ్రంధాలయ చైర్మన్





వంగవీటి రామారావు,జిల్లా ఫైర్ ఆఫీసర్ వై కృష్ణారెడ్డి, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ డాక్టర్ బాబు, స్థానిక కౌన్సిలర్ రామిశెట్టి ఉదయశ్రీ హరిప్రసాద్, చైతన్య నాయక్ మున్సిపల్ కమిషనర్ రమాదేవి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తండ్రి చూపిన సేవా మార్గం లోనే తనయుడు..!

### పెరుగన్నం పంపిణీలో ఎమ్మెల్యే బిఎల్ఆర్ తనయుడు సాయి ప్రసన్న

మిర్యాలగూడ, ఏప్రిల్ 20,( ప్రజాజ్యోతి ):
సేవా కార్యక్రమాలతో గుర్తింపు పొంది ప్రజాప్రతినిధిగా ఎన్నికైన మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) బాటలోనే తనయుడు సాయి ప్రసన్న కుమార్ రెడ్డి వేసవి తాపాన్ని చల్లార్చేందుకు, కడుపు నింపి ఆకలి తీర్చేందుకు పెరుగన్నం పంపిణీ కార్యక్రమం చేపట్టారు. బి ఎల్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ గా వ్యవహరిస్తున్న సాయి ప్రసన్నకుమార్ ఈనెల 14 నుండి జూన్





రెండో తారీకు వరకు ప్రతిరోజు 3000 మందికి పెరుగన్నం పంపిణీ చేసేందుకు పట్టణంలోని మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ ఆవరణలో,ఏరియా ఆసుపత్రి ప్రాంగణంలో వితరణ కార్యక్రమాన్ని నిత్యం నిర్వహిస్తున్నారు. సోమవారం ఆరవ రోజు తండ్రి తనయులు ఎమ్మెల్యే బి ఎల్ ఆర్, సాయి ప్రసన్నకుమార్ స్వయంగా పెరుగన్నం వడ్డిస్తుండటం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. తండ్రికి తగ్గ తనయుడిగా సాయి ప్రసన్న కుమార్ పై ప్రశంసలు కురిపిస్తున్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తలకొప్పుల సైదులు, కౌన్సిలర్ బంటు శ్రీనివాస్, గడ్డం పురుషోత్తం రెడ్డి, దేశిడి శేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## ప్రజల దాహం తీర్చే సేవలు అభినందనీయం

### ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి

కోదాడ టౌన్, ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి):
కోదాడ పట్టణంలో వేసవి తీవ్రత రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించేందుకు ఏర్పాటు చేసిన చలివేంద్రం అభినందనీయమని ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్నారు. సోమవారం పట్టణ పోలీస్ స్టేషన్ ముందు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆమె ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... మండుతున్న ఎండల్లో ప్రజలకు చల్లని తాగునీరు అందించడం ఎంతో గొప్ప సేవ అని అన్నారు. ఇటువంటి కార్యక్రమాలు సమాజంలో సేవా భావాన్ని పెంపొందిస్తాయని, ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా బడుగు, బలహీన వర్గాల ప్రజలు, ప్రయాణికులు వేసవిలో తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారని, వారికి ఉపశమనం కలిగించే ఈ చలివేంద్రాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు.

ప్రజల ఆరోగ్యం దృష్ట్యా శుభ్రమైన తాగునీరు అందించడం చాలా అవసరమని, సేవా కార్యక్రమాలు చేపట్టిన నిర్వాహకులను ఎమ్మెల్యే అభినందించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చలివేంద్రం నిర్వాహకులు సంపేట సుధాకర్




గౌడ్, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడవల్లి బాల్రెడ్డి, సంపేట రవి గౌడ్, తుమాటి నాగిరెడ్డి, సుందరి వెంకటేశ్వర్లు, ప్రసాద్ రెడ్డి, పశ్య నవీన్ రెడ్డి, ఒంటి పులి శ్రీను తదితరులు పాల్గొన్నారు.†

## పోషణ పక్వాడలో భాగంగా సామూహిక శ్రీమంతాలు

ఆలేరు, ఏప్రిల్ 20(ప్రజా జ్యోతి: )
యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండలంలో తేర్యాల గ్రామంలో సోమవారం పోషణ పక్వాడ(9 నుండి 23



వరకు)సామూహిక శ్రీమంతాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి సీడీపీఓ స్వరాజ్యం రేకల ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.

బిడ్డ ఎదుగుదలకు పోషకాహారం ప్రముఖ పాత్ర వహిస్తుందని, ముఖ్యంగా మొదటి 1000 రోజులు బిడ్డ మెదడు అభివృద్ధికి అత్యంత కీలకమైన "బంగారు రోజులు" అని వివరిస్తూ. గర్భిణీ స్త్రీలు గర్భధారణ సమయంలో తీసుకోవాల్సిన సమతుల్య ఆహారం, పాటించాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పిస్తూ. ప్రతి గర్భిణీ ఆసుపత్రిలోనే ప్రసవం జరగేలా చూసుకోవాలని, సాధ్యమైనంత వరకు సాధారణ ప్రసవానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రసవం అనంతరం ముర్రుపాలు తప్పనిసరిగా పట్టించాలని, ఆరు నెలల వరకు తల్లి పాలను మాత్రమే ఇవ్వాలన్నారు. ఆరు నెలలు పూర్తయ్యిన వెంటనే అనుబంధ పోషకాహారం ప్రారంభించి, రెండు సంవత్సరాల వరకు తల్లి పాలను కొనసాగించడం వల్ల తల్లికి రొమ్ము క్యాన్సర్ ప్రమాదం తగ్గుతుందని తెలుపుతూ. బిడ్డ ఆరోగ్యానికి, ఎదుగుదలకు ఇది ఎంతో మేలు చేసుత్నదానారు. అంగన్వాడి కేంద్రాల్లో అందిస్తున్న పోషకాహారాన్ని గర్భిణీలు, బాలింతలు సద్వినియోగం చేసుకోవా లని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మంత్రి లత, ఉప సర్పంచ్ బాజా మోహన్, సెక్టార్ సూపర్వైజర్ జ్యోతి, అండాలు, అంగన్వాడీ టీచర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.




## ఆలేరు అభివృద్ధికి సహకరించాలి

### ఆలేరు మున్సిపల్ చైర్మన్ బాలమణి భాస్కర్

ఆలేరు ఏప్రిల్ 20 ప్రజా జ్యోతి:
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ అభివృద్ధికి సహక రించాలని ఆలేరు మున్సిపల్ చైర్మన్ బాలమణి భాస్కర్ సిడి ఎంఏ




శ్రీదేవి నీ హైదరాబాదులో వారి నివాసంలో సోమవారం కలిసి కోరారు. అనంతరం యాదగిరి లక్ష్మీనరసింహస్వామి ప్రసాదాన్ని అందించారు. డిటిసిపిని కలిసి ఆలేరు మున్సిపాలిటీకి టౌన్ ప్లానింగ్ అధికారిని కేటాయించవలసిందిగా కోరారు. ఈఎంసీని కలిసి ఆలేరు మున్సిపాలిటీకి ఏ ఈ నీ కేటాయించడంతోపాటు 15 కోట్ల నగర అభివృద్ధి నిధుల పనులు 15 కోట్లు టి యు ఎఫ్ ఐ డి సి నిధుల పనులు త్వరగా త్వరగా పూర్తిచేటకు సహకరించా లని కోరారు.

### అనాధాశ్రమంలో ఏపీ సీఎం
# చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు



**మోస్రా (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 20:** మోస్రా మండలంలోని చింతకుంట గ్రామంలో ఉన్న వృద్ధుల అనాధాశ్రమంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు ఆశ్రమంలో కేక్ కట్ చేసి, వృద్ధులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా బోధన్ పట్టణ అధ్యక్షుడు ఎం. బాలగంగాధర్ రావు మాట్లాడుతూ, చంద్రబాబు నాయుడు 76వ జన్మదినాన్ని పురస్కరించుకుని అనాధ వృద్ధులతో కలిసి వేడుకలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం అమరావతిని రాజధానిగా అభివృద్ధి చేయడంలో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం చేపడుతున్న కార్యక్రమాలు ప్రజలను ఆకట్టుకుంటున్నాయని అన్నారు. దేశవ్యాప్తంగా ఆదర్శ ముఖ్యమంత్రిగా గుర్తింపు పొందిన నాయకుడిగా ఆయన పేరు నిలిచిందని పేర్కొన్నారు. అభివృద్ధి మరియు సంక్షేమం రెండింటినీ సమన్వయం చేస్తూ ప్రజల కోసం పనిచేస్తున్నారని తెలిపారు. ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ, మరిన్ని సంవత్సరాలు ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు పావులూరి వెంకటేశ్వరరావు, విద్యార్థి విభాగం పార్లమెంట్ అధ్యక్షుడు సచిన్ పటేల్, తెలుగు యువత ప్రధాన కార్యదర్శి రావెళ్ళ శ్రీనివాస్ కుమార్, పట్టణ ఉపాధ్యక్షుడు తన్నీరు సుబ్బారావు, పట్టణ కోశాధికారి పావులూరి సుబ్బారావు, పట్టణ కార్యదర్శి వడ్లమూరి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. అనాధాశ్రమం సూపర్వైజర్ శారదతో పాటు వృద్ధులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ పార్టీ విపక్షాల
# ద్రోహంతో వీగిన మహిళా బిల్లు
– మండల పార్టీ అధ్యక్షులు సరిన్



**నవీపేట్: (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 20**మండల కేంద్రంలోని ప్రధాన రహదారిలో సోమవారం భారతీయ జనతా పార్టీ మండల పార్టీ అధ్యక్షులు ధ్యాగ సరిన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ విపక్షాలు కలిసి మహిళలకు చేసిన ద్రోహాన్ని ఎండ గడుతూ వారి దిష్టి బొమ్మను దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మహిళా అభ్యున్నతి కోసం ఎంతో ప్రతిష్టాత్మకంగా మహిళా బిల్లును తీసుకొస్తే దాన్ని కాంగ్రెస్ మరియు విపక్షాలు కలిసి మహిళల ఆత్మగౌరవం పై దెబ్బ కొట్టడం జరిగిందని వారు అన్నారు. కావున మహిళా బిల్లును వ్యతిరేకించిన పార్టీలపై మహిళలు తమ ఓటుతో ఉక్కు పాదం మోపాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మైస రాద, శ్రీకాంత్, సర్పంచ్ వంశీ మోహన్, వార్డు సభ్యులు భునాది మంజుల నాయకులు శ్రీనివాస్ గౌడ్ రాజేందర్ గౌడ్ రామకృష్ణ ప్రవీణ్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### భగభగ మండుచున్న ఎండలో ప్రజల
# దాహం తీరుస్తున్న మున్సిపల్ కార్మికుడు బలిజి సింగ్





**ప్రజా జ్యోతి బోధన్. ఏప్రిల్ 20..** నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో కార్మికుడిగా పని చేస్తూ విధుల నిర్వహణ పూర్తి చేసుకున్న. అనంతరం ఆయన మండుచున్న ఎండలో వస్తున్న ప్రజల బాధ చూడలేక చల్లటి నీళ్లు తాపి కుదిలో దాహానికి తీరుస్తున్న బలిజి సింగ్ ఈ నౌక మున్సిపల్ కార్మికులు గా కాకుండా ప్రజలకు సేవ చేయడం ఆయనకు ఆనందంగా ఉంది బోధన్ పట్టణానికి వారిని రుద్రూర్ కోటగిరి బాన్సువాడ మండలం నుంచి వచ్చే ప్రజలకు మరియు బోధన్ పట్టణ ప్రజలకు విద్యార్థులకు చల్లటి నీరు త్రాగించి కార్యక్రమం గత కొన్ని సంవత్సరాల నుండి చేయడం జరుగుతుంది ఈ రోజులలో తమ కడుపున పుట్టిన పిల్లలు తమ తల్లిదండ్రుల మాటలు వినకుండా తల్లిదండ్రులకు దాహం వేసిందంటే గ్లాసులో నీరు ఇవ్వని ఈ రోజులలో బల్జిసింగ్ అనే వాల్మీకి సమాజ్ చెందిన వ్యక్తి నిత్యం ప్రతిరోజు అందరి దాహాన్ని తీరుస్తున్నాడు బోధన్ పట్టణంలో ఇలాంటి వ్యక్తి ఉ ఒడడం బోధన్ పట్టణ ప్రజలు చేసుకున్న అదృష్టంగా భావించాలి ఎందుకంటే ఎంతోమంది ఎక్కడెక్కడ నుంచే వచ్చి బోధన పట్టణంలో తిరిగి అలసిపోయే పరిస్థితిలో ఉన్నప్పుడు వాటర్ కావాల్సి వస్తుంది ఆ వాటర్ గ్లాస్ ను నీళ్లతో వారికిచ్చి వారి దాహాన్ని తీరుస్తున్న పల్జి సింగ్ వాల్మీకి గారికి బోధన్ పట్టణ ప్రజలు ధన్యవాదాలు తెలుపుతున్నారు ఇలాంటి వ్యక్తి నుటికో కో టీ కో ఒకరు ఉంటారన్న విషయం ప్రతి ఒక్కరూ ఆలోచించుకోవాల్సిందే. ఇతరున్ని చూసి నేర్చుకోండి హిందూ ధర్మంలో మంచి వ్యక్తులు ఇంకా ఉండే ఉంటారు

# బసవేశ్వర 895 జయంతి వేడుకలు
– అంబిలి బసవరాజ్ పటేల్



**బాన్సువాడ/బీర్కూర్ ఏప్రిల్ 20 ప్రజా జ్యోతి** మహాత్మా బసవేశ్వర 895 జయంతిని పురస్కరించుకొని కామారెడ్డి జిల్లా వీరశైవ లింగాయత్ జిల్లా అధ్యక్షుడు అంబిలి బసవరాజ్ పటేల్ ఆధ్వర్యంలో జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దామరంచ భూషణం స్వామి మాట్లాడుతూ బసవేశ్వరుడు గొప్ప సామాజిక సంస్కర్త తత్వవేత్త 12వ శతాబ్దంలోని గొప్ప విప్లవాలను సృష్టించినటువంటి విప్లవకారుడు, సమాజంలో కుల మతాలు లేవనీ అందరూ సమానులే ఒకటి స్త్రీ కులం రెండు పురుష కులం రెండే రెండు కులాలు ఉన్నాయి మొట్టమొదటిసారిగా స్త్రీలను కూడా సమాన హక్కును కల్పించినటువంటి వ్యక్తి బసవేశ్వరుడు, ఎన్నో సామాజిక విప్లవాలు సృష్టించినటువంటి గొప్ప వ్యక్తి ప్రపంచంలోనే మొట్టమొదటిసారిగా పార్లమెంట్ వ్యవస్థను సృష్టించినటువంటి వ్యక్తి బసవేశ్వరుడు అన్ని వర్గాలకు సంబంధించిన విప్లవకారుడు అని ఈ విషయాన్ని మనం అందరం గ్రహించాలనీ మహానుభావుడు జయంతి సందర్భంగా సోమవారం అంగరంగ మహా వైభవంగా బీర్కుర్లో జయంతి ఉత్సవాలు నిర్వహించారు . ఈ కార్యక్రమంలో బీర్కూర్ గ్రామ సర్పంచ్ అరిగే ధర్మ తేజ , ఉప సర్పంచ్ పరమేశ్ పంతులు, పెద్దలు నాయకులు లింగాయత్ సమాజ్ పాల్గొన్నారు



### ఫతేపూర్ డంపింగ్
# యార్డ్‌ను తనిఖీ చేసిన ఎంపీవో



**ప్రజాజ్యోతి బోధన్ ఏప్రిల్ 20..** ఫతేపూర్ డంపింగ్ యార్డ్ ను తనిఖీ చేసిన ఎంపిఓ అరవింద్ సోమవారం ఫతేపూర్ గ్రామము ను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది ఫతేపూర్ గ్రామంలో ఇసుక డంపింగ్ యార్డ్ షెడ్లను వినియోగం లోకి తెచ్చి తడి పొడి చెత్తను వేరు చేయాలని ఎరువుగా మార్చాలని సిబ్బందిని ఆదేశించారు చెత్తను తగలబడితే పర్యావరణానికి హాని కలుగుతుందని నిబంధనలు అతిక్రమిస్తే సెక్రెటరీ పై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు చర్చల్లో అవగాహన కల్పించి పరిశుద్ధ నిర్వహణ మేరుగు పరచాలని సూచించారు

### మల్యాల
# సుభాష్ గౌడ్‌కు ఘన సన్మానం




**కమ్మర్‌పల్లి ( ప్రజాజ్యోతి ) ఏప్రిల్ 20 :** కమ్మర్‌పల్లి గ్రామ అభివృద్ధి కమిటీ నూతన కమిటీ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన మల్యాల సుభాష్ గౌడ్ ను సోమవారం బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. బిఆర్ఎస్ టౌన్ అధ్యక్షులు కొంటికంటి నరేందర్ నేతృత్వంలో నాయకులు, కార్యకర్తలు ఆయనకు శాలువా కప్పి, స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ అభివృద్ధిలో అందరినీ కలుపుకుని పోతూ, నూతన కమిటీ చురుకైన పాత్ర పోషించాలని ఈ సందర్భంగా నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొత్తపల్లి అశోక్, మాజీ ఎంపిటిసి మైలారం సుధాకర్ నాయకులు బద్దం బద్రి, రేంజర్ల మహేందర్, తీగల హరీష్, సంత రాజేశ్వర్, మల్కాయ్ రాజన్న, నవాబ్ భాషా, కోరే నర్సయ్య, బద్దం రాజేష్, బత్తుల వసంత్ తదితరులు పాల్గొన్నారు.

### సిరికొండ మండలం కొండూరు
# వాగులో పైప్ లైన్ పనులను
## పరిశీలించిన సూపర్డెంట్ ఇంజనీర్ రాజేందర్






**సిరికొండ ( ప్రజా జ్యోతి ) ఏప్రిల్ 20** సిరికొండ మండలంలో కొండూరు గ్రామంలో వాగులో ఆగస్టులో వర్షాలు ఉధృతి కీ పైప్ లైన్ కొట్టుక పోయింది అప్పుడు అధికారులు నీటి పైప్ లైన్ తాత్కాలికంగా వేయడం జరిగింది రానున్న వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని శాశ్వత పైప్ లైన్ వేయడానికి సర్వే చేయడం జరిగిందని కార్యక్రమంలో ఎస్సీ రాజేందర్,ఈఈ నరేష్ బాబు, డి డి ఈ శివ, ఏఈ శివకుమార్, అష్ట్రజామండల ఇన్చార్జ్ ఎస్ ఎన్ చారి, సూపర్వైజర్లు హేమంత్ అరవింద్, లైన్మెన్లు అరుణ్ రాహుల్ పాల్గొన్నారు

# బాధిత కుటుంబానికి చెక్ అందజేత
– బాధిత కుటుంబానికి 60 వేలు
– ఎమ్మెల్యే ఆదేశాల మేరకు అందజేసిన హస్తం నేతలు



**సదాశివనగర్, ఏప్రిల్ 20 (ప్రజాజ్యోతి)** సదాశివనగర్ మండలం తీర్మాన్ పల్లి గ్రామానికి చెందిన ఉప్పల్వాయి సాకలి రాజవ్వ. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న బాధితురాలికి స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్ రావు. స్పందించి తక్షణమే 60 వేల రూపాయలు అమలు చేశారు. ఎమ్మెల్యే ఆదేశానుసారం సోమవారం చెక్కు అందజేయడం జరిగింది అని ఉప సర్పంచ్ మారా రమేష్ రెడ్డి,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నా రెడ్డి సుధాకర్ రెడ్డి. అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాస్కర్ రెడ్డి. ప్రతాపరెడ్డి. రెడీ తిరుపతిరెడ్డి. మారుమోహన్ రెడ్డి. కుప్రియల్ శంకర్. గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మ బసవేశ్వర జయంతి నిర్వహణ



**కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 20. (ప్రజాజ్యోతి)** కామారెడ్డి బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహాత్మ బసవేశ్వర జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్లు విక్టర్ మరియు మధు మోహన్ మహాత్మ బసవేశ్వర చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ, మహాత్మ బసవేశ్వరుడు (1134--1196) 12వ శతాబ్దానికి చెందిన గొప్ప భారతీయ తత్వవేత్త, సంఘ సంస్కర్త, కవి మరియు లింగాయత్ ధర్మ స్థాపకుడు అని పేర్కొన్నారు. కులవ్యవస్థ, లింగ వివక్షత మరియు మూఢనమ్మకాలపై పోరాడి, 'అనుభవ మంటపం' ద్వారా సమానత్వం, సత్యం మరియు శ్రమ గౌరవాన్ని ప్రచారం చేసిన మహనీయుడు అని వివరించారు. 'కాయక కైలాసం' (కష్టపడి పనిచేయడమే కైలాసం) అనే సందేశంతో శారీరక శ్రమకు, నిజాయితీకి ప్రాధాన్యత ఇచ్చిన ఆయన జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని కొనియాడారు. సమాజానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. అలాగే బహుజన సంఘాల నాయకులు కూడా తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున్, బి.సి. అభివృద్ధి అధికారి జయరాజ్ సహాయ అభివృద్ధి అధికారి చక్రధర్ బహుజన సంఘాల నాయకులు కొత్తపల్లి మల్లయ్య, బి.సి. నాయకులు నాగరాజు, లింగాయత్ సమాజ ప్రతినిధులు కపిల ప్రభాకర్ మరియు ఇతర నాయకులు అశ్వక్, నరేష్,శాంతయ్య, స్వప్న, పవన్ తదితరులు, జిల్లా అధికారులు మరియు పలువురు ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు.

### గోశాలకు పశుగ్రాసం అందించిన
# లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సీతాలే రమేష్



**బాన్సువాడ ఆర్‌సి, ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి)** నేటి వేగవంతమైన జీవితంలో ప్రతి ఒక్కరూ తమ పనులతో బిజీగా ఉన్నప్పటికీ, కొందరు సమాజ సేవకు సమయం కేటాయిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. అలాంటి వారిలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సీతాలే రమేష్ ముందువరుసలో నిలుస్తున్నారు. నోరులేని మూగజీవాల సేవలో ఆయన చేస్తున్న కృషి గ్రామస్థుల ప్రశంసలను అందుకుంటోంది. బీర్కూర్ గ్రామానికి చెందిన సీతాలే రమేష్ తనతో పాటు యువకుల సహకారంతో గోశాలలకు సేవ కార్యక్రమాలు చేపడుతున్నారు. ఈ క్రమంలో బోధన్‌లోని ఏకచక్రేశ్వర గోశాలకు 100 గడ్డికట్టల పశు గ్రాసాన్ని గుత్తికొండ ఓంకార్ పంపించారు. ఈ సందర్భంగా ఓంకార్‌కు సీతాలే రమేష్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సేవా కార్యక్రమంలో గొసేవకులు మెకానిక్ నాగు, భరత్, సాయికిరణ్ తదితర గ్రామ యువకులు పాల్గొన్నారు. మూగజీవాల పట్ల ప్రేమతో చేపడుతున్న ఈ సేవా కార్యక్రమాలు సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని గ్రామస్థులు అభిప్రాయపడ్డారు.

### ఇంటర్మీడియేట్
# విద్యార్థులు కోసం ప్రత్యేక తరగతులు



**నాగిరెడ్డిపేట్, ఏప్రిల్20(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని ఆదర్శ కళాశాలలో ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఫెయిల్ అయిన,ఇంప్రూవ్మెంట్ పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు ప్రత్యేకంగా శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ రాంప్రసాద్ సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే 13వ తేదీ నుంచి సప్లిమెంటరీ పరీక్షలు ప్రారంభం కానున్నాయని,మే 12 వరకు ఫెయిల్ అయిన, ఇంప్రూవ్మెంట్ సబ్జెక్టుల్లో రాసే విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన పేర్కొన్నారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం కూడా అందిస్తామని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మెరుగైన ఫలితాలు సాధించాలని కోరారు.

### ఆదర్శ కళాశాల వసతి
# గృహాన్ని తనిఖీ చేసిన తహాశీల్దార్





**నాగిరెడ్డిపేట్,ఏప్రిల్20(ప్రజాజ్యోతి):**99 రోజుల ప్రజా పాలనా ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని ఆదర్శ కళాశాల వసతి గృహాన్ని తహాశీల్దార్ బిక్షపతి సందర్శించి తనిఖీ చేసారు. వసతి గృహాల్లో విద్యార్థులకు అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించి,విద్యార్థుల బస చేసే గదులు,మరుగుదొడ్లు తనిఖీ చేశారు. విద్యార్థులకు అందుతున్న సదుపాయాలను, సమస్యలను హాస్టల్ వార్డెన్ నిర్మలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తహాశీల్దార్ మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యంగా ఉండేందుకు చర్యలు తీసుకుంటూ వసతి గృహాన్ని పరిశుభ్రంగా ఉంచాలని,మెనూ ప్రకారం భోజనం అందించాలని,వసతి గృహంలోని మరుగుదొడ్లను శుభ్రంగా ఉంచాలని,వసతి గృహం చుట్టూ ఉన్న పిచ్చి మొక్కలను తొలిగించాలని హాస్టల్ వార్డెన్ నిర్మలకు ఆదేశించారు. ఈ నివేదికను జిల్లా కలెక్టర్ సమర్పిస్తామని ఆయన తెలిపారు. తహాశీల్దార్ వెంట ఆర్ఐ మహేందర్ కుమార్,జిపివో సాయిలు ఉన్నారు.

# మహిళా సాధికారతకు కుట్టు శిక్షణ ప్రారంభం



**రాజంపేట ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి జిల్లాలో మహిళా సాధికారతకు దోహదపడే శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. స్వయం సహాయక సంఘాల మహిళలకు ఉపాధి అవకాశాలను పెంపొందించేందుకు పాఠశాల దుస్తుల కుట్టుపై నాలుగు రోజుల శిక్షణ నిర్వహిస్తున్నారు. కామారెడ్డి పట్టణంలోని పెద్ద బజార్ ప్రాంతంలోని శిక్షణ కేంద్రంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో రాజంపేట మండలం నుంచి మొత్తం 19 మంది మహిళలు పాల్గొంటున్నారు. అదనపు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి విజయలక్ష్మి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మహిళలు ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించాలని ఆమె ఆకాంక్షించారు. శిక్షణలో యంత్ర వినియోగం, కొలతలు, కత్తిరింపు, కుట్టు విధానాలు, నాణ్యత ప్రమాణాలపై బోధిస్తున్నారు. శిక్షణ పూర్తయ్యాక పాల్గొన్న వారికి ధృవపత్రాలు అందజేయనున్నారు. ఈ కార్యక్రమం ద్వారా మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు పెరిగి కుటుంబాల ఆర్థిక స్థితి మెరుగుపడుతుందని అధికారులు తెలిపారు.



# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

– మినీ గురుకులంలో మధ్యాహ్న భోజనం పరిశీలన
– వసతి గృహంలో సమస్యల పరిష్కారానికి కృషి
– జిల్లా సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్





కౌడిపల్లి ప్రజా జ్యోతి ఏప్రిల్20 మినీ గురుకులం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని స్థానిక సర్పంచ్ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు జిల్లా సర్పంచులపోరం ఉపాధ్యక్షులు చంద్రం కృష్ణ గౌడ్ సూచించారు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సంక్షేమ వారోత్సవాల్లో నేపథ్యంలో మొదటి రోజున సంక్షేమ పాఠశాలలు, వసతి గృహాల వంట గదులు, పరిసరాలు, పరిశుభ్రత, పారిశుద్ధ్య నిర్వహణ, ఆహార నాణ్యతపై అవగాహన కింద సోమవారం మండల కేంద్రంలోని మినీ గురుకుల వసతి గృహాన్ని కౌడిపల్లి సర్పంచ్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు జిల్లా సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కృష్ణ గౌడ్ వసతి గృహం లోని అన్ని గదులను పరిశీలించి మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు అనంతరం వసతి గృహంలో మధ్యాహ్న భోజనం చేశారు. భోజనం బాగుందని అన్నారు ఇలాగే ప్రతిరోజు విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. వసతి గృహం వంటగది పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి ప్రిన్సిపల్ ఫణి కుమార్ తో చర్చించారు హాస్టల్ సమస్యలను ముఖ్యంగా విద్యార్థులకు తాగునీటి సమస్య గూర్చి తెలపడంతో సమస్య పరిష్కరిస్తారని కృష్ణ గౌడ్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మినీ గురుకులం ఇంచార్జ్ ప్రిన్సిపల్ ఫణికుమార్, మారోని, మాధవి, శోభారాణి ,ప్రమీల, వైష్ణవి సరోజ, లలిత, కవిత, శైలజ, మాధవి, వార్డు సభ్యులు దేవేందర్ రమేష్ నాయక్ నాయకులు సత్యనారాయణ గౌడ్, రాగుల భూమయ్య పటేల్, దర్జీ రమేష్, అశోక్ నాయి, తదితరులు పాల్గొన్నారు.

## కౌడిపల్లి మండలంలో రాష్ట్ర ఎస్సీ,
# ఎస్టీ చైర్మన్ బక్కి వెంకటయ్య జన్మదిన వేడుకలు




కౌడిపల్లి ప్రజా జ్యోతి ఏప్రిల్ 20 కౌడిపల్లి మండల పరిధిలోని వెంకట్రావుపేటలో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య 59వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మెదక్ జిల్లా మాల మహానాడు జిల్లా అధ్యక్షులు కల్లూరు సంజీవ, అంబేద్కర్ సంఘం జిల్లా నాయకులు ఊరట్ల శివ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కల్లూరు సంజీవ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీలపై జరుగుతున్న అన్యాయాలను ఎక్కడికక్కడ ఎండగడుతూ, దళితుల పట్ల ఎనలేని సేవలు అందిస్తున్న వెంకటయ్య గారు ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు మన్నె బిక్షపతి, బేగరి రాములు, శీను, , నిరుడి యాదమ్మ, బేగరి లక్ష్మి, సుంచు తులసమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడి
# మీ పిల్లల భవిష్యత్తుకు బలమైన పునాది

– ప్రధానోపాధ్యాయులు పట్లూరి లక్ష్మణ్




తూప్రాన్ (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 20: సోమవారం తూప్రాన్ పట్టణంలోని 3వ వార్డులో ఎంపీపీ ఎస్ తూప్రాన్ ప్రధానోపాధ్యాయులు పట్లూరి లక్ష్మణ్ ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఇంటింటికి వెళ్లి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. మా పాఠశాలలో ప్రీ ప్రైమరీ తరగతులు ( ఎల్ కె జి యూకేజీ) ప్రారంభించామని, మూడు సంవత్సరాలు పూర్తయిన పిల్లలను పాఠశాలలో చేర్పించాలని కోరారు. ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్న 1 నుండి 5వ తరగతి విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలకు పంపించాలని సూచించారు.మా పాఠశాలలో 1 నుండి 5వ తరగతి వరకు ఇంగ్లీష్ మాధ్యమంలో బోధన జరుగుతుందని, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉన్నారని తెలిపారు. విద్యార్థులకు ఏఐ ఆధారిత కంప్యూటర్ శిక్షణ అందిస్తున్నామని వివరించారు. అలాగే ఉచిత పుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫాం, నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందిస్తామని తెలిపారు. వారానికి మూడు రోజులు పాలు, మూడు రోజులు రాగి జావా, ప్రతిరోజు అల్పాహారం అందిస్తామని చెప్పారు.పాఠశాలలో అన్ని తరగతుల విద్యార్థులకు ఫర్నిచర్, ఫ్యాన్ల వంటి సౌకర్యాలు కల్పించామని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలకు డబ్బులు ఖర్చు చేయకుండా ప్రభుత్వ పాఠశాలలోనే మంచి విద్య అందుబాటులో ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలను కాపాడే బాధ్యత గ్రామ ప్రజలు, తల్లిదండ్రులదేనని తెలిపారు. ప్రతి తల్లిదండ్రి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి వారి భవిష్యత్తుకు పునాది వేయాలని కోరారు.

## ప్రభుత్వ ధాన్యం కొనుగోలు
# కేంద్రాలను సద్వినియోగం చేసుకోండి





సిద్ధిపేటఅర్బన్, ఏప్రిల్ 20(ప్రజాజ్యోతి):- ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకొని మద్దతు ధరకే అమ్ముకోవాలని సర్పంచులు తొడంగల వెంకటేష్, నాగుల స్రవంతి ప్రశాంత్ గౌడ్ ,అమ్ముల వెంకటయ్యలు అన్నారు.సోమవారం యాసంగి సీజన్ వడ్ల కొనుగోలు కేంద్రాలను సిద్దిపేట అర్బన్ మండలంలోని పొన్నాల,ఎన్సాన్ పల్లి, తడకపల్లి గ్రామాలలో సర్పంచుల ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సరైన సమయానికి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని , ధాన్యాన్ని నిబంధనల కనుగుణంగా ఆరబెట్టుకొని తీసుకు రావాలని రైతులకు సూచించారు. మధ్యవర్తులను నమ్మి తక్కువ ధరకు వడ్లు ప్రవేట్ వ్యక్తులకు అమ్మి మోసపోవద్దని సూచించారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పొన్నాల ఉప సర్పంచ్ సృజన సంపత్ యాదవ్, ఏఈఓ మీరా, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు బాల్ రంగం ఎన్సాన్ పల్లి ఉప సర్పంచ్ సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి




మిరుదొడ్డి, ఏప్రిల్ 20, ( ప్రజా జ్యోతి) : రైతు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుందని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సంయుక్త శ్రీధర్ అన్నారు. పండించిన ధాన్యాన్ని దళారులకు అమ్మి, రైతులు మోసపోవద్దని సూచించారు. సోమవారం మిరుదొడ్డి మండల పరిధిలోని ధర్మారం గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సర్పంచ్ శ్రీనివాస్ తో కలిసి ఏఎంసి చైర్మన్ సంయుక్త-శ్రీధర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రైతులకు ఇబ్బందులు కలగకుండా గ్రామీణ ప్రాంతాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించడం జరుగుతుందన్నారు. రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వం కొనుగోలు చేయడానికి సిద్ధంగా ఉందన్నారు. ప్రభుత్వం క్వింటాలు వరి ధాన్యానికి 2389/- మద్దతు ధర కేటాయించడం జరిగిందని తెలిపారు. ధాన్యం కొనుగోలు చేసిన కొద్ది గంటల్లోనే నేరుగా రైతుల ఖాతాల్లో ప్రభుత్వం డబ్బులు జమ చేయడం జరుగుతుందన్నారు. మాయ మాటలు నమ్మి దళారులను ఆశ్రయించి తక్కువ ధరకు ధాన్యాన్ని విక్రయించి రైతులు మోసపోవద్దన్నారు. కొనుగోలు కేంద్రానికి వచ్చే రైతులకు ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని ఐకెపి సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం నర్సమ్మ, సీసీ వైకుంఠం, వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను
# రైతులు సద్వినియోగం చేసుకోవాలి

– దేవులపల్లి యాదగిరి ఎఎంసి చైర్మన్



నంగునూర్, ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి):- కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి రైతులు మద్దతు ధర పొందాలని ఏఎంసీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి అన్నారు సోమవారం నాడు పాలమాకుల, ముండ్రాయి, రాజగోపాల్పేట, అంక్సాపూర్, గట్ల మల్యాల, రాంపూర్, గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్యాడి కొనుగోలు కేంద్రాలను ఏపీఎం శ్రీనివాస్ తో కలసి ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతు రైతులు దళరుల బారిన పడకుండా కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుకు మద్దతు ధర అందించాలనే దృక్పథంతో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని అన్నారు. ఎ గ్రేడ్ ధాన్యానికి 2389/-రూ,, లు కామన్ గ్రేడ్ ధాన్యానికి 2369/- రూ,, ల మద్దతు ధర ప్రభుత్వం అందజేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ సాదుల పవన్ డైరెక్టర్లు ఐలయ్య ఇమ్రాన్ రంగారెడ్డి ఏవో గీతా ఏఈఓ చైతన్య సీసీ లు శ్రీనివాస్ లింగం మల్లేశం సేనాపతి ప్రేమలత ఆయా గ్రామాల సర్పంచులు ఓజాల్. జిడ్డి చామంతి. మయోజు పద్మ. చేర్యాల వాణి. ఆయాల గ్రామాల మార్కెటింగ్ కమిటీ సభ్యులు వివోఏలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అండగా నిలుస్తాం

– సర్పంచ్ బండారు కవిత స్వామిగౌడ్



తొగుట, ఏప్రిల్ 20 (ప్రజాజ్యోతి): మట్టిని నమ్ముకుని చెమటోడ్చి దేశానికి అన్నం పెట్టే రైతు సోదరుల సేవలు అమూల్యమని, రైతుల త్యాగాన్ని ఎప్పటికీ మరువలేమని, వారికి ఎల్లప్పుడూ అండగా నిలుస్తామని తొగుట మండలం వెంకట్రావుపేట గ్రామ సర్పంచ్ శ్రీమతి బండారు కవిత స్వామిగౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా 2018-19 సంవత్సరానికి సంబంధించిన ఆర్ఓఆర్ దరఖాస్తుదారులకు నోటీసులను పంపిణీ చేశారు. నోటీసులు స్వీకరించిన తర్వాత తదుపరి పట్టా ప్రక్రియ త్వరలో ప్రారంభమవుతుందని, రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని భరోసా ఇచ్చారు. రైతుల హక్కుల సాధనలో ప్రతి అడుగులోనూ గ్రామ పంచాయతీ రైతులతోనే ఉంటుందని, సమస్యలు వచ్చినా వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.రైతు బాగుంటేనే గ్రామం బాగుంటుందని రైతు సంక్షేమమే తమ మొదటి ప్రాధాన్యం అని పేర్కొన్నారు.

## ఘనంగా శ్రీ విశ్వగురు
# బసవేశ్వర జయంతి ఉత్సవాలు



కొండపాక ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి ):- కుకునూరుపల్లి మండల పరిధిలోని తిప్పారం గ్రామంలో శ్రీ విశ్వగురు బసవేశ్వర జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిద్దిపేట జిల్లా లింగాయత్ గౌరవ అధ్యక్షులు, కుకునూరుపల్లి మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు ఆకుల భద్రప్ప హాజరయ్యారు. కుకునూరుపల్లి మండల లింగాయత్ అధ్యక్షులు కోరే ఆంజనేయులు, తిప్పారం గ్రామ లింగాయత్ అధ్యక్షులు కోరే మల్లేశం ఆధ్వర్యంలో ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. బసవేశ్వరుడు కులమతాలకు అతీతంగా సమానత్వాన్ని బోధిస్తూ అనుభవ మంటపాన్ని ఏర్పాటు చేసిన మహానుభావుడని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. ఆయన ఆలోచనలు సమాజానికి మార్గదర్శకమని అందరూ స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో కుకునూరుపల్లి సర్పంచ్ మల్లం ఐలయ్య, ఉప సర్పంచ్ దొంతి సత్తయ్య, మాజీ సర్పంచులు పోల్కంపల్లి నరేందర్, కాసం నవీన్, నాయకులు ఇండ్ల కనకయ్య, పిష్కా అమరేందర్, వార్డు సభ్యులు, మండలంలోని లింగాయత్ నాయకులు మరియు సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా అక్షయ తృతీయ
# శుభదినాన బసవేశ్వర జయంతి వేడుకలు




కొమురవెల్లి, ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి);- అక్షయ తృతీయ పర్వదినాన్ని పురస్కరించుకుని కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానంలో మహాత్మా బసవేశ్వర 893వ జయంతి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో మహాగణపతి పూజతో పాటు మహాత్మా బసవేశ్వరుల పూజా కార్యక్రమాలు నిర్వహించగా, ఆదిత్య పరాశ్రీ అంబాత్రయ క్షేత్ర మహాస్వాముల వారు ప్రత్యేకంగా పూజలు చేశారు. మహాత్మా బసవేశ్వరులు కర్ణాటకలోని బాగేవాడి గ్రామంలో 1131లో జన్మించి, సమాజంలో ఉన్న అనేక దురాచారాలను నిర్మూలించేందుకు కృషి చేశారు. అస్పృశ్యత, బాల్యవివాహాలు, అంటరానితనం, లింగ వివక్షత వంటి సామాజిక కీడులను వ్యతిరేకిస్తూ సంస్కరణలు తీసుకువచ్చారు. అనుభవమంటపం స్థాపించి అన్ని వర్గాల ప్రజలకు సమాన అవకాశాలు కల్పించారు. వచన సాహిత్యంతో ప్రజలకు మార్గదర్శకత్వం చూపించారు. బసవేశ్వరులు కర్ణాటకలో బిజ్జల మహారాజు వద్ద ప్రధాన మంత్రిగా పనిచేసి, ప్రతిరోజు వేలాది జంగమూర్తులకు అన్నప్రసాదం అందించి తరువాత తాను భోజనం చేసే ఆచారాన్ని పాటించారు. బీదల సేవ, సమాన హక్కులు, ఆహారం--విద్య--వైద్యం ప్రతి మనిషికి హక్కులని అప్పటి నుంచే ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఏఈఓ సుదర్శన్, శ్రీనివాస్, ఆలయ ప్రధాన అర్చకులు మహదేవుని మల్లికార్జున్, అర్చక సిబ్బంది, సిద్దిపేట వీరశైవ లింగాయత్ సమాజం అధ్యక్షులు మహదేవుని శ్రీనివాస్, గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు. పూజల అనంతరం భక్తులకు ప్రసాదం పంపిణీ చేసి ఆశీర్వాదాలు అందించారు.

# సాగుకు సర్కారు సాయం

– 'రైతు నేస్తం' కార్యక్రమాన్ని వీక్షించిన రైతులు.!



నర్సాపూర్, ఏప్రిల్ 20 (ప్రజాజ్యోతి) మండలంలోని లింగాపూర్, ఆవంచ రైతు వేదికల్లో సోమవారం నిర్వహించిన 'రైతు నేస్తం' కార్యక్రమం సందడిగా సాగింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా 'రైతు భరోసా' నిధులను విడుదల చేయగా.. అధికారులు, రైతులు ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. ఏడీఏ సంధ్యారాణి, ఎంఏఓ దీపిక మాట్లాడుతూ, సాగుకు ముందే ప్రభుత్వం పెట్టుబడి సాయం అందించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. సర్పంచ్‌లు శ్రీనివాస్ గుప్తా, బుజ్జి, ఏఈఓలు దుర్గాప్రసాద్, రుతు, లక్ష్మి మరియు రైతులు పాల్గొన్నారు.

# జనగణనను విజయవంతం చేయాలి

– కలెక్టర్ ప్రతిమా సింగ్





కౌడిపల్లి, ఏప్రిల్ 20 (ప్రజాజ్యోతి) 2027 డిజిటల్ జనగణనను విజయవంతం చేసేందుకు ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు పూర్తి అవగాహనతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ సూచించారు. కౌడిపల్లిలోని జిల్లా పరిషత్ పాఠశాలలో మూడు రోజుల పాటు నిర్వహించే శిక్షణ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. డిజిటల్ పద్ధతిలో జరిగే ఈ గణనలో ఎన్యుమరేటర్లు చాలా జాగ్రత్తగా ఉండాలని, శిక్షణలో చెప్పే ప్రతి అంశాన్ని శ్రద్ధగా నేర్చుకోవాలని చెప్పారు. శిక్షణ సమయంలో ఎన్యుమరేటర్లకు వచ్చే సందేహాలను ఆమె స్వయంగా అడిగి తెలుసుకుని నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రామకృష్ణ, డిప్యూటీ తహసీల్దార్ జహీర్, ఆర్ఐ విజయలక్ష్మి మరియు సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# ఉచిత దంత వైద్య శిబిరం





నంగునూర్, ఏప్రిల్ 20(ప్రజా జ్యోతి):- మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలో సోమవారం నాడు సిద్దిపేటకు చెందిన శ్రీనివాస సూపర్ స్పెషాలిటీ దంత వైద్యశాల ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ ఈరోజు వెంకటాపూర్ గ్రామంలో ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించడం జరిగిందని సుమారుగా 300 మందికి దంత వైద్య పరీక్షలు నిర్వహించి వారికి కావాల్సిన సలహాలు సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు అలాగే వారికి కావలసిన మందులు కూడా అందించడం జరిగిందన్నారు. గ్రామ సర్పంచ్ సంతోష్ రెడ్డి తో పాటు ఉపసర్పంచ్ పంచాయతీ కార్యదర్శి పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

– జిల్లా కలెక్టర్ దీపక్ తివారి





**వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 20 (ప్రజాజ్యోతి) :** జిల్లాలో నిర్వహిస్తున్న "ప్రజావాణి" కార్యక్రమంలో అందిన ప్రతి ఫిర్యాదును సత్వరంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ హాల్లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను వివరించి దరఖాస్తులు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, స్వీకరించిన ప్రతి వినతిపై వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులకు స్పష్టమైన సూచనలు ఇచ్చారు. ముఖ్యంగా భూసంబంధిత సమస్యలు, విద్యుత్, పింఛన్లు, రేషన్ కార్డులు, గృహనిర్మాణం, వ్యవసాయం, ఉపాధి వంటి అంశాలపై మొత్తం 125 ఫిర్యాదులు అందినట్లు తెలిపారు. ప్రజావాణి కార్యక్రమం ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని త్వరితగతిన పరిష్కరించేందుకు ఒక మంచి వేదికగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఫిర్యాదును సమయపాలనతో పరిశీలించి పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పి సీఈఓ సుధీర్, ఆర్డీఓ వాసు చంద్ర, డీఆర్డీఓ శ్రీనివాస్, మైనారిటీ అధికారి రాజేశ్వరి తదితర జిల్లా అధికారులు, మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.

## వసతి గృహాల్లో పారిశుద్ధ్యం, భోజన నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

– అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ దీపక్ తివారి






**వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి):** వసతి గృహాల్లో పారిశుద్ధ్యం, నాణ్యమైన భోజనంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి సూచించారు. 99 రోజుల ప్రజాపాలన–ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రారంభమైన సంక్షేమ వారోత్సవాల తొలి రోజు సందర్భంగా సోమవారం జిల్లా కేంద్రంలోని ఎస్సీ, బీసీ బాలుర వసతి గృహాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వంట గదులు, పరిసరాల పరిశుభ్రత, ఆహార నాణ్యతను పరిశీలించి, మెనూ ప్రకారం శుభ్రంగా, రుచికరంగా భోజనం అందించాలని ఆదేశించారు. వంటకు ఉపయోగించే సరుకులు నాణ్యమైనవిగా ఉండాలని, ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని పేర్కొన్నారు. వసతి గృహాల పరిసరాల్లో ఎల్లప్పుడూ పరిశుభ్రత పాటించాలని, అవసరమైన మరమ్మత్తు పనులను విద్యార్థులు తిరిగి వచ్చేలోపు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ వెల్ఫేర్ అధికారి జయపాల్ రెడ్డి, మాధవ రెడ్డి, ఎంపీడీవో వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి బాలలే రేపటి పౌరులు

– ఉప సర్పంచ్ స్వరూప,వార్డ్ సభ్యులు
– ప్రభుత్వ పాఠశాలకు ఎల్ఈడి టీవీ అందజేసిన ఉప సర్పంచ్,వార్డ్ సభ్యులు




**కొత్తూర్ ఏప్రిల్ 20 (ప్రజాజ్యోతి) :** నేటి బాలలే రేపటి పౌరులు అని ఉప సర్పంచ్ స్వరూప, వార్డ్ సభ్యులు అన్నారు. సోమవారం కొత్తూరు మండలంలోని మల్లాపూర్ ప్రాథమిక పాఠశాలకు సొంత ఖర్చులతో 32 ఇంచుల ఎల్ఈడి కలర్ టీవీని ఉప సర్పంచ్ స్వరూప, వార్డు సభ్యులు చిర్ర సంతోష, సురేందర్ రెడ్డి వరుణ్ గౌడ్, చిర్ర ప్రశాంత్, మాజీ సర్పంచ్ చిర్ర సాయిలు,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మధుసూదన్ రావులతో కలిసి ఎల్ఈడి టీవీని అందజేశారు. టీవీని అందజేసిన ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు ఉపాధ్యాయులు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు, ఉపాధ్యాయులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు.అలాగే పాఠశాలలో ఉన్న మౌలిక సదుపాయాలు తరగతి గదులు తాగునీరు మరుగుదొడ్లు వంటి సమస్యలను కూడా పరిశీలించారు విద్యార్థులు ఉపాధ్యాయులు తెలిపిన సమస్యలను వెంటనే సంబంధిత అధికారులతో చరవాణి ద్వారా మాట్లాడి ఆ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉషారాణి, ఉపాధ్యాయుడు శ్రీనివాసరావు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పెంజర్లకు గ్రేడ్ వన్ గ్రంథాలయం కావాలి..

– పెంజర్ల సర్పంచ్ ఎర్రోళ్ల జగన్
– గ్రంథాలయ చైర్మన్ మధుసూదన్ రెడ్డికి విజ్ఞప్తి



**కొత్తూర్ ఏప్రిల్ 20 (ప్రజాజ్యోతి) :** కొత్తూరు మండలం పెంజర్ల గ్రామంలో గ్రేడ్ వన్ గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయాలని గ్రామ సర్పంచ్ ఎర్రోళ్ల జగన్ కోరారు. ఈ మేరకు గ్రంథాలయ చైర్మన్ మధుసూదన్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. గ్రామంలో విద్యావంతల సంఖ్య అధికంగా ఉన్నందున ఇక్కడ గ్రంథాలయం అవసరం ఉందని, విద్యార్థులకు కూడా ఇది ఎంతో ఉపకరిస్తుందని ఆయన వెల్లడించారు. ఈ మేరకు గ్రంథాలయ చైర్మన్ కు విజ్ఞప్తి చేశామన్నారు. దీనికి ఆయన సానుకూలంగా స్పందించారని సర్పంచ్ వివరించారు.

## ట్రాఫిక్ ఉల్లంఘనలకు జరిమానా విధించిన ఎస్సై బొలిశెట్టి శ్రీనివాస్




**అబ్దుల్లాపూర్ మెట్టు ఏప్రిల్ 20 (ప్రజాజ్యోతి) :** హయత్ నగర్ విజయవాడ జాతీయ రహదారి కుంట్లూరు రోడ్డు నుండి మదర్ డైరీ వరకు రోడ్డుకు ఇరువైపులా ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించి ఏర్పాటు చేసుకున్న డబ్బాలు, కూరగాయలు,పండ్లు విక్రయించే తోపుడు బండ్లు,ఇతర చిరు వ్యాపారులు స్వచ్ఛందంగా అక్కడి నుండి తొలగించుకోవాలని వనస్థలిపురం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ బొలిశెట్టి శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు.రోడ్డుపైన వ్యాపారాలు నిర్వహిస్తూ ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారికి ఆయన తన సిబ్బందితో కలిసి జరిమానాలు విధించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హయత్ నగర్ నుండి కుంట్లూరు వెళ్లే రోడ్డులో రోడ్డుకు ఇరువైపులా అక్రమ నిర్మాణాలను ఏర్పాటు చేసుకొని కొందరు వ్యాపారాలు నిర్వహిస్తున్నారని, దీనివలన ఈ మార్గంలో నిత్యం రాకపోకలు కొనసాగించే వాహనదారులు బాటసారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. కొందరు రోడ్డు ప్రక్కన డబ్బాలు ఏర్పాటు చేసుకొని తమ వ్యాపారాలకు సంబంధించిన సామాగ్రిని రోడ్ల పైన ఉంచడం జరుగుతుందన్నారు. దీంతో ఈ మార్గంలో రోడ్డు ప్రమాదాలు తరచుగా చోటు చేసుకుంటున్నా యన్నారు. ఎన్నిసార్లు తమ వ్యాపారాలను ఇక్కడి నుండి తొలగించుకోవాలని విజ్ఞప్తి చేసినా కూడా పెడచెవిన పెడుతున్నారన్నారు. రోడ్డు ప్రమాదాల వలన ఎలాంటి ప్రాణనష్టం వాటిల్లకముందే అక్రమ నిర్మాణదారులు తమ వ్యాపారాలను స్వచ్ఛందంగా తొలగించుకోవాలని లేని పక్షంలో చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనులకు వారు జరిమానాలు విధిస్తూ హితవు పలికారు. గత సంవత్సరంలో కుంట్లూరు రోడ్డులో అక్రమంగా ఏర్పాటు చేసుకున్న డబ్బాలను తోపుడుబండ్లను జిహెచ్ఎంసి సిబ్బంది తొలగించారని, తొలగించిన వారం రోజుల లోపే తిరిగి ప్రత్యక్షమయ్యాయి అన్నారు.ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు కఠిన చర్యలు తీసుకునే వరకు వేచి చూడవద్దని ఆయన హెచ్చరించారు.

## సీఎం చంద్రబాబు నాయుడు నేటి యువతకు ఆదర్శప్రాయుడు

– తెలంగాణ తెలుగు యువత మాజీ అధికార ప్రతినిధి సింగిరెడ్డి మురళీధర్ రెడ్డి






**అబ్దుల్లాపూర్ మెట్టు ఏప్రిల్ 20 (ప్రజాజ్యోతి) :** స్వర్ణాంధ్ర నిర్మాత,నేటి యువతకు ఆదర్శప్రాయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి, తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదినోత్సవ వేడుకలను హయత్ నగర్‌లో తెలంగాణ తెలుగు యువత మాజీ అధికార ప్రతినిధి సింగిరెడ్డి మురళీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. హయత్ నగర్‌లోని సుదీర్ ఫౌండేషన్ అనాధాశ్రమంలో చిన్నారు లతో కలిసి కేక్ కట్ చేసి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను వారి సమక్షంలో జరుపుకున్నారు. ఈ సందర్భంగా సుధీర్ ఫౌండేషన్ కు తమ వంతుగా 76 కేజీల బియ్యాన్ని అందించడం జరిగింది. ఈ సందర్భంగా సింగిరెడ్డి మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు నిండు నూరేళ్లు ఆయురా రోగ్యాలతో వర్ధిల్లాలని ఆయన పాలనలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఆయన చేసిన అభివృద్ధి చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. తెలుగు ప్రజలకు ఆయన మరింత సేవ చేసుకునే అవకాశాన్ని కలియుగ దైవం ఏడుకొండలస్వామి, విజయవాడ ఇంద్రకీలాద్రి అమ్మవారు ప్రసాదించాలని ఆయన వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో హయత్ నగర్ డివిజన్ అధ్యక్షులు మరాటి బిక్షపతి, ఎల్బీనగర్ నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షుడు కాటేపాక ప్రవీణ్ కుమార్, సాహిత్ కుమార్, సంతోష్ కుమార్, రాజు నాయక్, బాలు నాయక్, వినోద్ నాయక్ తెలుగు యువత నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలు

ఘనంగా నిర్వహించిన కట్టా వెంకటేష్ గౌడ్



**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 20 (ప్రజాజ్యోతి) :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ పుట్టిన రోజు సందర్భంగా తెలుగుదేశంపార్టీ కార్యకర్తలు నాయకులు అభిమానులు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరుపుకుంటున్న పుట్టినరోజు వేడుకలలో భాగంగా శేర్లింగంపల్లి నియోజకవర్గ టిడిపి ఆఫీసులో టిడిపి కార్యకర్తల ఆధ్వర్యంలో కట్టా.వెంకటేష్ గౌడ్ చేతులమీదుగా కేక్ కట్ చేసి టిడిపి శ్రేణుల ఆనందోత్సాహాల మధ్య మన నాయకుడి పుట్టినరోజు వేడుకలను ఘనంగా జరుపుకోవడం జరిగినది. ఇదే సందర్భంలో మియాపూర్ లోని నీలిమ హిల్స్ అపార్ట్మెంట్ ప్రెసిడెంట్‌గా ఈ మధ్యనే ఎన్నికైన దాసరి అమర్ చంద్ కు సాలువా కప్పి పూలమాల తో సత్కరించి అభినందనలు తెలియజేయడం జరిగినది. అదేవిధంగా చందానగర్ టిడిపి పార్టీ ఆఫీస్ నుంచి 50 బైకులతో ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ వరకు బైక్ ర్యాలీని నిర్వహించడం మరియు ట్రస్ట్ భవన్లో నిర్వహించబడిన చంద్రబాబు జన్మదిన వేడుకల లో కార్యకర్తలు నాయకులు అభిమానులు విశేష సంఖ్యలో పాల్గొని ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో సుభాషిణి, బి.కిషోర్ యాదవ్, పోలిన. సుబ్బారావు. సోమ. మధుమోహన్, దాసరి. అమర్ చంద్,విజయ్ కృష్ణ,శ్రవణ్ కుమార్, కోటేశ్వర రావు,రాజు, నరసింహ, సతీష్ నాయుడు, మౌలా.భాషా, రమణ,రాజేష్, శ్రీహరి యాదవ్, శివ గౌడ్, కొండలరావు, శ్రీనివాసరావు మరియు అనేక మంది తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్య కర్తలు,అభిమానులు పాల్గొనడం జరిగినది.ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసిన ప్రతి ఒక్క కార్యకర్తకు నాయకులకు అభిమానులకు పేరుపేరునా మనః సుమాంజలులు తెలియజేస్తున్నాము అని అన్నారు.

## ఘనంగా బసవేశ్వర జయంతి వేడుకలు పీఏసీ చైర్మన్ గాంధీ

హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు



**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 20 (ప్రజాజ్యోతి) :** మహాత్మా బసవేశ్వర 893వ జయంతి సందర్భంగా హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయ్ ఆధ్వర్యంలో హఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని హుడా కాలనీలో నిర్వహించిన బసవేశ్వర జయంతి వేడుకలలో ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించి, 200 మంది మహిళ సోదరిమణులకు చీరలను పంపిణీ చేసిన పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ... మహాత్మ శ్రీ బస్వేశ్వర 893వ జయంతి శుభాకాంక్షలు తెలియచేసారు. హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయ్ ఆధ్వర్యంలో ఘనంగా బస్వేశ్వరుడి జయంతి వేడుకలు నిర్వహిం చుకోవడం గొప్ప విషయం అని, బస్వేశ్వరుడి జయంతి సందర్భంగా పేద మహిళలకు చీర లను అందచేయడం చాలా గొప్ప విషయం అని కొండా విజయ్ సామాజిక సేవలను పిఎసి చైర్మన్ గాంధీ కొనియాడారు.విద్య, సమాజం,సమానత్వం గురించి పోరాటం చేసిన మహనీయుడు, సామాజిక ఆధ్యాత్మిక విప్లవకారుడు బసవేశ్వరుని జయంతి సందర్భంగా వారికివే మా నివాళులు. హైదరాబాద్ నడిబొడ్డున ట్యాంక్‌బండ్‌పై బసవేశ్వరుడి కాంస్య విగ్రహాన్ని ఏర్పాటుచేసి, ఏటా ఆయన జయంతిని అధికారికంగా నిర్వహిస్తు న్నారు. లింగాయత్ జాతి గౌరవాన్ని మరింత పెంచేలా.. లింగాయత్‌ల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలతో పాటు, కోకాపేటలో బసవ భవన్ ఏర్పాటు కోసం విలువైన స్థలం కేటాయించి రూ.10 కోట్ల నిధులను సమకూర్చడం జరిగింది. అదేవిధంగా అపూర్వ ప్రజా స్వామ్య వాది బసవేశ్వరుడు. పాల్కురి సోమనాథుడు తన ఆరాధ్య దైవమైన బస్వేశరుని పై బసవ పురాణం రాశాడు అని,ఆయన గొప్పతనాన్ని గుర్తించిన భారత ప్రభుత్వం పార్లమెంట్ ప్రాంగణంలో బస వేశ్వరుని విగ్రహాన్ని ఏర్పాటు చేసింది అని అదేవిధంగా లింగా యత ధర్మకర్త సృష్టి కర్త మహాత్మ బస్వేశ్వరుడు విశ్వ గురువు. మహా మానవతా వాది, సంఘ సంస్కర్త, కుల, మత, వర్గ,వర్ణ వ్యవస్థను రూపుమాపడనికి క్రీ.శే. 12వ శతాబ్దంలో నే పునుకున్న మొదటి సాంఘిక విప్లవ కారుడు అని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. అదే విధంగా స్త్రీ, పురుష అసమానతలు తొలగించడానికి కృషి చేసిన అభ్యుద యవాది అని, దళితులకు ఆలయ ప్రవేశం కలిపించిన ప్రగతి శీలి అని, మొట్టమొదట కులాంతర వివాహం చేసిన గొప్ప సంఘసంస్కర్త అని,తన కాలపు సమాజ జీవితంలో వెలుగులు నింపిన మహనీయుడు బసవన్న అని, ముక్త సమాజ వైతాళికుడు, జగమెరిగిన శ్రేష్ఠ దార్శనికుడు,సామాజిక వ్యవస్థలో సమానత్వం ఉండలని ఆకాంక్షించారు. మనుషులు అంత శాంతి సామరస్యలతో సహజీవనం జరుపాలని బోధించారు.సుఖ సంతోషాలకు కష్టపడి పనిచేయాలని, నిరాడంబరంగా జీవించాలని, అనాదిగా వస్తున్న మూఢ నమ్మకాలను, ఆచారాలను బసవన్న తీవ్రంగా ఖండించారు అని, పిఎసి చైర్మన్ గాంధీ ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, మల్లికార్జున్ శర్మ, బుచ్చిరెడ్డి, మహిళలు పాల్గొన్నారు.

## కోడిచెర్ల తండా పంచాయతీ కార్యదర్శిని బదిలీ చేయాలి

– రంగారెడ్డి కలెక్టరేట్ ప్రజావాణిలో ఫిర్యాదు
– పంచాయతీ కార్యదర్శిని బదిలీ చేయకుంటే డిప్యూటీ సర్పంచ్‌తో కలిసి వార్డ్ సభ్యులు రాజీనామా చేస్తాం



**కొత్తూర్ ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి) :** కొత్తూరు మండల పరిధిలోని కోడిచెర్ల తండా గ్రామ పంచాయతీలో పంచాయతీ కార్యదర్శిని బదిలీ చేయాలని డిప్యూటీ సర్పంచ్ స్వప్న రాందాస్ నాయక్ ఆధ్వర్యంలో వార్డ్ సభ్యులతో కలిసి రంగారెడ్డి కలెకరెట్ ప్రజావాణిలో పంచాయతీ కార్యదర్శి గుడాల మౌనిక గ్రామ పంచాయతీ ఏర్పాటు అయినప్పటి నుండి దాదాపు 7 సంవత్సరాల నుండి కొడిచెర్ల తండాకు పంచాయతీ కార్యదర్శిగా కొనసాగుతున్నారు.పళ్ళు సార్లు కార్యదర్శి పై అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికిని పంచాయతీ కార్యదర్శిని బదిలీ చేయడం లేదు.డిప్యూటీ సర్పంచ్ వర్గం,సర్పంచ్ వర్గాల మధ్యలో విభేదాలు సృష్టిస్తూ చాడీలు చెప్తు సర్పంచ్ వర్గానికి అనుకూలంగా ఉంటున్నారని అదేవిదంగా సాధారణ బాడీ మిట్టింగ్‌లో తీర్మానాలు ఏకగ్రీవంగా ఆమోదం పొందినప్పటికిని తీర్మానాలు ఇవ్వకుండా పంచాయతీ కార్యదర్శి తన దగ్గర పెట్టుకొని రెండు వర్గాల మధ్య పంచాయతి సృష్టిస్తున్నారని, కార్యదర్శిని తీర్మానం ఇవ్వమని వార్డు సభ్యులు అడిగితే సర్పంచ్ తీర్మానం మీద సంతకం చేయలేదు.అని వార్డు సభ్యులతో వాదించడం జరుతుందని వార్డు సభ్యులు తమ గోడును కలెక్టర్ కి వినిపించారు.ఇప్పటికి అంగన్వాడీ తీర్మానం, డ్వాక్రా భవన్ తీర్మానం,ప్రభుత్వ భూమి 260 సర్వాయ్ నంబర్ ఫెన్సింగ్ తీర్మానం,తన దగరే పెట్టుకొని సర్పంచ్ సిగ్నిచర్ చేయలేదు. అని చెప్తూ సర్పంచ్ వర్గానికి సంబందించిన పనులకు మాత్రం ఎప్పటికి అప్పుడు తీర్మానాలు ఇస్తూ సహకరిస్తునరాని ఒక ప్రభుత్వ అధికారి అయి ఉండి ఒక వర్గానికి అనుకూలంగా ఉంటున్నారని పంచా యతీ కార్యదర్శి బదిలీ అయితే మా గ్రామ పంచాయతీలో ఎటువంటి ఘర్షణ వాతావరణానికి తావు ఉండబోధమోనని ఆశాభావం వ్యక్తం చేశారు.డిప్యూటీ సర్పంచ్ స్వప్న రాందాస్ నాయక్.ఇప్పటికి పంచాయతీ కార్యదర్శుని బదిలీ చేయాలనీ పంచాయతీ కార్యదర్శిని పై అధికారులను (ఎంపీఓ,ఎంపీడీఓ, డిఎల్పిఓ, డిపిఓ)ను పలూసార్లు పిర్యాదులు చేసినప్పటికి పంచాయతి కార్యదర్శిని మాత్రం బదిలీ చేయడం లేదు.ఒకవేళ చివరి ప్రయత్నంగా ఈరోజు కలెక్టర్ కి పిర్యాదు చేయడం జరిగింది.ఒకవేళ ఇప్పటికి బదిలీ కాకుంటే మాత్రం,5గురు వార్డు సభ్యులు (సంతోష్ నాయక్, వినోద్ నాయక్,లలిత భాస్కర్ నాయక్,స్వప్న రాందాస్ నాయక్,బిచ్య నాయక్) తమ వార్డు సభ్యుల పదవులకు రాజీనామా చేయడానికి సిద్ధంగా ఉంటామని కానీ గ్రామ పంచాయతీలో ఆ కార్యదర్శి గుడాల మౌనిక ఉన్నతవరకు గ్రామ పంచాయతీలో కాళ్ళు పెట్టబొమని తేల్చిచెప్పారు.

**సానుకూలంగా స్పందించిన కలెక్టర్ :** కార్యదర్శి బదిలీ అయ్యేటట్టు ఆదేశాలు జారీ చేస్తానని సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సంతోష్ నాయక్,వినోద్ నాయక్, లలిత భాస్కర్ నాయక్,బిచ్య నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంచిన సర్పంచ్



**కొడంగల్ ఏప్రిల్ 20 ప్రజాజ్యోతి :** కోడంగల్ మండలము ఉడీ మేశ్వరం గ్రామంలో ఉపాధి హామీ కూలి పనులు నిర్వహిస్తున్న కూలీలందరికీ ఉడీ మేశ్వరం సర్పంచ్ కుమ్మరి శ్రీనివాస్ ఫీల్డ్ అసిస్టెంట్ జనార్ధన్ తో కలిసి ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. అనంతరం సర్పంచ్ కుమ్మరి శ్రీనివాస్ మాట్లాడుతూ ఎండలు చాలా తీవ్రంగా ఉన్నాయని అందునా వేసవి కాలం కావడంతో ప్రతి ఒక్కరూ ఓఆర్ఎస్ ప్యాకెట్లను ప్రతి ఒక్కరూ దగ్గర ఉంచుకోవాలని దాహం వేసినప్పుడు నీళ్లల్లో ఓఆర్ఎస్ పొడిని కలుపుకొని తాగాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధిహామి పథకం మెట్‌లు మహేష్, మల్లేష్, నరేందర్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద నందిగామ గ్రామపంచాయతీలో ఘనంగా బసవేశ్వరుని జయంతి వేడుక





**కొడంగల్ ఏప్రిల్ 20 ప్రజాజ్యోతి :** సోమవారం బసవ జయంతి కావడంతో కోడంగల్ మండలము పెద్ద నందిగామ గ్రామపంచాయతీలో సర్పంచ్ అవుటి చెన్బస్ కుమార్ ఆధ్వర్యంలో విశ్వగురు మహాత్మా బసవేశ్వర జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. మొదటగా బసవేశ్వరుని చిత్రపటానికి పూలమాలవేసి నారికేళం సమర్పించి జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. అనంతరం అవుటి చన్ బస్ మాట్లాడుతూ సమాజంలోని అసమానతలను రూపుమాపడానికి ప్రజలను చైతన్యవంతు లను చేశాడని ప్రజలకు ధర్మ మార్గం, అహింసా మార్గం చూపించారని సనాతన ధర్మాన్ని ప్రజలకు విడమర్చి చెప్పారని దేశానికే కాదు ప్రపంచానికే విశ్వ గురువు బసవేశ్వరుడని తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ మరియు వార్డు మెంబర్లు, గ్రామ కార్యదర్శి, మాజీ సర్పంచ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్, మరియు వీరశైవులు, గ్రామ పెద్దలు అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## కొడంగల్ మున్సిపల్ కార్యాలయంలో బసవ జయంతి వేడుక



**కొడంగల్ ఏప్రిల్ 20 ప్రజా జ్యోతి :** వికారాబాద్ జిల్లా కొడంగల్ మున్సిపల్ కార్యాలయంలో సోమవారం బసవ జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు, మున్సిపల్ చైర్మన్ ఎన్ ఎం ప్రశాంత్ గుప్తా, వైస్ చైర్మన్ శంకర్ నాయక్ , కమీషనర్ బలరాం నాయక్ తో కలిసి బసవ జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. అంతకు ముందు బసవేశ్వరుని చిత్రపటానికి పూలమాల వేసి నారికేళం సమర్పించి అనంతరం మున్సిపల్ చైర్మన్ ఎన్ ఎం ప్రశాంత్ గుప్తా మాట్లాడుతూ బసవేశ్వరడు అవతార పురుషడని లింగాయత సమాజంలో జన్మించారని సమాజంలో అసమానతలను తొలగించారని తన ప్రబోధనలతో ప్రజలను చైతన్యవంతులను చేశారని సనాతన ధర్మం గురించి ప్రజలకు తెలియజేశారని తన రచనలతో ప్రజలను చైతన్యవంతులను చేశారని చేస్తున్నారని బసవేశ్వరుడు అవతార పురుషడని కొనియాడారు కార్యక్రమంలో పలువురు కౌన్సిలర్లు, లింగాయత్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పరిగిలో జనాభా గణన-2027 తొలి విడత శిక్షణ ప్రారంభం

– ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్లకు సమగ్ర అవగాహన
– డిజిటల్ యాప్ వినియోగంపై ప్రత్యక్ష ప్రదర్శన



**పరిగి, ఏప్రిల్ 20 (ప్రజాజ్యోతి) :** జనాభా గణన–2027లో భాగంగా తొలి విడత కుటుంబ గణన (గృహ జాబితా నిర్వహణ & గృహనిర్మాణం) నిర్వహణకు సంబంధించి పరిగిలోని జడ్పిహెచ్ఎస్ నం.1 పాఠశాలలో ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గణన ప్రాముఖ్యత, గృహాల గుర్తింపు, కుటుంబాల నమోదు, డేటా నమోదు విధానం, మొబైల్ యాప్ వినియోగం తదితర అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. ఫీల్డ్ స్థాయిలో ఎదురయ్యే సమస్యలు, సందేహాల పరిష్కార మార్గాలతో పాటు డిజిటల్ సెన్సెస్ యాప్ వినియోగంపై ప్రత్యక్ష ప్రదర్శన కూడా నిర్వహించారు. గణన ప్రక్రియను పారదర్శకంగా, ఖచ్చితంగా, సమయపాలనతో నిర్వహించాల్సిన అవసరాన్ని ఫీల్డ్ ట్రైనర్లు వివరించారు. ఈ సందర్భంగా పరిగి రూరల్ ఛార్జ్ ఆఫీసర్/తహసీల్దార్ ఎం. వెంకటేశ్వరి పాల్గొన్న వారికి మార్గనిర్దేశం చేస్తూ తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించి కుటుంబ గణనను విజయవంతం చేయాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ & అసిస్టెంట్ ఛార్జ్ ఆఫీసర్ విజయేందర్, ఫీల్డ్ ట్రైనర్లు రాజేష్ రాథోడ్, బి. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అదనంగా మండల స్థాయి అధికారులు, శిక్షకులు, ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్లు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# అట్టహాసంగా కార్తికేయ జువెలరీస్' ప్రారంభం

కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 20 (ప్రజాజ్యోతి )
కరీంనగర్ నగరంలోని అజ్మత్పుర, ఎస్ బి ఐ బ్యాంక్ టవర్ సర్కిల్ బ్రాంచ్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన కార్తికేయ జువెలరీస్ ను



కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సోమవారం ఘనంగా ప్రారంభించారు. రిబ్బన్ కట్ చేసి అనంతరం ఆయన షోరూమ్‌లోని నూతన ఆభరణాల కలెక్షన్‌ను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్, నగర పాలక సంస్థ మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు,స్థానిక బీజేపీ కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు మరియు ప్రముఖ వ్యాపారవేత్తలు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్ లో ఉంచొద్దు

కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 20 (ప్రజాజ్యోతి )
ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వరం పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా వివిధ



శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి నిర్వహించారు. అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే (స్థానిక సంస్థలు), ఆర్డీవోలు రమేష్ బాబు, మహేశ్వర్ తో కలిసి ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతులు స్వీకరించారు. ప్రజావాణి కి మొత్తం 238 దరఖాస్తులు రాగా.. అత్యధికంగా కరీంనగర్ నగరపాలిక సంస్థ నుంచి 59 వచ్చాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్

వేములవాడ,ఏప్రిల్,20:ప్రజాజ్యోతి.
వేములవాడ రూరల్ మండలం వెంకటంపల్లి గ్రామంలో నిర్వహిం చిన ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశ మహోత్సవంలో రాష్ట్ర ప్ర భుత్వ విప్ ఆది



శ్రీనివాస్ పాల్గొని లబ్ధి దారులకు శుభాకాంక్షలు తెలి పారు అనంతరం వారికి నూతన వస్త్రాలు అందజేశారు..
ప్రభుత్వం పేద ప్రజలకు గృహ స్వప్నాన్ని నెరవేర్చే లక్ష్యంతో చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా అనేక కుటుంబాలు సొం తింటి సంతోషాన్ని పొందుతు న్నాయని వారు పేర్కొన్నారు..

# శ్రీ దుబ్బ మల్లికార్జున స్వామి దేవస్థానం కమిటీ ని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



జమ్మికుంట, ఏప్రిల్20 ( ప్రజాజ్యోతి ):
జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ దుబ్బ మల్లికార్జున స్వామి దేవస్థానం కి ఇటీవల నియామకం అయిన కమిటీ చైర్మన్ ముద్దమల్ల రవి ని, ధర్మకర్తల ను పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకరి రమేష్ శాలువ తో సత్కరించి అభినందించారు. దేవస్థానానికి గత కొన్ని సంవత్సరాలుగా కమిటీ లేకపోవడంతో అభివృద్ధి పనులు నిలిచిపోయాయని ఈ నూతన కమిటీ దేవాలయ అభివృద్ధి లో ముందు ఉండాలని సూచించారు. నూతన ఏర్పాటు కి కృషి చేసిన జిల్లా మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిల్ల శ్రీధర్ బాబుకి హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి ఒడితల ప్రణవ్ కి కృతజ్ఞతలు తెలిపారు.

# వేణుగోపాల స్వామి ఆలయ పునర్నిర్మాణానికి శ్రీకారం

ముస్తాబాద్, ఏప్రిల్ 20 ( ప్రజా జ్యోతి):
రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని పురాతన వేణుగోపాల స్వామి ఆలయం పునర్నిర్మాణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.
సిరిసిల్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి , ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు హాజరయ్యారు.
ఈ సందర్భంగా ఆలయ పునర్నిర్మాణ పనులను పరిశీలించిన నాయకులు, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆలయ అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.



# కలిసికట్టుగా పనిచేస్తే కరీంనగర్ అభివృద్ధిని ఎవరూ ఆపలేరు

## కేంద్ర మంత్రి బండి సంజయ్

కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 20 (ప్రజాజ్యోతి )
రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసికట్టుగా పనిచేస్తే కరీంనగర్ అభివృద్ధిని అడ్డుకునే శక్తి ఏదీ ఉండదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు. నగర అభివృద్ధిలో భాగంగా ఇకపై గల్లీ రోడ్లపై ప్రత్యేక దృష్టి సారించి, గుంతలతో దెబ్బతిన్న రహదారుల స్థానంలో కొత్త రోడ్ల నిర్మాణం త్వరలో ప్రారంభిస్తామని వెల్లడించారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇప్పటికే ప్రధాన రహదారుల నిర్మాణం పూర్తయ్యిందని,
తదుపరి దశలో గల్లీగల్లీలో రోడ్ల అభివృద్ధి చేపడుతున్నామని ఆయన తెలిపారు. అలాగే నగరంలోని చెరువులను పునరుద్ధరించి మినీ పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దే దిశగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.
అమృత్–2 పథకం కింద కొత్తపల్లి, తీగలగుట్టపల్లి, రేకుర్తి చెరువుల పునరుజ్జీవానికి రూ.5.82 కోట్ల నిధులు విడుదలయ్యాయని మంత్రి వెల్లడించారు. ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, సుడా ఛైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ తదితరులతో కలిసి తీగలగుట్టపల్లి, కొత్తపల్లి చెరువుల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.



చెరువుల పునరుద్ధరణతో వినాయక, బతుకమ్మ నిమజ్జనాల సమయంలో ప్రజలు ఎదుర్కొనే ఇబ్బందులు తగ్గుతాయని ఆయన తెలిపారు. చెరువుల చుట్టూ బండ్లు నిర్మించి, అందంగా తీర్చిదిద్ది కుటుంబాలతో కలిసి విశ్రాంతి తీసుకునేలా మినీ పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. మురుగు నీరు చెరువుల్లోకి వెళ్లకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని చెప్పారు.
కరీంనగర్ అభివృద్ధిలో కేంద్రం, రాష్ట్రం నుంచి నిధులు సమీకరించి నగరాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని మంత్రి బండి సంజయ్ కుమార్ స్పష్టం చేశారు.

# డీలిమిటేషన్, మహిళా బిల్లుపైమేధావులు మౌనం వీడాలి

## కేంద్ర మంత్రి బండి సంజయ్

కరీంనగర్ బ్యూరో,ఏప్రిల్ 20( ప్రజాజ్యోతి )
డీలిమిటేషన్,మహిళా రిజర్వేషన్ బిల్లులపై మేధావులు తమ అభిప్రాయాలను స్పష్టంగా వ్యక్తం చేయాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పిలుపునిచ్చారు. మేధావుల మౌనం సమాజానికి అరిష్టమని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా కరీంనగర్‌లోని శుభమంగళ కన్వెన్షన్‌లో నిర్వహించిన "మేధావుల సదస్సు"లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, సమాజంలో జరిగే మంచి చెడులపై స్పందించడం మేధావుల బాధ్యత అని అన్నారు. మహిళా రిజర్వేషన్లు, డీలిమిటేషన్ వంటి కీలక అంశాలపై మేధావి వర్గం మౌనం వహించడం సరైనది కాదని స్పష్టం చేశారు.డీలిమిటేషన్, మహిళా బిల్లులు అమలైతే మహిళలకు మరియు సమాజానికి మేలు జరుగుతుందని భావిస్తే, వాటి ప్రయోజనాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. అట్టడుగు

పెరిగిన జనాభాను దృష్టిలో ఉంచుకుని పార్లమెంట్, అసెంబ్లీ సీట్లను పెంచాల్సిన అవసరం ఉందని, డీలిమిటేషన్ ద్వారా ప్రజాప్రతినిధుల సంఖ్య పెరిగి కొత్త వారికి అవకాశాలు లభిస్తాయని వివరించారు.





వర్గాలకు ఆర్థిక, సామాజిక సమానత్వంతో పాటు రాజకీయ హక్కులు కల్పించడమే లక్ష్యంగా ఈ చర్యలు ఉన్నాయని తెలిపారు.అంబేద్కర్ ఆలోచనల్లోనే మహిళా హక్కులు, రిజర్వేషన్లకు ప్రాధాన్యం ఉందని గుర్తుచేసిన ఆయన, ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం వాటిని అమలు చేయడానికి కృషి చేస్తోందని చెప్పారు. అయితే, ఈ బిల్లులను కాంగ్రెస్ కూటమి అడ్డుకుంటోందని ఆరోపించారు.
మహిళా రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకించడం ద్వారా కాంగ్రెస్ మహిళలకు అన్యాయం చేస్తోందని విమర్శించారు. కొంతమంది ప్రముఖ మహిళా నాయకులకు
మాత్రమే పదవులు ఇస్తే సరిపోదని, సాధారణ మహిళలకు కూడా చట్టసభల్లో ప్రాతినిధ్యం దక్కాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దుబ్బ మల్లికార్జున స్వామి దేవస్థానం కమిటీకి ఘన సన్మానం

ఇల్లందకుంట, ఏప్రిల్ 20 (ప్రజాజ్యోతి):
ధర్మారం పరిధిలో ఉన్న శ్రీ దుబ్బ మల్లికార్జున స్వామి దేవస్థానం నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమం సందర్భంగా కమిటీ సభ్యులకు ఘన సన్మానం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు పాల్గొని, దేవస్థానం చైర్మన్ ముద్దమల్ల రవీందర్‌తో పాటు పాలకవర్గ సభ్యులను శాలువాలతో సత్కరించారు.
ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ, మహిమాన్వితమైన దుబ్బ మల్లికార్జున స్వామిని దర్శించుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన చైర్మన్ మరియు
పాలకవర్గ సభ్యులు తమ బాధ్యతలను సమర్థంగా నిర్వహించి, దేవస్థానాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. భక్తులకు అవసరమైన అన్ని వసతులు కల్పించడంతో పాటు, దేవస్థానం మరింత అభివృద్ధి చెందాలని కోరారు. అలాగే



పాలకవర్గ సభ్యులు, వారి కుటుంబాలకు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలగాలని స్వామివారిని ప్రార్థించారు.
ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ సతీష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సలీం, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు, శ్రీనివాస్, అశోక్, నెల్లి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# నామాపూర్‌లో ఇరిగేషన్ కార్యాలయం ప్రారంభం

## రైతులకు మెరుగైన సేవలు లక్ష్యం

ముస్తాబాద్, ఏప్రిల్ – 20 ( ప్రజా జ్యోతి):
రైతులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు.
ముస్తాబాద్ మండలం నామాపూర్ గ్రామంలో ఎస్డీఎఫ్ నిధులు రూ.31 లక్షలతో నిర్మించిన ఉప కార్య నిర్వహక ఇంజనీర్ (ఇరిగేషన్ సబ్ డివిజన్ నెం.4) కార్యాలయ భవనాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్‌తో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతున్నారని తెలిపారు. సాగు అభివృద్ధి పనులను వేగవంతంగా చేపట్టి రైతులకు మరింత సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. నీటి పారుదల శాఖ పనులు వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని, రైతులకు సమయానికి సేవలు అందేలా కార్యాలయాల నిర్మాణం చేపడుతున్నామని చెప్పారు.



ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం, భవిష్యత్ ప్రణాళికలను రూపొందించడం జరుగుతోందని పేర్కొన్నారు. ఇప్పటికే జిల్లాలో పారిశుధ్య కార్యక్రమాలు, ప్రత్యేక వైద్య శిబిరాలు, అవగాహన ర్యాలీలు నిర్వహించామని వెల్లడించారు. ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమమే ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, జిల్లా నీటి పారుదల శాఖ అధికారి కిశోర్ కుమార్, మండల ప్రత్యేక అధికారి రాఘవేందర్, తహసీల్దార్ ఫరూఖ్, ఎంపీడీవో లచ్చాలు, సర్పంచ్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# సేవా స్ఫూర్తితో 16 ఏళ్లు – పాడి ఉదయ్ నందన్ రెడ్డి ప్రత్యేకత

వీణవంక, ఏప్రిల్ 20 (ప్రజాజ్యోతి )
వీణవంక మండల కేంద్రంలో మాడ్రన్ విలేజ్ విజన్ సంస్థ ద్వారా గత 16 సంవత్సరాలుగా ఉచితంగా కంప్యూటర్ శిక్షణ అందిస్తూ యువతకు టెక్నికల్ నైపుణ్యాలు నేర్పిస్తున్న సామాజిక సేవకుడు పాడి ఉదయ్ నందన్ రెడ్డి సేవలు విశేషంగా నిలుస్తున్నాయి.
ఆయన తీసుకున్న ఈ గొప్ప ముందడుగు వల్ల ఇప్పటివరకు వేలాది మంది విద్యార్థులు, నిరుద్యోగ యువత కంప్యూటర్ శిక్షణ పొంది వివిధ రంగాల్లో స్థిరపడినట్లు తెలుస్తోంది.
గ్రామీణ ప్రాంత యువతలో డిజిటల్ అవగాహన పెంపొందించి, వారికి ఉపాధి అవకాశాలు కల్పించడంలో పాడి ఉదయ్ నందన్ రెడ్డి కీలక పాత్ర పోషిస్తున్నారు.ప్రత్యేకంగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు ఉచితంగా శిక్షణ అందించడం ఆయన సేవా భావానికి నిదర్శనంగా నిలుస్తోంది. స్థానికులు, విద్యార్థులు ఆయన సేవలను ప్రశంసిస్తూ కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.కంప్యూటర్ శిక్షణ నేర్చుకోవాలని ఆసక్తి ఉన్న విద్యార్థులు యూనియన్ బ్యాంక్ ఎదుట ఉన్న శిక్షణ కేంద్రంలో చేరి ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని నిర్వాహకులు సూచించారు.




# జమ్మికుంట తహశీల్దార్ నల్ల వెంకట్ రెడ్డికి పితృవియోగం

## పరామర్శించిన టాప్ జిల్లా అధ్యక్షుడు సంజీవ రెడ్డి

జమ్మికుంట,ఏప్రిల్20 ( ప్రజాజ్యోతి ):
జమ్మికుంట తహశీల్దార్ గా విధులు నిర్వహిస్తున్న నల్ల వెంకట్ రెడ్డి కి పితృవియోగం ఏర్పడింది. తహశీల్దార్ వెంకట్ రెడ్డి తండ్రి నల్ల నారాయణ రెడ్డి సోమవారం ఉదయం మృతి చెందారు.. వారి



మరణవార్త తెలిసి పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల జిల్లా అధ్యక్షుడు ఎక్కటి సంజీవ రెడ్డి, మండలంలోని సర్పంచులు జక్కే కిరణ్, కందికట్ల మధుసూదన్ పెద్దపల్లి జిల్లాలోని ముత్తరం – ధర్మబాధ్ గ్రామంలో అంత్యక్రియల్లో పాల్గొన్నారు. మృతునికి ఘన నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు..
మృతుని ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యం అందించాలని ఆకాంక్షించారు.

# పెద్దలింగాపూర్ లో ప్రజా సమస్యల పరిష్కారంగా వార్డు సందర్శన కార్యక్రమం

ఇల్లంతకుంట ఏప్రిల్ 20(ప్రజా జ్యోతి)
రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని పెద్దలింగాపూర్ గ్రామంలో ప్రజా సమస్యల పరిష్కారం లో భాగంగా ప్రతి సోమవారం వార్డు సందర్శన కార్యక్రమంలో 3'4 వార్డుల



సందర్శించడం జరిగింది ఈ సందర్భంగా సర్పంచ్ గన్నెరం వసంత మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మురికి కాలువలో ఎలాంటి చెత్త వేయవద్దని ప్రతిరోజు చెత్త బండి వస్తుందని తడి పొడి చెత్త సేకరిస్తుందని ప్రజలు చెత్త బండిని మాత్రమే వినియోగించుకొని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని కోరారు ప్రస్తుతం వేసవికాలం కాబట్టి నీటిని వృధా పోనీయకుండా పొదుపుగా వాడుకోవాలని ఆమె కోరారు వార్డులో కొంతమేరకు మురికి కాలువ ధ్వంసం అయిందని త్వరలోనే మరమ్మతులు చేస్తామని ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది . ఈ కార్యక్రమంలో
ఉప సర్పంచ్ ఎల్లవేణి రమేష్
వార్డు సభ్యులు బండారి రవి లింగంపల్లి అనిల్ కుమార్ గోడిసెల రజనీకాంత్ దర్శనం జనగం శ్రీనివాస్ ఆశ లు మల్లవ్వ భాగ్య GP సిబ్బందిబాబు దుర్గ ప్రసాద్ లతా తదితరులు పాల్గొన్నారు

# దాతల సహకారంతో 1826 రోజులుగా పేదలకు అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం

వేములవాడ,ఏప్రిల్,20:ప్రజాజ్యోతి.
ట్రస్టు ఆధ్వర్యంలో దాతలు అంది స్తున్న సహకారంతోనిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలోభాగంగా సోమవారం రోజున లక్ష్మీ గణపతి రాజన్న భీమేశ్వర ఆలయాల వద్ద పేదలకు అన్నార్తులకు అన్నదాన



కార్యక్రమంనిర్వహించడంజరిగిం ది ఎండలు బాగా ఉండడంతో మధ్యాహ్నం 12 గంటల అన్నదాన కార్యక్రమంప్రారంభమవుతుందని నేటి అన్న దాతలుగా ఎం.ఎల్.ఏ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వనజ దంపతులపెళ్ళిరో జు సందర్భంగా తోట రాజు కౌన్సి లర్ అక్షయ తృతీయసందర్భంగా మెటుపల్లి బండలింగాపూర్ వాస్త వ్యులుదోమ కొండసత్యకృష్ణప్రసాద్ శర్మ నీలిమ దంపతులు, జగి త్యాల వాస్తవ్యులు నల్ల వసంత సతీష్ దంపతులు, వట్టెముల వాస్తవ్యులుయమ దేవరాజు సమత దంపతులు అన్నదానం చేశారు
ఈ కార్యక్రమంలో సభ్యులు తోట రాజు (కౌన్సిలర్) అబ్దుల్ రఫిక్ సగ్గు రాహూల్ పసుల శ్రీధర్ మఠం శివకుమార్ సిన్నన్ ముబారిక్ రిషబ్ సింగ్ తదితరులు పాల్గొన్నా రు.

# అన్నపూర్ణమ్మ ఫౌండేషన్‌కు నిత్యవసర సరుకుల అందజేత

ముస్తాబాద్, ఏప్రిల్ 20
అన్నపూర్ణమ్మ ఫౌండేషన్‌కు చిట్నేని మాధవి వెంకటేశ్వరరావు సుమారు రూ.12,000 విలువగల నిత్యవసర సరుకులను అందజేశారు. ఈ సరుకులు ఫౌండేషన్ ద్వారా నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలకు ఎంతో దోహదపడనున్నాయి. అవసరమైన వారికి సహాయం అందించడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయి. సమాజానికి సేవ చేయాలనే ఉద్దేశంతో ముందుకు వచ్చి సహాయం చేసిన



చిట్నేని మాధవి వెంకటేశ్వరరావు సేవాభావాన్ని ఫౌండేషన్ సభ్యులు ప్రశంసించారు. ఇటువంటి దాతల సహకారం ఫౌండేషన్ కార్యకలాపాలకు మరింత ప్రోత్సాహాన్ని ఇస్తుందని తెలిపారు.
ఈ సందర్భంగా వారికి అన్నపూర్ణమ్మ ఫౌండేషన్ తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఇలాంటి సేవా కార్యక్రమాల్లో మరింత మంది ముందుకు రావాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## పనులు నాణ్యతతో నిర్ణీత కాలంలో పూర్తి చేయాలి

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు
- ఖమ్మం 44వ డివిజన్‌లో 1.5 కోట్లతో చేపట్టిన సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల



**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి** స్థానిక నగర అభివృద్ధి పనులు నాణ్యతతో, నిర్ణీత కాలంలో పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, చేనేత, జౌళి, సహకార, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 44వ డివిజన్‌లో కోటి 50 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ 44వ డివిజన్ లో చేపట్టిన అభివృద్ధి పనులు ప్రజలకు దీర్ఘకాల ప్రయోజనం చేకూరేలా నాణ్యతతో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పనులు నిర్ణీత కాలంలో పూర్తయ్యేలా కాంట్రాక్టర్లు కట్టుబడి ఉండాలని తెలిపారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, ప్రజలు పనులను పర్యవేక్షిస్తూ నాణ్యత కాపాడాలని సూచించారు. ఖమ్మం నగరాన్ని పరిశుభ్రంగా, పచ్చదనంతో అభివృద్ధి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పూనుకొల్లు నీరజ, కమీషనర్ అభిషేక్ అగస్త్య, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, అసిస్టెంట్ కమీషనర్ అనిల్ కుమార్, ఆర్డీఓ శ్రీనివాస్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు, వ్యాపారస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా వినతులను సత్వరమే పరిష్కరించాలి

- అదనపు కలెక్టర్‌లు
- ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన అదనపు కలెక్టర్లు



**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి** ప్రజా వినతులను సత్వరమే పరిష్కరించా లని అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి.శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి.శ్రీజ పి. శ్రీనివాస్ రెడ్డి ప్రజల అర్జీలను స్వీకరించారు. చింతకాని మండలం లచ్చగూడెం గ్రామానికి చెందిన రాయల గోవింద రావు పీఎం ఉపాధి కల్పన పథకం క్రింద ఈడిపి ట్రైనింగ్ అందుబాటులో లేకపోవడం ఆన్లైన్ పోర్టల్ లోపల లోన్ ప్రాసెస్ ఆలస్యం అవుతున్న విషయం గురించి ఫిర్యాదు అందించగా కే.వి.ఐ.బి అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. కొణిజెర్ల మండలం చిన్న గోపతీ గ్రామానికి చెందిన జి. ప్రసాద్ రావు తనకు సర్వే నెంబర్ 131 లో 39 గుంటల భూమి ఉందని, 19.5 గుంటల భూమి పట్టా పాస్ పుస్తకం ఉందని, మిగిలిన 19.5 గుంటల భూమి పట్టా పుస్తకం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం అర్బన్ మండలం అల్లిపురం గ్రామానికి చెందిన ఎస్కే హుస్సేన్ తనకు 4 సంవత్సరాల క్రితం పక్షవాతం వచ్చిందని ,తనకు దివ్యాంగుల పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా డిఆర్డిఓకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ పద్మశ్రీ, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఉన్నతాధికారులతో మంత్రి తుమ్మల సమీక్ష

- అభివృద్ధి పనులపై అధికారులతో ప్రత్యేకంగా సమావేశమైన మంత్రి తుమ్మల



**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి** ఖమ్మం జిల్లాతో పాటు ఖమ్మం నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు సమీక్ష జరిపారు. ఖమ్మం నగరంలోని తన క్యాంపు కార్యాలయంలో మంత్రి తుమ్మల జిల్లా ఉన్నతాధికారులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఖమ్మం నగరంలో నిర్మాణం జరుగుతున్న కేబుల్ బ్రిడ్జి నిర్మాణం పై ఆర్ అండ్ బి అధికారులతో చర్చించారు. ఖమ్మం నగరంలో నిర్మాణం జరుగుతున్న సైడ్ డ్రైన్ల నిర్మాణం దగ్గర నుంచి అభివృద్ధి పనులకు సంబంధించి ఒక్కొక్కటిగా పనుల పురోగతిపై తుమ్మల అధికారులతో మాట్లాడారు. ఇరిగేషన్ అధికారులతో మాట్లాడుతూ మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులకు సంబంధించి తెలుసుకున్నారు వెంటనే పనులు పూర్తి చేయాలని మరోసారి ఖమ్మం నగర ప్రజలకు ఎటువంటి కష్టం రాకుండా చూడాలని తుమ్మల అధికారులను ఆదేశించారు. నిర్దేశించిన లక్ష్యాలలోపు అభివృద్ధి పనులను పూర్తి చేయాలని తుమ్మల అధికారులను ఆదేశించారు. పనులు వెంటనే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. విద్యాశాఖ అధికారులతో తుమ్మల పాఠశాలలకు సంబంధించిన అంశాలను చర్చించారు పనుల వేగంగా పనులు పూర్తి కావాలని స్పష్టం చేశారు.

## జిల్లాలోని మండల, పట్టణ, గ్రామ, బూత్ లెవెల్ ఏజెంట్ల నియామకం

- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్




**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి** జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేసే కార్యక్రమంలో భాగంగా ,సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ నియోజక వర్గాల వారీగా కో ఆర్డినేటర్‌లగా ఖమ్మం నియోజకవర్గానికి చక్కిలం రాజేశ్వరరావు, పాలేరు నియోజకవర్గానికి బి యం వినోద్ కుమార్, మదిర నియోజకవర్గానికి నాగసేతారాములు, వైరా నియోజకవర్గానికి కోటూరి మానవతారాయ్, సత్తుపల్లి నియోజకవర్గానికి దైదా రవీందర్ లను నియమించారు. టి పి సి సి ఆదేశానుసారం మండల, పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నియోజకవర్గ కో ఆర్డినేటర్ లకు సహకరించి కమిటీ నియామకాలను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ కోరారు.

## షేక్ మీరాసాహెబ్ పార్థివదేహానికి నివాళులర్పించిన నాయకులు



**చింతకాని ఏప్రిల్ 20ప్రజా జ్యోతి ప్రతినిధి :** మండల పరిధిలోని నాగిలిగొండ గ్రామంలో అకాల మరణం చెందిన కాంగ్రెస్ మైనార్టీ నాయకుడు ఎస్.కె మేరా సాహెబ్ పార్థివ దేహానికి నివాళు లర్పించి, కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపిన మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కూరపాటి కిషోర్, నాగిలిగొండ మాజీ సర్పంచ్ జమ్ముల కృష్ణారెడ్డి, సిపిఐ సీనియర్ నాయకులు ఏపూరి రవీంద్ర బాబు గారు మద్దినేని లక్ష్మీ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు అశోక్ రెడ్డి, మద్దినేని లక్ష్మయ్య, వివిధ హోదాలో ఉన్న కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.







## కూడు పెట్టని కులవృత్తి

- వేసవిలో ప్రతి ఇంట్లో చల్లని కుండా
- టీ స్టాల్లో కుండ చాయ్ స్పెషల్
- పురాతన వస్తువుల వైపు మొగ్గ
- సీజన్ వచ్చినప్పుడే అమ్మకాలు
- ఆశించిన మేర ఆదాయం లేక అవస్థలు

**ఇల్లందు, మార్చి 20, ప్రజాజ్యోతి:** ఆధునిక యుగంలో మట్టి పాత్రల వాడకం తగ్గిందనే చెప్పొచ్చు. దింతో కుల వృత్తులను నమ్ముకొని జీవనం సాగిస్తున్న వారికి ఆకలి కేకలు తప్పడం లేదు.. ప్రస్తుతం ఏ ఇంట చూసినా ఫ్రిజ్ లు, లోహపు పాత్రలే దర్శనమిస్తున్నాయి. ప్రస్తుతం ఎండలు మండుతుండడంతో చల్లని కుండ నీళ్లను తాగేందుకు జనాలు ఇష్టపడుతుంటారు. టీ స్టాల్ లో కూడా కుండ చాయ్ స్పెషల్ కాగా... పెరుగు షాపుల్లో కుండ పెరుగుకు భలే గిరాకీ ఉంటుంది. మోడ్రన్ యుగంలో కుండల వాడకం పెరిగినప్పటికి ఆశించిన స్థాయిలో ఆదాయం రావడం లేదని కుమ్మరులు అంటున్నారు. అయితే నిపుణులు మాత్రం మట్టి కుండలను వాడడం వలన ఆరోగ్య సమస్యలు దూరమవుతాయని సూచిస్తున్నారు.... ఆధునిక యుగంలో అలంకార వస్తువులుగా అనేక మట్టి పాత్రలు పట్టణాల్లో కనబడుతున్నాయి. పెద్ద పెద్ద కూజాల వంటి పాత్రలు వాటిపై అనేక అలంకారాలతో పువ్వులు మొదలగు వాటితో ఎంతో అందంగా కనబడుతున్నాయి. నీళ్లకు కూజాలు, కుండలు, దీపావళికి ప్రమీదల కొరకు మట్టి పాత్రలు పట్టణాలలో ఇప్పటికీ కనబడుతూనే ఉన్నాయి. అంతరించి పోతున్న కుమ్మరి వృత్తికి పాత వాసనాలు తెలియజేయడానికి ఇవే ఆధారాలు.

**కుమ్మరి వామి అనగా..**

ఆరిన కుండలను కాల్చడానికి ఉపయోగించే ఒక పొయ్యి లాంటిది ఇది అర్ధ చంద్రాకారంలో ఉండి మధ్యలో సుమరు మూడడుగుల ఎత్తు ఉండి కింద ఒక అడుగు కైవారంలో ఒక రంధ్రం ఉండి ఒక్కడుగు మందంతో గోడ ఉండి ఆ గోడ రానురాను ఎత్తు చివరకు భూ మట్టానికి ఉంటుంది. దీనినే కుమ్మరి వామి అంటారు. ఆరిన కుండలను ఇందులో నిండుగా వరుసగా పేర్చిన తర్వాత అన్ని కుండలను కలిపి పైన చెత్త, ఇతర ఆకులు, అలుములతో కప్పులాగా వేసి దానిపై బురద మట్టితో ఒక పొరలాగ అంతటికీ ఒక కప్పు వేస్తారు. ఇప్పుడు ముందున్న రంధ్రంలో చెత్త, కంపలు మొదలగునవి వేసి మంట పెడతారు. అలా సుమారు ఒక రోజు కాల్చి ఆ తర్వాత దాన్ని అలాగే వదిలేస్తారు. ఆ వామి చల్లారిన తరువాత ఒక వైపున మెల్లిగా పై నున్న కప్పును తొలగించి తనకు కావాల్సిన కుండలను తీసుకుంటారు. ఆవిదంగా కుమ్మరి కుండలను తయారు చేస్తారు.

**మట్టి కుండ ప్రత్యేకతలు..**

మట్టి కుండలు గతంలో ప్రతి ఇంట్లోను అత్యవసరం. నీళ్లు తాగే గ్లాసులు తప్ప ఇంకొన్ని చిన్న వస్తువులు తప్ప మిగతావన్ని మట్టితో చేసినవే అదొక సాంప్రదాయం. మట్టి కుండల్లో చేసిన వంటలు రుచిగా ఉంటాయని నమ్మేవారు. ఆ తర్వాత కొంత కాలానికి లోహ పాత్రలు వచ్చినా కొన్ని వంటలను మట్టి పత్రాలతోనే వండేవారు. అలా వంటింటి పాత్రలే కాక ఇళ్లలో ధాన్యం నిల్వ చేసుకునే పెద్ద వస్తువులైన ఓడ, కాగు బాన, నీళ్ల తొట్టి, పొంత మొదలగునవి కూడా మట్టితో చేసినవే. ప్రస్తుతం ఇటువంటివి చాలా వరకు కనుమరుగయ్యాయి. కొన్ని ఇళ్లలో పాతవి కొన్ని ఇప్పటికి కనబడతాయి. కరోనా మహమ్మారి పుణ్యమా అంటూ ప్రతి ఇంట్లో కుమ్మరి కుండలు వచ్చాయి. ఇంట్లో ఫ్రిజ్ ఉన్న నీరు తాగడం చాలా వరకు తగ్గించుకున్నారు. అంతే కాకుండా బిర్యానీ సెంటర్లలో కూడా కుండ బిర్యానీ చేస్తున్నారు. గతంలో మన తాతలు, తల్లులు కుండలలో వంట చేసుకునే వాళ్ళం అని చెబితే విన్నాం. ఇప్పుడు పలు దుకాణాల సముదాయాలలో ప్రస్తుతం చూస్తూ ఉన్నాం. రాబోయే తరంలో పాత రోజులు రావచ్చేమో అందుకే ఆధునిక ఉరుకుల పరుగుల జీవితంలో కూడా ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని ప్రజలు అర్థం చేసుకోవాలి.. ఏది ఏమైనా ప్రస్తుత కాలంలో కొంత మేరకైనా మట్టి పాత్రలను వాడి కుమ్మరులకు ఉపాధి కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## అంబేద్కర్ విగ్రహానికి ఘోర అవమానం

- విగ్రహం కనిపించకుండా చుట్టుముట్టిన జెండాలు, తోరణాలు
- పలుమార్లు హెచ్చరించినా మారని నాయకుల తీరు
- నిద్ర మత్తులో కార్పొరేషన్ యంత్రాంగం?
- ఇకనైనా కొత్తగూడెం మేయర్ స్పందిస్తారా..?
- అంబేద్కర్ విగ్రహ అవమానంపై లీగల్ వార్నింగ్
- న్యాయవాది మారపాక రమేష్ కుమార్



**కొత్తగూడెం, ఏప్రిల్ 20 (ప్రజాజ్యోతి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం పోస్టాఫీస్ సెంటర్‌లో రాజ్యాంగ నిర్మాత డాక్టర్. బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి జరిగిన అవమానం స్థానికంగా తీవ్ర ఆగ్రహానికి దారితీసింది. విగ్రహం చుట్టూ ఎర్ర జెండా పార్టీకి చెందిన తోరణాలు, ఫ్లెక్సీలు, బ్యానర్లు కట్టడంతో బాబాసాహెబ్ విగ్రహం పూర్తిగా కనిపించని పరిస్థితి నెలకొంది. అట్టడుగు వర్గాల ఆత్మగౌరవ ప్రతీకగా భావించే డాక్టర్. బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని రాజకీయ ప్రదర్శనలకు వేదికగా మార్చడం తీవ్రంగా అభ్యంతరకరమని ప్రజలు మండిపడుతున్నారు. ఇది ఒక మహనీయుడిని అవమానించడం మాత్రమే కాకుండా దళితుల ఆత్మగౌరవాన్ని నేరుగా దెబ్బతీయడమేనని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే పలుమార్లు స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేసినప్పటికీ రాజకీయ నాయకుల వైఖరిలో మార్పు కనిపించకపోవడం విమర్శలకు తావిస్తోంది. హెచ్చరించినా లెక్కచేయకుండా వ్యవహరిస్తున్నారని దళిత నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల నుంచి ఫిర్యాదులు వచ్చినా చర్యలు తీసుకోకపోవడంపై కార్పొరేషన్ అధికార యంత్రాంగం పూర్తిగా విఫలమైందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. రోడ్లపై జెండాలు, తోరణాలు ఏర్పాటు చేస్తున్నప్పటికీ కనీస హెచ్చరిక బోర్డులు కూడా ఏర్పాటు చేయలేని దౌర్భాగ్య పరిస్థితి కొత్తగూడెం కార్పొరేషన్ తీరు ఉండటంపై స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇదేనా కొత్తగూడెం కార్పొరేషన్ పనితీరు..? అంటూ ప్రశ్నిస్తున్నారు. పోస్టాఫీస్ సెంటర్ వంటి రద్దీ ప్రాంతంలో మహనీయుడి విగ్రహం చుట్టూ ఏర్పాటు చేసిన జెండాలు, బ్యానర్లు, తోరణాలను వెంటనే తొలగించి విగ్రహానికి గౌరవం కల్పించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు మేల్కొని చర్యలు తీసుకుంటారా..? లేక ప్రజల ఆగ్రహం మరింత పెరిగే వరకు వేచి చూస్తారా..? అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఇకనైనా కొత్తగూడెం మేయర్ ఈ ఘటనపై స్పందిస్తారా లేదా అన్నది చర్చనీయాంశంగా మారింది.

**అంబేద్కర్ విగ్రహ అవమానంపై లీగల్ వార్నింగ్ :- న్యాయవాది మారపాక రమేష్ కుమార్**



అంబేద్కర్ విగ్రహ అవమానంపై న్యాయవాది మారపాక రమేష్ కుమార్, దళిత ప్రజా సంఘాల నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు . అంబేద్కర్ విగ్రహం చుట్టూ కట్టిన ఫ్లెక్సీలు, బ్యానర్లు, తోరణాలను వెంటనే తొలగించాలని భవిష్యత్తులో విగ్రహ పరిసరాల్లో రాజకీయ ప్రచారాలకు అనుమతి ఇవ్వకూడదని స్పష్టం చేశారు. ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోకపోతే చట్టపరమైన చర్యలకు దిగుతామని, లీగల్ ఫైట్ కు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. దళితుల ఆత్మగౌరవాన్ని అవమానించే చర్యలపై కఠిన నిబంధనలు అమలు చేయాల్సిన అవసరం కొత్తగూడెం అధికారులకు ఉందని పేర్కొన్నారు. సామాజిక సామరస్యాన్ని భంగం కలిగించే చర్యలపై బాధ్యులపై తక్షణమే కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఇకపై కూడా ఇలాంటి ఘటనలు పునరావృతమైతే బాధ్యులపై కఠిన చట్టాల ప్రకారం చర్యలు తీసుకోవడమే కాకుండా కోర్టును ఆశ్రయించడానికి వెనుకాడబోమని స్పష్టం చేశారు. సమాజంలో మహనీయుల గౌరవాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని న్యాయవాది మారపాక రమేష్ కుమార్ , దళిత సంఘాల నేతలు పేర్కొన్నారు.

## కలెక్టరేట్‌లో సెంట్రల్ రికార్డ్ రూమ్ ప్రారంభం

- జిల్లా కలెక్టర్ అంకిత్





**కొత్తగూడెం కలెక్టరేట్, ఏప్రిల్ 20 ,(ప్రజా జ్యోతి)** జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన 'సెంట్రల్ రికార్డ్ రూమ్'ను జిల్లా కలెక్టర్ అంకిత్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కార్యాలయానికి చెందిన పాత రికార్డులను ఒకే చోట భద్రపరచడం, రికార్డుల ప్రక్షాళన చేయడం, అదేవిధంగా డిజిటలైజేషన్ ద్వారా రికార్డులను సులభంగా గుర్తించి వినియోగించుకునేలా ఆధునిక సదుపాయాలను ఈ కేంద్రంలో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు, ఈ సెంట్రల్ రికార్డ్ రూమ్ ఏర్పాటు యొక్క ముఖ్య ఉద్దేశ్యం ప్రభుత్వ కార్యాలయాల్లో రికార్డుల నిర్వహణను మరింత సమర్థవంతంగా చేయడం, అవసరమైన పత్రాలను వేగంగా అందుబాటులోకి తేవడం, పాత రికార్డుల భద్రతను నిర్ధారించడం, డిజిటల్ విధానాల ద్వారా పారదర్శకతను పెంపొందించడం అని కలెక్టర్ తెలిపారు. రికార్డుల డిజిటలైజేషన్ వల్ల సమయం, శ్రమ ఆదా కావడంతో పాటు, భవిష్యత్‌లో ఈ-సెంట్రల్ రికార్డు రూమ్ విధానాలను మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి ఇది దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, కలెక్టరేట్ ఏవో అనంత రామకృష్ణ, కలెక్టరేట్ సూపరింటెంట్లు , ఎలక్షన్ సూపరింటెంట్ రంగ ప్రసాద్ సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా కొలికపోగు వివాహ వేడుకలు




**చింతకాని ఏప్రిల్ 20ప్రజాజ్యోతి ప్రతినిధి :** నాగులవంచ లో కొలికపోగు సైదులు, సామ్రాజ్యం (రైల్వే కాలనీ గ్రామ పంచాయతీ) దంపతుల కనిష్ఠ కుమార్తె రవళి వివాహ వేడుక వంకాయలపాటి రామయ్య ఫంక్షన్ హాల్ లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ శుభకార్యానికి విశ్రాంత ప్రధానోపాధ్యాలు అంబటి శాంతయ్య హాజరై నూతన వధూవరులైన తాటి నర్సింహారావు , రవళిలను ఆశీర్వదించారు. అనంతరం వధువు కుటుంబ సభ్యులను కలసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు నన్నక అప్పారావు, ఉపాధ్యాయులు తోటకురి శ్రీనివాసరావు, రాయల శ్రీనివాసరావు , ఉదారపు నాగేశ్వరరావు, ప్రభాకర్రెడ్డి, పద్మజ , స్థానిక పెద్దలు వెగ్గలం పాండురంగచారి, ఆలస్యం కృష్ణమూర్తి, వెంకటేశ్వర్లు , భిక్షం, గురవమ్మ , తిరపతిరావు తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి సన్ రైజ్ హాస్పిటల్లో క్యాత్ ల్యాబ్ విభాగాన్ని ప్రారంభించిన వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ

ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్: సంగారెడ్డి జిల్లా కేంద్రంలో వైద్య రంగం మరో ముందడుగు వేసింది. జిల్లాను మెడికల్ హబ్ గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగానే నేడు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సంగారెడ్డిలోని సన్ రైజ్ హాస్పిటల్ లో అత్యాధునిక క్యాత్ ల్యాబ్ (గుండె సంబంధ చికిత్స) విభాగాన్ని ప్రారంభించారు...సంగారెడ్డి జిల్లా ప్రజలకు మరింత చేరువలోకి మెరుగైన వైద్య సదుపాయాలు అందుబాటులోకి వస్తున్నాయి. జిల్లా కేంద్రంలోని సన్ రైజ్ హాస్పిటల్ లో ఏర్పాటు చేసిన కొత్త క్యాత్ ల్యాబ్ విభాగాన్ని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి





దామోదర్ రాజనర్సింహ రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఆసుపత్రిలోని వివిధ విభాగాలను కలియతిరిగిన మంత్రి, అక్కడ అందుతున్న వైద్య సేవలను, యంత్ర పరికరాలను క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సంగారెడ్డి జిల్లా వేగంగా మెడికల్ హబ్ గా అభివృద్ధి చెందుతోందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో మరిన్ని మెరుగైన సదుపాయాల కల్పనకు నిరంతరం కృషి చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. ప్రైవేట్ రంగంలో కూడా అత్యాధునిక సాంకేతికత అందుబాటులోకి రావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ మాధురి, హాస్పిటల్ మేనేజింగ్ స్వామి గౌడ్ మరియు సంతోష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు పెద్దపట్ల వినయ్ గౌడ్ తో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, ఆసుపత్రి వైద్యులు మరియు సిబ్బంది భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఐహెచ్ఎం హైదరాబాద్ లో వార్షిక అవార్డుల వేడుక

శేరిలింగంపల్లి,ఏప్రిల్ 20 (ప్రజాజ్యోతి): ఇన్స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్,



కేటరింగ్ టెక్నాలజీ & అప్లైడ్ న్యూట్రిషన్ (హైదరాబాద్)లో 2025–26 విద్యా సంవత్సరం వార్షిక అవార్డుల వేడుకను విద్యానగర్‌లోని డీడీ కాలనీ క్యాంపస్‌లో ఘనంగా నిర్వహించారు. హాస్పిటాలిటీ, ఆధ్యాత్మికత, విద్యా రంగాల ప్రముఖులతో ఈ వేడుక మరింత ప్రత్యేకంగా మారింది.ఈ కార్యక్రమం గణేశ్ వందనంతో ప్రారంభమైంది.అనంతరం జాతీయ గీతం ఆలపించారు.కళాశాల మాగజైన్ క్యాకిల్ ను ఆవిష్కరించారు.గత సంవత్సరం సాధించిన విజయాలు,సృజనాత్మకతకు ఈ మాగజైన్ అద్దం పట్టింది. ఈ వేడుకలో అధ్యాపకులు, సిబ్బందిని సత్కరించారు. ఐహెచ్ఎం విద్యార్థులు సుమారు 40 మంది ప్రముఖ హోటల్ చైన్‌లలో మేనేజ్‌మెంట్ ట్రెయినీలుగా నియమితులయ్యారు.ఇంకో 150 మందికి పైగా విద్యార్థులు క్యూఎస్ఆర్లు, ఎఫ్ఎంసీజీ,రిటైల్, కో–వర్కింగ్ స్పేస్‌లు, ఎయిర్‌పోర్ట్ ఔట్‌లెట్లు, కార్పొరేట్ కేటరింగ్,ఫెసిలిటీ మేనేజ్‌మెంట్ వంటి విభిన్న రంగాల్లో ఉద్యోగాలు పొందారు.ఫైనల్ ఇయర్ విద్యార్థులలో కొంత మంది అంతర్జాతీయ ప్లేస్‌మెంట్‌ల దిశగా అడుగులు వేస్తుండటం పరిశ్రమతో ఐహెచ్ఎంకు ఉన్న అనుబంధాన్ని ప్రతిబింబిస్తోంది.విద్యా రంగంలో ఉన్నత స్థానంలో ఉన్న విద్యార్థులు, క్రీడలలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను యమునా రంగారావు ట్రోఫీ ఇంటర్–కాలేజీ క్రీడా పోటీల్లో ఘనంగా సత్కరించారు
సృజనాత్మకతను ప్రోత్సహిస్తూ నిర్వహించిన ఇంటర్–కాలేజియేట్ ఫ్లవర్ అరేంజ్‌మెంట్ పోటీలో ప్రతిభ చూపిన విద్యార్థులను గౌరవించారు.ఇండియా స్కిల్స్, ఎవరెస్ట్ బెటర్ కిచెన్ వంటి రాష్ట్ర, జాతీయ స్థాయి వంటల పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సత్కరించారు.ఈ కార్యక్రమానికి స్పాన్సర్‌గా వ్యవహరించిన ఈజీడైనర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఐహెచ్ఎం చెఫ్స్ తయారు చేసిన వంటకాలతో అతిథులకు ప్రత్యేక విందు ఇచ్చారు.ఈ సందర్భంగా ఐహెచ్ఎం హైదరాబాద్ ప్రిన్సిపాల్ సంజయ్ ఠాకూర్ మాట్లాడుతూ పరిశ్రమ అవసరాలకు తగిన హాస్పిటాలిటీ నిపుణులను తయారు చేసేందుకు విశేషంగా కృషి చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో అతిథులుగా ఇస్కాన్ ఆధ్యాత్మిక గురువు ప్రద్యుమ్న కృష్ణ దాస,ది వెస్టిన్ హైదరాబాద్ మైండ్ స్పేస్ జనరల్ మేనేజర్ దీప్



ప్రీత్ బింద్రా, ట్రైడెంట్ హైదరాబాద్ వైస్ ప్రెసిడెంట్ & జీఎం గౌరవ్ కే కుమ్రా,ది పార్క్ హైదరాబాద్ ఏరియా జీఎం అజిత్ సింగ్ గర్చా,గ్రీన్ పార్క్ హోటల్స్ వీపీ ఆపరేషన్స్ బరని రథన్ చిదంబర్, వివాంతా హైదరాబాద్ జనరల్ మేనేజర్ విశాల్ శ్రీవాస్తవ, టీఏఏఐ ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ చాప్టర్ చైర్మన్ నాగేష్ పాంపాటి,ఇండియా టూరిజం అసిస్టెంట్ డైరెక్టర్ కృపాకర్ రావిపాటి తదితరులు పాల్గొన్నారు.

# ఈకో టూరిజంతో అనంతగిరి కొత్త రూపం

## – పర్యాటక కేంద్రంగా వేగంగా అభివృద్ధి – శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్

వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 20(ప్రజా జ్యోతి): అనంతగిరి ప్రాంతం ఈకో టూరిజం ద్వారా పూర్తిగా రూపురేఖలు



మారబోతున్నాయని రాష్ట్ర శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ తెలిపారు. పర్యాటకులకు ఆకర్షణీయమైన వాతావరణం కల్పించేందుకు పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. సోమవారం అనంతగిరి గుట్టలో ఈకో టూరిజం అభివృద్ధి కార్యక్రమాల భాగంగా అనంతగిరి ఈకో అర్బన్ పార్క్, కొండల వీక్షణ గోపురం, పర్యావరణ ఉద్యానవనం, అటవీ అతిథి గృహంలోని "డెక్కన్ వుడ్స్ అండ్ ట్రైల్స్ – ది బ్రీజ్" ప్రాజెక్టులను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ చీఫ్ కన్జర్వేటర్ డాక్టర్ సి. సువర్ణ, ఇతర ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ, మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం అనన్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా సభాపతి మాట్లాడుతూ, అనంతగిరిని పర్యావరణ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడం వల్ల వికారాబాద్ జిల్లా దశలవారీగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈకో టూరిజం ద్వారా గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందడమే కాకుండా యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. అనంతగిరి ప్రాంతంలో ఔషధ గుణాలు కలిగిన మొక్కలు అధికంగా ఉండటంతో పర్యాటకులు పెద్ద సంఖ్యలో వస్తున్నారని ఆయన పేర్కొన్నారు. జరుగుతున్న పనులను త్వరితగ





తిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. తదుపరి, మూసీ నది జన్మస్థలాన్ని అధికారులు కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి జ్ఞానేశ్వర్, మార్కెట్ కమిటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# జపాన్‌లో భారీ భూకంపం

మొదటిపేజీ తరువాయి..


అవకాశం ఉందని జపాన్ వాతావరణ సంస్థ సునామీ హెచ్చరిక జారీ చేసింది. తొలి సునామీ అలలు వెంటనే ఉత్తర తీరాన్ని చేరుకోవచ్చని వాతావరణ సంస్థ తెలిపింది. సునామీ అలలు పదేపదే తాకే అవకాశం ఉందని.. హెచ్చరికను ఉపసంహరించుకునే వరకు జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచించారు. సంక్షోభ నిర్వహణ బృందాన్ని ఏర్పాటు చేసినట్లు ప్రధానమంత్రి కార్యాలయం తెలిపింది. ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించారు. అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.



# కాళేశ్వర ముక్తేశ్వరస్వామిని దర్శించుకున్న సిఎం

మొదటిపేజీ తరువాయి..

సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన దక్షిణ కాశీగా పేరుగాంచిన కాళేశ్వరంలోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ అభివృద్ధి , మేడిగడ్డ బ్యారేజ్ పునరుద్ధరణ పనులపై ఈ



పర్యటనలో ఆయన ప్రధానంగా దృష్టి సారించారు. కాళేశ్వరం చేరుకున్న ముఖ్యమంత్రికి ఆలయ అర్చకులు, అధికారులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. రేవంత్ రెడ్డి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం, ఆలయ ప్రాంగణంలో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు ఆయన భూమి పూజ చేశారు. భక్తుల సౌకర్యార్థం కాళేశ్వరం క్షేత్రాన్ని మరింత అభివృద్ధి చేస్తామని ఈ సందర్భంగా ప్రభుత్వం సూచనప్రాయంగా వెల్లడించింది. ఈ కార్యక్రమంలో మంత్రులు శ్రీధర్ బాబు, గడ్డం వివేక్ తిదితరులు పాల్గొన్నారు. ఆలయ దర్శనం అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేరుగా మేడిగడ్డ బ్యారేజ్ వద్దకు చేరుకున్నారు. గత కొంతకాలంగా వివాదాస్పదంగా మారిన మేడిగడ్డ బ్యారేజ్ కుంగుబాటు, ప్రస్తుత స్థితిగతులు , పునరుద్ధరణ పనులను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బ్యారేజ్ మరమ్మత్తులు ఎంతవరకు వచ్చాయి, వర్షాకాలం లోపు చేపట్టాల్సిన రక్షణ చర్యల గురించి ఇంజనీరింగ్ అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై గత ప్రభుత్వంపై విమర్శలు చేసిన నేపథ్యంలో, స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి మేడిగడ్డను సందర్శించడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ప్రాజెక్టు భద్రత , భవిష్యత్తు కార్యాచరణపై ఈ పర్యటన ద్వారా ఆయన అధికారులకు దిశానిర్దేశం చేయనున్నారు. సీఎం పర్యటన దృష్ట్యా పోలీసులు భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. మంత్రులు, స్థానిక ఎమ్మెల్యేలు , ఉన్నతాధికారులు ఈ పర్యటనలో ముఖ్యమంత్రి వెంట ఉన్నారు.

# చంద్రబాబుకు టిటిడి తరపున వేదాశీర్వచనం

అమరావతి,ఏప్రిల్20(ప్రజాజ్యోతి): రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని అమరావతిలోని సీఎం క్యాంప్ కార్యాలయంలో టిటిడి తరపున శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీ వేంకటేశ్వర స్వామివారి అనుగ్రహంతో టిటిడి అర్చకులు వేదాశీర్వచనం నిర్వహించారు. టిటిడి అదనపు ఈవో సి.హెచ్. వెంకయ్య చౌదరి స్వామివారి తీర్థ, ప్రసాదాలు, శ్రీవారి చిత్రపటాన్ని అందజేశారు. శ్రీ వేంకటేశ్వర స్వామి వారి కృపాకటాక్షాలు ఆయనపై ఎల్లప్పుడూ ఉండాలని అర్చకులు ఆశీర్వదించారు.

# వచ్చే ఎన్నికల్లో రా.. తేల్చుకుందాం



మొదటిపేజీ తరువాయి..

సభలో సీఎం పాల్గొన్నారు. సభావేదిక పైనుంచి రెండోవిడత రైతు భరోసా నిధులను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలోనే రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చిన తొలిపార్టీ కాంగ్రెస్ అని అన్నారు. రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని ప్రకటించి ఏడాదిలోపే చేసి చూపించాం. 25.35 లక్షల మంది రైతుల ఖాతాల్లో రుణమాఫీ కింద రూ.22 వేల కోట్లు



వేశాం. గత విడతలో రైతుభరోసా కింద 9 రోజుల్లోనే రూ.9 వేల కోట్లు వేశాం. ఇవాళ రెండో విడతగా రూ.5,700 కోట్లకుపైగా రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నాం. మిగతా రూ.3,300 కోట్లు వచ్చే నెలలో రైతుల ఖాతాల్లో వేస్తాం. రాష్ట్రంలో 3.5 కోట్ల మంది పేదలకు సన్నబియ్యం ఇస్తున్నాం. పేదలకు సన్న బియ్యం ఇవ్వాలనే ఆలోచన గతంలో ఎవరికైనా వచ్చిందా? అన్నారు. గతంలో వైఎస్ఆర్–డి.శ్రీనివాస్ జోడీ కాంగ్రెస్‌ను వరుసగా ఎలా గెలిపించిందో, ఇప్పుడు తాను, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ కలిసి రెండోసారి కాంగ్రెస్‌ను విజయతీరాలకు చేరుస్తామని ఆయన శపథం చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే సుప్రీం అని, వారిచ్చిన తీర్పును గౌరవించకుండా కేసీఆర్ ఇంకా అహంకారంతో మాట్లాడటం ఆయన భ్రమలకు నిదర్శనమని రేవంత్ మండిపడ్డారు. కేసీఆర్ వ్యాఖ్యలు 'చిల్లర మాటలు' అంటూ కొట్టిపారేసిన సీఎం, రాష్ట్ర ప్రజలు కల్వకుంట్ల కుటుంబాన్ని ఎప్పటికీ క్షమించరని స్పష్టం చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులే తమను మళ్లీ గెలిపిస్తాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీకి కాలం చెల్లిందని, ఇకపై తెలంగాణ గడ్డపై కాంగ్రెస్ హవా మాత్రమే కొనసాగుతుందని రేవంత్ రెడ్డి కార్యకర్తల సాక్షిగా ప్రకటించారు. విపక్షాల విమర్శలకు తాము చేసే అభివృద్ధే సమాధానం చెబుతుందని,
క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేస్తామని పేర్కొన్నారు. రైతు భరోసా రెండో విడత నిధులను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విడుదల చేశారు. 40 లక్షల మంది రైతులకు రైతు భరోసా ఇస్తున్నామని స్పష్టం చేశారు. రైతు సంక్షేమం.. కాంగ్రెస్ నినాదమే కాదు, విధానమని ఉద్ఘాటించారు. పంటలకు గిట్టుబాటు ధర తీసుకొచ్చిందే కాంగ్రెస్ అని వ్యాఖ్యానించారు. వరికి రూ.500 బోనస్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని నొక్కిచెప్పారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పర్యటించారు. అక్కడ ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో కేసీఆర్‌కు ప్రతిపక్ష హోదా కూడా ఊడగొడతామని హెచ్చరించారు. కాళేశ్వరంలో రూ.లక్ష కోట్లు ముంచారని ఆగ్రహించారు. కేసీఆర్‌కు ఉరి వేసినా తప్పులేదని హెచ్చరించారు. వరుస ఎన్నికల విజయంతో ఆయనకు ఘోరీ కట్టామని ఎద్దేవా చేశారు. వచ్చే ఎన్నికల్లో తేల్చుకుందాం.. దమ్ముంటే రావాలని సవాల్ విసిరారు. ప్రజాపాలనో.. పాపాల భైరవుడో తేల్చుకుందామని వార్నింగ్ ఇచ్చారు. బీఆర్ఎస్ ఘోరీపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. 2034 వరకు కాంగ్రెస్ పాలన కొనసాగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.
కార్యకర్తల సాక్షిగా ఇదే తన సవాల్ అని పేర్కొన్నారు. ప్రజాపాలన ఎందుకు పోవాలో మాజీ మంత్రి జీవన్‌రెడ్డి చెప్పాలని ప్రశ్నించారు. పేదలకు సన్నబియ్యం ఇస్తున్నందుకు ప్రజాపాలన పోవాలా? అని నిలదీశారు. కేసీఆర్ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇచ్చారా? అని ప్రశ్నల వర్షం కురిపించారు. కేసీఆర్ హయాంలో రూ.20 లక్షల కోట్లు ఖర్చు చేశారు కానీ 20 వేల ఇళ్లు కూడా ఎందుకు కట్టలేదని నిలదీశారు. 4.5 లక్షల ఇళ్లు ఇచ్చినందుకు ప్రజాపాలన పోవాలా? అని ప్రశ్నించారు. జీవన్‌రెడ్డికి మంత్రి పదవి ఇవ్వనందుకు ప్రజాపాలన పోవాలా? అని నిలదీశారు. ప్రజాపాలన పోవాలి.. పాపాల భైరవుడు రావాలని జీవన్‌రెడ్డి అంటున్నారని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రజలు గడీల పాలన పోవాలనే కాంగ్రెస్ పాలన తెచ్చుకున్నారని ప్రస్తావించారు. జీవన్‌రెడ్డి మాజీ సీఎం ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడిచి నాదెండ్లతో జతకట్టారని విమర్శించారు. జగిత్యాల కాంగ్రెస్ కార్యకర్తలు జీవన్‌రెడ్డిని పల్లకీపై మోశారని ప్రస్తావించారు. తమ ప్రభుత్వం గడీలకు ఊడిగం చేయాలా? అని ప్రశ్నించారు. గతంలో ఆడబిడ్డలు బతుకమ్మ చీరలు కట్టి పండుగ చేసుకున్నారా? అని నిలదీశారు. కేసీఆర్ హయాంలో పేదలకు సన్నబియ్యం ఇవ్వాలని ఎప్పుడైనా ఆలోచించారా..? అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నల వర్షం కురిపించారు. వాస్తు బాగా లేదని బాగున్న సచివాలయం కూల్చి కొత్తగా కట్టుకున్నారు. బిడ్డ, కొడుకు, తండ్రి ఇలా తలో ఫామ్‌హౌస్ కట్టుకున్నారు. పేదలకు ఇళ్లు కట్టించి ఇవ్వాలనే ఆలోచన ఏనాడైనా వచ్చిందా?పేదలు.. దొరల గడీల ముందు ఊడిగం చేస్తూ అలాగే ఉండాలని భావించారు. పేదలు కట్టుకోవడానికి పనికిరాని బతుకమ్మ చీరలు పంచారు. వేములవాడకు రూ.100 కోట్లు ఇస్తానని ప్రకటించి.. పదేళ్లలో ఒక్క రూపాయి ఇవ్వలేదు. కేసీఆర్.. నీ ప్రతిపక్ష హోదా ఊడగొట్టకపోతే నా పేరు మార్చుకుంటా. కార్యకర్తల సాక్షిగా ఇదే నా సవాల్. 2029లో నువ్వో.. నేనో తేల్చుకుందాం' అని రేవంత్‌రెడ్డి అన్నారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967